డిజిటల్ న్యూస్ పేపర్

ఆదివారం 19, జనవరి 2025

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

### డిజిటల్ మీడియాలో ..

# జయహో "మహానాడు"

# 3,21,041

## ఈ-పేపర్ పాఠకులకు సగర్వంగా సవినయంగా సెల్యూట్



మార్చి 1న ప్రారంభమైన మన

మహానాడు ప్రస్థానంలో కలిసి నడుస్తున్న

మా అభిమాన పాఠకుల

అనుబంధానికి వందనం





సీనియర్ జర్నలిస్ట్

మూర్తి సుబ్రమణ్యం

సంపాదక సారథ్యంలో





బోడెపూడి సుబ్బారావు (BSR)

సారథ్యంలో



జనం గుండె చప్పుడు

# మహానాడు


www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 19, జనవరి 2025 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం

# ‘ఫ్యాను’లో ప్రకటన ప్రకంపన

- సాక్షిలో ఎన్టీఆర్ యాడ్‌పై వైసీపీ శ్రేణుల ఫైర్
- సాక్షికి యాడ్ ఇచ్చిన నెల్లూరు టీడీపీ ఎంపీ వేమిరెడ్డి
- టీడీపీ యాడ్ ఎలా తీసుకుంటారని విరుచుకుపడుతున్న వైసీపీ సోషల్‌మీడియా సైనికులు
- సంపాదించింది ఇంకా చాలలేదా అంటూ ఆగ్రహం
- డబ్బుల కోసం ఇంత కక్కుర్తి ఎందుకంటూ కనెర్ర
- జగన్, భారతికి డబ్బులే ముఖ్యమా అంటూ ప్రశ్నల వర్షం
- రామోజీ ఎప్పుడూ మడమ తిప్పలేదన్న వ్యాఖ్యలు
- అసలు తనకు సర్కారీ ప్రకటనలే వద్దంటూ లేఖ
- ఇదేనా మీ విలువలు, విశ్వసనీయత అంటూ జగన్‌పై వైకాపా సోల్జర్స్ చిందులు
- యాడ్ కోసం ఇంతగా దిగజారాలా అంటూ నిప్పులు
- అటు టీడీపీలోనూ అదే దృశ్యాలు
- అసలు సాక్షికి వేమిరెడ్డి ఎలా యాడ్ ఇస్తారని సోషల్‌మీడియా సోల్జర్స్ మండిపాటు
- పాత వాసనలు ఇంకా పోలేదా అంటూ ఫైర్
- వేమిరెడ్డిని అడిగే ధైర్యం ఎవరికి ఉందంటూ కామెంట్లు
- అదే యాడ్ మరో నేత ఇస్తే పార్టీ సహిస్తుందా అంటూ ప్రశ్నల వర్షం
- **టీడీపీ-వైసీపీలో ‘యాడ్’ యుద్ధం**









మహానాడు ఫోకస్

(మార్తి సుబ్రహ్మణ్యం)

వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్‌ను గుండెల్లో పెట్టుకుని పూజించే ఆ పార్టీ సోషల్‌మీడియా సైనికులు.. తొలిసారి జగనన్నపై నిర్దయగా–నిర్మొహమాటంగా నిప్పులు కురిపిస్తున్న వైనమిది. జగన్ ఎలాంటి నిర్ణయం తీసుకున్నా, దానిని గుడ్డిగా సమర్ధించే వైసీపీ సోషల్‌మీడియా సోల్జర్స్.. ఇప్పుడు ఆయన ‘కక్కుర్తివిలాస్ కాఫీక్లబ్’ను తూర్పారపడుతున్నారు. డబ్బులకు ఆశపడి విలువలు, విశ్వసనీయతను తాకట్టుపెట్టారంటూ విరుచుకుపడుతున్నారు. దానికి కారణం నెల్లూరు టీడీపీ ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి స్వర్గీయ ఎన్టీఆర్ వ ర్ధంతి సందర్భంగా ఇచ్చిన యాడ్‌ను, వైసీపీ అధికార పత్రిక సాక్షి పత్రికలో, మూడవ పేజీలో ప్రముఖంగా ప్రచురించడమే.

నిజానికి జగన్ భార్య భారతీరెడ్డి సారథ్యంలోని సాక్షి మీడియాకు, టీడీపీ ప్రకటనలు తీసుకునే సంప్రదాయం మొదటినుంచీ లేదు. ఎన్నికల సందర్భంలో కూడా, టీడీపీ అభ్యర్ధులు యాడ్ ఇస్తామన్నా తీసుకోలేదు. దానికి కారణం దాని సర్క్యులేషన్. అదే జగన్‌పై యుద్ధం ప్రకటించిన ఈనాడు కూడా, వైసీపీ పార్టీ ప్రకటనలు తీసుకోలేదు. ఎన్నికలకు ముందయితే.. అసలు తమకు ప్రభుత్వ ప్రకటనలు వద్దంటూ లిఖితపూర్వకంగా రాసిచ్చింది. అదీ రామోజీ చిత్తశుద్ధి!

అయితే దివంగత మాజీ సీఎం ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా.. నెల్లూరు టీడీపీ ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఆయన భార్య–ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ఫొటోతో కూడిన నిలువెత్తు యాడ్ ఒకటి సాక్షిలో ప్రత్యక్షం కావడం, వైసీపీ సోషల్‌మీడియా దళాలకు రుచించలేదు. సరికదా.. వారి ఆగ్రహానికి గురయింది. ఆ ప్రటనలో టీడీపీ సభ్యత్వాల గురించి కూడా ఉంది.

టీడీపీ ఎంపీ అయిన వేమిరెడ్డి యాడ్ అటు ఈనాడులోగానీ, ఇటు ఆంధ్రజ్యోతిలోగానీ ఇవ్వలేదు. చివరకు నెల్లూరు ఎడిషన్‌లో కూడా కనిపించలేదు. సహజంగా టీడీపీ ఎమ్మెల్యే–ఎంపి–నాయకులు, ఆ రెండు పత్రికలకే ఎక్కువ యాడ్స్ ఇస్తుంటారన్నది బహిరంగమే. కానీ వేమిరెడ్డి వారికి ప్రకటనలు ఇవ్వకపోవడం ఆశ్చర్యం. ఎన్నికల ముందు వేమిరెడ్డి దంపతులు వైసీపీని వీడి టీడీపీలో చేరిన విషయం తెలిసిందే.

ఇప్పుడు టీడీపీ ఎంపీ–ఎమ్మెల్యేలుగా ఉన్న వేమిరెడ్డి దంపతులు ఇచ్చిన టీడీపీ యాడ్‌ను, సాక్షిలో ప్రచురించడంపై వైసీపీ సోషల్‌మీడియా మిగతా.. 2లో



# ఎన్టీఆర్ స్ఫూర్తితో పేదరికం లేని సమాజ నిర్మాణం

- కష్టాల్లో ఉన్న రాష్ట్రాన్ని కేంద్రం ఆదుకుంది
- ప్రధాని మోదీ నాయకత్వంలో భారత్ అభివృద్ధి చెందిన దేశంగా అవతరిస్తుంది
- ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

మైదుకూరు: తెలుగుజాతి ఉన్నంత వరకూ తెలుగువారి గుండెల్లో ఎన్టీఆర్ చిరస్థాయిగా నిలుస్తారు. అనుక్షణం తెలుగువారి ఆత్మగౌరవం కోసం తపించిన వ్యక్తి ఎన్టీఆర్. ఎన్టీఆర్ అంటే తెలుగువారి ఆత్మగౌరవం, పేదవారి గుండెల్లో చెరగని జ్ఞాపకం, బడుగువర్గాల ధైర్యం అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో పేదరికం లేని సమాజాన్ని సాధిస్తామని చెప్పారు. ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా కడప జిల్లా మైదుకూరులో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఎన్టీఆర్ విగ్రహానికి ఘన నివాళులు అర్పించారు. మిగతా.. 2లో







# షారొచ్చారొచ్చారు

గన్నవరం, మహానాడు: గన్నవరం మండలం కొండపావులూరులో నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డిజాస్టర్ మేనేజ్మెంట్, 10వ బెటాలియన్ ఎన్‌డిఆర్ఎఫ్ క్యాంపస్‌ల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరుకానున్న కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా శనివారం రాత్రి కు విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్నారు. విమానాశ్రయంలో కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు, శాసన సభ్యులు, శాసనమండలి సభ్యులు, ఉన్నతాధికారులు ఘన స్వాగతం పలికారు.

స్వాగతం పలికిన వారిలో కేంద్ర మంత్రులు బండి సంజయ్ కుమార్, భూపతి రాజు శ్రీనివాస వర్మ, పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్, వల్లభనేని బాలశౌరి, సీఎం రమేష్, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి, హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత, మిగతా.. 2లో

# టీటీడీ చరిత్రలో తొలిసారి కేంద్రం జోక్యం

- టీటీడీని నివేదిక కోరిన కేంద్ర హోం శాఖ
- పరిశీలనకు కేంద్ర హోం శాఖ అధికారి సంజయ్ కుమార్ జిందాల్



తిరుమల: టీటీడీ చరిత్రలో కేంద్ర ప్రభుత్వం తొలిసారి జోక్యం చేసుకుంది. తిరుమలలో జరిగిన వరుస ఘటనలపై కేంద్రం సీరియస్ అయింది. తిరుపతిలో తొక్కిసలాట, తిరుమల లడ్డు కౌంటర్‌లో జరిగిన అగ్నిప్రమాద ఘటనలపై కేంద్ర హోం శాఖ టీటీడీని నివేదిక కోరింది. అలానే క్షేత్ర స్థాయి పరిశీలనకు కేంద్ర హోం శాఖ అధికారి సంజయ్ కుమార్ జిందాల్ తిరుమలకు వెళ్లనున్నారు. రేపు, ఎల్లుండి సంజయ్ జిందాల్ తిరుమలలో పర్యటించనున్నారు.







# స్వర్ణ ఆంధ్ర–స్వచ్ఛ ఆంధ్రలో అందరూ భాగస్వాములు కావాలి

- పరిశుభ్రమైన , ఆహ్లాదకరమైన వాతావరణం ఉంటేనే ఉత్తమ ఫలితాలు
- మైదుకూరులో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

మైదుకూరు: స్వచ్ఛాంధ్రప్రదేశ్ సామాజిక సేవా కార్యక్రమంలో ఐదు కోట్ల ఆంధ్రులు భాగస్వాములు కావాలి. స్వర్ణ ఆంధ్ర–స్వచ్ఛ ఆంధ్ర కోసం ముందుకొచ్చిన లక్షలాది మందిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. గాంధీజీ కలలు కన్న పరిశుభ్రమైన భారతదేశం కోసం మనమంతా పాటుపడదామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

2024 ఎన్నికల్లో గెలుపు తర్వాత స్వచ్ఛాంధ్రప్రదేశ్ కార్యక్రమాన్ని ప్రారంభించాలని నిర్ణయించామని, అది మైదుకూరు నుంచే మొదలుపెట్టడం సంతోషంగా ఉందని ముఖ్యమంత్రి అన్నారు. ప్రతి నెలా మూడో శనివారం జరిగే ఈ కార్యక్రమంలో ప్రజలంతా పాల్గొనాలని సీఎం పిలుపునిచ్చారు. మైదుకూరులో ‘స్వచ్ఛ ఆంధ్ర–స్వర్ణ ఆంధ్ర’ ర్యాలీలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. పరిసరాల పరిశుభ్రత విషయంలో సమర్థవంతంగా విధులు నిర్వర్తించిన పారిశుద్ధ్య కార్మికులను ముఖ్యమంత్రి సత్కరించారు. అనంతరం పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ సంకల్పానికి కట్టుబడి ఉండాలని ప్రతిజ్ఞ చేశారు. వందనమ్మ అనే మహిళ ఇంటికి వెళ్లి చెత్త నిర్వహణను ముఖ్యమంత్రి స్వయంగా పరిశీలించారు.

**పారిశుద్ధ్య సాధన దిశగా ప్రతి ఒక్కరూ చేతులు కలపాలి**

2014, అక్టోబర్ 2 న నరేంద్ర మోదీ నాయకత్వంలో స్వచ్ఛ భారత్ కు శ్రీకారం చుట్టారు. అదే స్ఫూర్తితో ముందుకు వెళ్తున్నాము. నేను 1995లోనే పచ్చదనం పరిశుభ్రతకు శ్రీకారం చుట్టాను. పారిశుధ్య సాధన, పరిసరాల పరిశుభ్రత, బహిరంగ మలవిసర్జనకు ముగింపు పలకడం వంటి కార్యక్రమాలు నిర్వహించాము. మిగతా.. 8లో

# డేటా సెంటర్ల రాజధానిగా హైదరాబాద్

- సింగపూర్ లో సీఎం బృందం రెండో రోజు పర్యటన
- హైదరాబాద్లో ఏఐ ఆధారిత అత్యాధునిక డేటా సెంటర్
- రూ. 3500 కోట్ల పెట్టుబడులకు ఒప్పందం





హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం రెండో రోజు సింగపూర్ పర్యటన విజయవంతమైంది. రాష్ట్రంలో రూ.3,500 కోట్ల పెట్టుబడులకు ఎస్టీ టెలీ మీడియా గ్లోబల్ డేటా సెంటర్ ముందుకు వచ్చింది. ముచ్చర్ల సమీపంలోని మీరాన్ పేటలో అత్యాధునిక ఏఐ ఆధారిత డేటా సెంటర్ క్యాంపస్‌ను స్థాపించేందుకు ఈ కంపెనీ రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం చేసుకుంది.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు సింగపూర్‌లోని ఎస్టీటీ గ్లోబల్ డేటా సెంటర్ ఆఫీస్ ను సందర్శించారు. కంపెనీ ప్రతినిధులతో చర్చలు జరిపారు. అదే సందర్భంగా ముఖ్యమంత్రి సమక్షంలో పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, ఎస్ టీటీ గ్రూప్ సీఈవో బ్రూనో లోపెజ్ ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. 100 మెగావాట్ల సామర్థ్యంతో హైదరాబాద్లో ఏర్పాటు చేసే అత్యాధునిక అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రెడీ డేటా సెంటర్ను ఈ కంపెనీ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నెలకొల్పనుంది. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా డేటా సెంటర్ సామర్థ్యాన్ని పెంచుకునే సదుపాయం ఇందులో ఉంటుంది. దేశంలోనే అతిపెద్ద డేటా సెంటర్లలో ఇది ఒకటిగా నిలుస్తుంది. దాదాపు రూ.3,500 కోట్ల పెట్టుబడులతో ఈ ప్రాజెక్టు చేప ట్టేందుకు ఆ కంపెనీ ముందుకురావటం తెలంగాణలో ఉన్న మౌలిక సదుపాయాలను, ప్రపంచ స్థాయి అనుకూలతలను చాటి చెప్పింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ మిగతా.. 2లో

# ప్రపంచ ఆర్థిక సదస్సులో ‘బ్రాండ్ ఏపికి ప్రమోషన్

- నేడు దావోస్ పర్యటనకు ముఖ్యమంత్రి చంద్రబాబు
- WEFలో ప్రపంచ బిజినెస్ దిగ్గజాలతో సిఎం చంద్రబాబు సమావేశాలు
- కొత్త పాలసీలు, రాష్ట్ర అనుకూలతలు వివరించి పెట్టుబడిదారులకు ఆహ్వానం
- ఆదివారం రాత్రి 1.30 గంటకు ఢిల్లీ నుంచి జ్యూరిచ్‌కు ముఖ్యమంత్రి బృందం
- నాలుగు రోజుల పర్యటనలో WEF సెషన్స్‌లో, చర్చా కార్యక్రమాల్లో పాల్గొననున్న సిఎం





అమరావతి: బ్రాండ్ ఎపి ప్రమోషన్‌తో రాష్ట్రానికి భారీ పెట్టుబడులు సాధించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దావోస్‌లో జరిగే వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సుకు వెళుతున్నారు. ప్రపంచ బిజినెస్ దిగ్గజాలు వచ్చే ఈ సదస్సులో భాగస్వాములు అవ్వడం ద్వారా రాష్ట్రానికి పెట్టుబడులు తెచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నారు. మిగతా.. 8లో



03

ఛత్తీస్‌గఢ్‌లో బయటపడ్డ మావోయిస్టుల సొరంగం



03

ఎన్టీఆర్ అంటే 3 అక్షరాలు కాదు.. ప్రభంజనం!



07

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో భాగస్వాములవ్వండి



08

ఎమ్మెల్యే కొలికిపూడికి షోకాజ్



# సంఘ్‌కు చెందినవారే అధ్యక్షులుగా ఉండాలనే రూల్ లేదు

- అధ్యక్ష పదవికి ఎంపీ ఈటల రాజేందర్ కూడా అర్హుడే
- ఫ్లైట్ రేట్లు మేము పెంచింది కాదు
- అసద్‌ను ముస్లింలే వ్యతిరేకిస్తున్నారు
- బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటే అని అంటే చెంప చెల్లుమనిపించండి
- నా వార్త మూడో పేజీలో సింగిల్ వార్త వస్తుంది
- అదే రేవంత్ రెడ్డి మేడ్చల్ వరకు మెట్రో అనగానే ఆ వార్తను బ్యానర్ వేస్తారు
- మేము కూడా రాష్ట్ర అభివృద్ధి కోసమే పనిచేస్తున్నాం దాన్ని మీడియా గ్రహించాలి
- మా పార్టీ క్యాండిడేట్ నియామకం మా ఇష్టం
- కేటీఆర్ సుప్రీంకోర్టు జస్టిస్ అయ్యారు
- మీడియాతో బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చిట్ చాట్

హైదరాబాద్: బీజేపీ అధ్యక్షులుగా ఆరెస్సెస్ నేపథ్యం ఉన్న వారే కావలసిన అవసరం లేదని కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు గంగాపురం కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. అధ్యక్ష పదవికి ఎంపి ఈటల రాజేందర్ కూడా అర్హుడేనని వ్యాఖ్యానించారు. మెగాస్టార్ చిరంజీవి తన ఆహ్వానం మేరకే సంక్రాంతి వేడుకలకు హాజరయ్యారని, ఇంకా చాలామంది సినీనటులతో పార్టీకి సంబంధాలున్నాయన్నారు. ఈమధ్య కేటీఆర్ సుప్రీంకోర్టు జడ్జి మిగతా.. 2లో

జనం గుండె చప్పుడు

# మహానాడు

2

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 19, జనవరి 2025 ||


## షారొచ్చారొచ్చారు

**మొదటి పేజీ తరువాయి..**

ఐటీ మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్, సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, వ్యవసాయ శాఖ మంత్రి కింజరావు అచ్చం నాయుడు, గనులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, పౌరసరఫరాలు ఆహార శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు, గద్దె రామ్మోహన్, తంగిరాల సౌమ్య, బోడె ప్రసాద్, శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య ),నక్కా ఆనందబాబు, పత్తిపాటి పుల్లారావు, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, డిఐజి అశోక్ కుమార్ జిల్లా ఎస్పీ ఆర్. గంగాధరరావు



తదితరులు ఉన్నారు. అనంతరం అమిత్‌షా ఉండవల్లి లోని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నివాసానికి బయలుదేరి వెళ్లారు.

## సంఘ్‌కు చెందినవారే అధ్యక్షులుగా ఉండాలనే రూల్ లేదు

**మొదటి పేజీ తరువాయి..**

అయ్యారంటూ వ్యంగ్యాస్త్రం సంధించారు. మీడియాతో చిట్‌చాట్ చేసిన కిషన్‌రెడ్డి వివిధ అంశాలపై తన అభిప్రాయం వ్యక్తం చేశారు.

మీడియా: చిరంజీవి బీజేపీలో చేరుతున్నారా ?

స్టార్టింగ్‌లోనే AK 47 తో ఫైరింగ్ చేస్తున్నారా(నవ్వుతూ).. సంఘ్ కు చెందిన వారే స్టేట్ ప్రెసిడెంట్ గా ఉండాలనే రూల్, ఇతరులు ఉండొద్దనే రూల్ ఏం లేదు. ప్రస్తుతం జిల్లా అధ్యక్షుల నియామక ప్రక్రియ కొనసాగుతోంది. మరో వారం సమయం పట్టే అవకాశం ఉంది. ఆ తర్వాతే స్టేట్ ప్రెసిడెంట్ నియామకం జరగనుంది. దానిపై జాతీయ పార్టీ నిర్ణయం తీసుకుంటుంది. స్టేట్ ప్రెసిడెంట్ గా ఎంపీ అవ్వొచ్చు, ఎమ్మెల్యే అవ్వొచ్చు, ఏ పదవి లేని వారు కూడా కావొచ్చు.

**మీడియా: కిషన్ రెడ్డి బీజేపీ జాతీయ అధ్యక్షుడు కాబోతున్నారా?**

నేను ప్రస్తుతం మంత్రిగా పనిచేస్తున్నాను. జాతీయ అధ్యక్షుడి పదవి విషయంలో పార్టీదే నిర్ణయం. బీఆర్ఎస్ పక్కా ఫ్యామిలీ పార్టీ. పార్లమెంట్ ఎన్నికలు పూర్తయిన 50 రోజుల్లోనే సంస్థాగత ప్రక్రియ మొదలైంది. అందుకే కొన్ని యాక్టివిటీస్పై దృష్టి సారించలేకపోయాం. సుమారు 700 మండల కమిటీలకు గాను 650 కమిటీలు పూర్తయ్యాయి. కమిటీ అధ్యక్షులుగా మహిళలు ఎక్కువగా ఉండాలని ప్లాన్ చేస్తున్నాం. 50 శాతం కంటే ఎక్కువ మంది బీసీలకు మండల కమిటీ అధ్యక్షులుగా నియమిస్తున్నాం. 33 శాతం రిజర్వేషన్లను పార్టీలో అంతర్గతంగా అమలు చేస్తున్నాం. మా పార్టీలో కచ్చితంగా ప్రతి 3 ఏండ్లకు ఓసారి సంస్థాగత ఎన్నికలు జరుగుతాయి. గతంలో జిల్లా అధ్యక్షుల నియామకం డైరెక్ట్ గా జరిగేది. ఇప్పుడు అలా లేదు. మండల కమిటీలకు వయస్సు నిబంధన ఉంది.. యువరక్తం మాకు ప్లస్ అవుతుంది. మా బేస్ స్ట్రాంగ్ గా ఉండేందుకు ఇది ఒక కారణం. ఇది ఇతర పార్టీల్లో ఉండదు. అదే మాకు.. ఇతర పార్టీలకు తేడా. స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో పోటీ చేస్తాం.. మెజారిటీ స్థానాలను కైవసం చేసుకుంటాం. లోకల్ బాడీ ఎన్నికల్లో వినిపించే వాయిస్ బీజేపీ మాత్రమే. ఎందుకంటే బీఆర్ఎస్ బిల్లులు పెండింగ్ పెట్టింది.. జీపీ ఫండ్ ను డైవర్ట్ చేసింది. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కూడా ప్రజలను మోసం చేస్తోంది. కేంద్ర ప్రభుత్వమే గ్రామాలను అభివృద్ధి చేస్తోంది. శ్మశాన వాటికల నుంచి నరేగా నిధుల వరకు అన్ని కేంద్రప్రభుత్వమే పంచాయితీలకు అందిస్తున్నది.

కాంగ్రెస్ ప్రభుత్వం వద్ద జీతాలు ఇచ్చేందుకు కూడా డబ్బుల్లేవు.. వాళ్లు గ్రామపంచాయతీలను ఏం అభివృద్ధి చేస్తారు? కాంగ్రెస్ అప్పుల కోసం ఎదురుచూస్తుంది.

కేసీఆర్ పొంకనాలకు పోయి డబుల్ బెడ్రూం ఇండ్లు కడుతానని మోసం చేశారు. ఆరు గ్యారెంటీల పేరుతో తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ మోసం చేసింది. తెలంగాణలో 6 గ్యారెంటీలు సక్సెస్ ఫుల్ గా అమలుచేస్తామని ఢిల్లీలో రేవంత్ రెడ్డి చెబుతున్నారు.. ఆయన మాటలు అక్కడ ఎవరు నమ్మరు. ఉచితాలకు వ్యతిరేకమని బీజేపీ ఎన్నడూ చెప్పలేదు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆధారంగా హామీలు ఇవ్వాలని, లేని పక్షంలో రాష్ట్రం దివాలా తీస్తుందని చెప్పాం. తెలంగాణలో 7 నెలలుగా వీధి దీపాల ఏర్పాటుకు నిధుల కొరత ఉంది. బీర్, బ్రాందీ అమ్మగా వచ్చిన నిధులను సైతం కాంగ్రెస్ డైవర్ట్ చేసిందంటే కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.

బైఫర్ కేషన్ యాక్ట్ ప్రకారమే ఏపీకి నిధులు ఇస్తున్నాం. స్టీల్ ప్లాంట్ కు రూ.11,445 కోట్లు ఇచ్చాం. హైడ్రా కొత్తదేమి కాదు. పేరు మారిస్తే అది కొత్త చట్టమా? చెరువులను కబ్జా చేస్తే చర్యలు తప్పవనేది ముందు నుంచే ఉంది. మెట్రో ఫస్ట్ ఫేస్ లో రూ. 1250 కోట్లు కేంద్రం ఇచ్చింది. అది పూర్తి చేయకుండా అఫ్జల్ గంజ్ లో బీఆర్ఎస్ అడ్డుకుంది. అప్పుడు మజ్లిస్ కూడా మెట్రోను వ్యతిరేకించింది. ఎలా కడతారో చూస్తానని అక్బరుద్దీన్ అన్నారు. అలాంటి వాళ్లే ఇప్పుడు స్టాండ్ మార్చుకుని కట్టాలని కోరుతున్నారు. కట్టడానికి ముందుకొస్తే ఇప్పుడు కూడా కేంద్రం నిధులు కేటాయిస్తుంది.

బీఆర్ఎస్ RRR లైన్ అలైన్మెంట్‌లో, కాంగ్రెస్ RRR అలైన్మెంట్ లో చాలా మార్పులు ఉన్నాయి. అసద్ ను ముస్లింలే వ్యతిరేకిస్తున్నారు. ఆయన పరిస్థితి పిట్టల దొరలాగా మారింది. మోడీని ఓడిస్తా అన్నాడు. 3 సార్లు పీఎం అయ్యారు. రామజన్మభూమి నిర్మిస్తే అంతు చూస్తామన్నారు. కట్టి చూపించాం. మూసీ సుందరీకరణ జరగాల్సిందే. కానీ పేదల ఇండ్లు కూల్చకుండా చేపట్టాలనేది మా డిమాండ్. మూసీ సుందరీకరణకు కేంద్ర సహకారం ఉంటుంది.

ప్రయాగ్ రాజ్ కు ఫిబ్రవరి 26 వరకు 13 వేల ట్రైన్లు నడుపుతున్నాం. ఫ్లైట్ రేట్లు ఎక్కువగా ఉన్నాయంటే అది మేము పెంచింది కాదు. బొగ్గు గనుల మంత్రిగా ఆ శాఖకు చెందిన కార్మికులు 6 లక్షల మందికి ఒక్కొక్కరికి కోటి రూపాయల ఇన్సూరెన్స్ ఇవ్వబోతున్నాం. బొగ్గు గనుల వేలం లేకపోవడంతో దుర్వినియోగాయానికి పాల్పడుతున్నారు. బొగ్గు గనుల వేలాన్ని ఆక్షన్ ద్వారా చేపట్టాలనేది సుప్రీంకోర్టు తీర్పు. మైన్స్ నేషనల్ ప్రాపర్టీ. రాష్ట్రాలకు హక్కు ఉండదు. అన్నీ కేంద్రం పరిధిలోకి తీసుకుంటాం.

కాంగ్రెస్ మాకు ప్రధాన రాజకీయ శత్రువు. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటే అని ఎవడో ఏదో అన్న కామెంట్స్ ను మమ్మల్ని అడగొద్దు. ఎవరైనా అలా అంటే చెంప చెళ్లుమనిపించండి. టెక్స్ టైల్ పార్క్ కు ల్యాండ్ కావాలి. రాష్ట్ర ప్రభుత్వం రెడీగా ఉంటే పూర్తి చేసేందుకు కేంద్రం సిద్ధంగా ఉంది. ట్రైబల్ యూనివర్సిటీకి సంబంధించిన 211 ఎకరాలను రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా హ్యాండ్ ఓవర్ చేయలేదు. ప్రజల పక్షాన నిలబడి రాష్ట్ర అభివృద్ధి కోసం వందలకొట్ల రూపాయలు ఖర్చు పెట్టి రైల్వే స్టేషన్ లు నిర్మిస్తుంటే, వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు తెస్తుంటే, RRR లాంటి పెద్ద ప్రాజెక్ట్‌లు తీసుకొస్తే, నా వార్త మూడో పేజీలో సింగిల్ వార్త వస్తుంది. అదే రేవంత్ రెడ్డి మేడ్చల్ వరకు మెట్రో అనగానే ఆ వార్తను బ్యానర్ వేస్తారు. మేము కూడా రాష్ట్ర అభివృద్ధి కోసమే కదా పనిచేస్తున్నాం దాన్ని మీడియా గ్రహించాలని కోరుతున్నాం.

3 ఎమ్మెల్సీ స్థానాల్లో గెలవబోతున్నాం మంచి అభ్యర్థులు బీజేపీ తరపున పోటీచేస్తున్నారు. కరీంనగర్ స్థానం.. నుంచి పోటీ చేసే వ్యక్తి మల్క కొమురయ్య కార్పొరేట్ వ్యక్తి కాదు. విద్య సంస్థలు పెట్టి పేదలకు విద్య అందిస్తున్నారు. దశాబ్దాలుగా విద్యారంగంలో ఉన్నారు. మా పార్టీ క్యాండిడేట్ నియామకం మా ఇష్టం. రాష్ట్ర అధ్యక్షుడి పోస్టుకు 2 క్రియాశీల సభ్యత్వాలు మస్ట్.

**మీడియా: అధ్యక్ష పదవికి ఈటలకు అవకాశం ఉంటుందా? ఉండదా?**

ఈటల మా పార్టీ నుంచి 4 ఎన్నికల్లో పోటీ చేశారు . హుజూరాబాద్ బైపోల్, గజ్వేల్, హుజూరాబాద్ అసెంబ్లీ, మల్కాజిగిరి ఎంపీ ఎన్నికల్లో పోటీ చేశారు. కాబట్టి ఆయన అర్హుడే. కేటీఆర్ 10 స్థానాల్లో ఉప ఎన్నికలు రాబోతున్నాయంటూ చేసిన వ్యాఖ్యలపై కిషన్ రెడ్డి సెటైర్లు.. ఆయన సుప్రీంకోర్టు జస్టిస్ అయ్యారంటూ ఎద్దేవా.

## 'ఫ్యాను'లో ప్రకటన ప్రకంపన

**మొదటి పేజీ తరువాయి..**

సైనికులు విరుచుకుపడుతున్నారు. నిజానికి టీడీపీ సోషల్‌మీడియా వారియర్స్ కంటే, వైసీపీ సోషల్‌మీడియా సోల్జర్స్ తన పార్టీని గుడ్డిగా బలపరుస్తుంటారు. టీడీపీ నాయకత్వం చేసే తప్పులను ఆ పార్టీ సోషల్ మీడియా సోల్జర్స్ నిర్మొహమాటంగా విమర్శిస్తారు. ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పుపట్టేందుకు ఏమాత్రం వెనుకాడరు.

సీఐ, ఐపిఎస్, ఐఏఎస్ పోస్టింగులలో దొర్లిన పొరపాట్లపై.. టీడీపీ సైనికులు ధ్వజమెత్తిన వెంటనే, దిద్దుబాటకు దిగాల్సిన పరిస్థితి ఉంది. అందుకే చాలామంది బాధితులకు న్యాయం జరిగింది. సూటిగా చెప్పాలంటే.. ఇప్పుడు రాష్ట్రంలో ప్రతిపక్షం వైసీపీ కాదు. టీడీపీ సోషల్ మీడియానే! అందుకే ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకోవాలన్నా ఒకటికి పదిసార్లు ఆలోచించాల్సిన పరిస్థితి. ఒకరకంగా ఇది నాయకత్వానికి ఇబ్బందిగానే మారింది.

కానీ వైసీపీ సోషల్ మీడియా దళాలు మాత్రం, జగన్ ఏ తప్పు చేసినా పట్టించుకోవు. సరికదా.. గుడ్డిగా సమర్థిస్తాయి. కులం కోణంలో జగన్‌ను సమర్థిస్తాయి. కానీ ఇప్పుడు తొలిసారి టీడీపీ ఎంపి వేమిరెడ్డి.. సాక్షిలో ఇచ్చిన యాడ్‌పై జగన్ దంపతుల డబ్బాశపై దునుమాడు తుండటం, వైసీపీ నాయకత్వాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తోంది." వేల కోట్లు సంపాదించిన జగన్ కుటుంబానికి ఇంకా డబ్బుల ఆశ ఎందుకు? ఉన్నది సరిపోదా? టీడీపీ యాడ్ వేశారంటే మీ కక్కుర్తి ఏమిటన్నది తెలుస్తూనే ఉంది. ఇక మీకు విలువలు, విశ్వసనీయత ఏమున్నాయి? ఆ పేరుతో చెప్పే కబుర్లనీ ఉత్తిమాటలే కదా? టీడీపీ యాడ్ వేయకపోతే మీ ఆదాయం పోతుందా? పైసల కోసం ఎంతకయినా దిగజారతారా? అంటూ జగన్‌ను వైసీపీ సోషల్‌మీడియా దళాలు తూర్పారపడుతున్నాయి.

ఈ సందర్భంగా కరుడుగట్టిన ఓ వైసీపీ రెడ్డిగారు సోషల్‌మీడియాలో పెట్టిన పోస్టు వైసీపీ నాయకత్వానికి షాక్ ఇచ్చింది.

ఆ పోస్టు యధాతథంగా...

జగనన్న పైసలు సంపాయించుకోవాలి – మనం ఆయన విలువలు గురించి మాట్లాడుకోవాలి. ఇన్నాళ్లూ మన వైకాపా పార్టీకి వ్యతిరేకంగా ఎల్లో మీడియా అని ముద్ర వేశాం. కానీ ఈనాడు వాళ్లు చివరి వరకు పోరాడారు. ఏ రోజూ రామోజీరావు మడమ తిప్పలేదు. విలువలు కోల్పోలేదు. మన ఘోర ఓటమిని చూసి భీష్ముడిలా మరణించాడు.

ఇవాళ ప్రతిపక్షం కూడా లేకుండా సచ్చిన పాములా 11తో పడి వున్న మన పార్టీని, మానసిక స్థైర్యం కోల్పోయేలా మన సాక్షి. పైసల కోసం అమ్ముడుపోయింది. ఇదా.. మన విలువలు, విశ్వసనీయత?

అదేమన్నా కనీసం ప్రభుత్వ ప్రకటనా? ప్రధాన శత్రు పార్టీ అయిన తెలుగుదేశం యాడ్. ఎంత డబ్బు కావాలి? ఆ పైసలు తీసుకొని మన కార్యకర్తలకు ఏమన్నా బీమా చెయ్యిస్తామా?

ఎందుకు ఇంత పైసల కక్కుర్తి? ఎన్ని వేల కోట్లు అయితే సరిపోతుంది?

లోకేశ్ నేతృత్వంలో కోటి పార్టీ సభ్యత్వాలతో ఘన నివాళి అని, దాని సభ్యత్వ నమోదుల్లో రికార్డుల గురించి, వాళ్ల కార్యకర్తల కోసం ఇచ్చే ప్రమాద బీమా గురించి ఇచ్చిన యాడ్‌ను ప్రచురించి, వైకాపాను నమ్ముకొన్న మన కార్యకర్తలకు ఏ సందేశం ఇచ్చారు?

మానసిక స్థైర్యం కోల్పోయిన మన పార్టీ కార్యకర్తలను తలెత్తుకోలేకుండా.. మానసికంగా మరింత దెబ్బ కొట్టింది మన సాక్షి కాదా?

యాడ్ కోసం ఇంత దిగజారాలా?

ఎన్ని కోట్లు ఇస్తే పోయిన మన విలువలు, విశ్వసనీయత తిరిగివస్తుంది?

ఆ పార్టీ కార్యకర్తల మీద కేసులు పెట్టి, ఇన్నాళ్లూ సాధించి, మాకేదో వారు భూమి మీద శత్రువులు అన్నట్లు చేసి, ఇవ్వాళ ఆ పార్టీ నాయకులు ఇచ్చిన ముష్టి యాడ్ డబ్బులకు చెయ్యి చాచి, డబ్బుల కోసం ఎంతైనా దిగజారే పార్టీ అని తలెత్తుకోలేకుండా చేశారు.

మానసికంగా ఇంకా ఇంకా ఇలా దెబ్బకొడుతూ.. ఆత్మ వంచన చేసుకొని మన పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుంది అంటే నమ్మే వారు మనలో ఎవరైనా వున్నారా?

సాక్షిని ప్రారంభించిన కొత్తలో అతి తక్కువ ధర పెట్టి, అన్ని పత్రికలను ఆ ధరకు అమ్మమని సవాల్ చేసి, మళ్లీ వాటి ధరలకు సమానంగా పెంచింది మనమే.

ఇవాళ వాళ్లు పాటించే విలువలు పాటించక దిగజారింది మన సాక్షినే.

ఛీ.. ఇందుకా ఈ రోజు సాక్షిని కొన్నది, ఇన్నాళ్లు కొని అచ్చేసిన చెత్త అంతా చదివింది అని కళ్లు తెరిచేలా చేసినందుకు జగనన్నకు కృతజ్ఞతలు.

ఇట్లు

వైకాపా కార్యకర్తగా సిగ్గుపడుతూ..

మీ వైఎస్సార్ అభిమాని.

దీన్నిబట్టి.. టీడీపీ ఎంపీ వేమిరెడ్డి ఇచ్చిన యాడ్‌ను డబ్బాశకు కక్కుర్తి పడి ప్రచురించిన సాక్షి యాజమాన్యమైన జగన్ కుటుంబంపై, కరుడుగట్టిన జగన్ అభిమానులు ఏ స్థాయిలో నిప్పులు కురిపిస్తున్నారో స్పష్టమవుతోంది.

**వేమిరెడ్డిని మందలిస్తారా?**

ఇదే అంశంపై అటు టీడీపీ సోషల్‌మీడియా సైనికులు.. ఎంపీ వేమిరెడ్డి తీరుపై నిప్పులు కురిపిస్తున్నారు. కులాభిమానంతోనో, పాత వాసనలు మర్చిపోలేకనో ఆ యాడ్ ఇచ్చినట్లుందని వ్యంగ్యాస్త్రాలు సంధిస్తున్నారు. అసలు టీడీపీపై విషం చిమ్మే సాక్షికి యాడ్ ఇవ్వడమేమిటి? రాష్ట్రంలో ఏ ఎంపి, ఏ ఎమ్మెల్యే సాక్షికి యాడ్స్ ఇవ్వనప్పుడు వేమిరెడ్డి ప్రత్యేకత ఏంటి? మరి దీనిపై నాయకత్వం ఆయనను మందలిస్తుందా? అసలు ఆయనకు ఇది పద్ధతి కాదని చెప్పేదెవరు? పారిశ్రామికవేత్తలు, కాంట్రాక్టర్లకు టికెట్లు ఇస్తే ఫలితాలు ఇంతకుమించి ఎలా ఉంటాయి? వాళ్లకు పార్టీ సిద్ధాంతాలు, కార్యకర్తల మనోభావాలతో పనేముంటుంది? వాళ్ల అవసరాలకు పార్టీలో చేరతారు. మనం కూడా మన అవసరాలకు పార్టీలో చేర్చుకుంటున్నాం. ఇక కమిట్‌మెంట్ ఎక్కడుంటుంది? ఇదే యాడ్ ఏ బీసీనో, ఎస్సీనో, ఏ కమ్మ ఎంపీనో ఇస్తే పార్టీ సహిస్తుందా?

మరి వేమిరెడ్డి ప్రత్యేకత ఏమిటి? ఇప్పుడు వ్యక్తులు ముఖ్యమా? పార్టీ ముఖ్యమా అన్నది తేల్చాల్సిందే నాయకత్వమే"నని టీడీపీ సోషల్‌మీడియా సైనికులు శివాలెత్తుతున్నారు.

## అలరించిన భరతనాట్య కళాకారిణి ఆర్యగిరి అరంగేట్రం

**బెంగళూరు:** ఏపీ పరిశ్రమల శాఖ మాజీ సలహాదారు జివి కృష్ణగిరి కుమార్తె ఆర్యగిరి భరతనాట్య అరంగేట్రం ఆహుతులను అలరించింది. బెంగళూరు ఇంటర్నేషన్ సెంటర్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి.. సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉదయ్ లలిత్, శాంతాబయోటిక్ అధినేత పద్మభూషణ్ వరప్రసాద్‌రెడ్డి, ఐఏఎస్ అధికారి నవీన్‌కుమార్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి విజయ్‌కుమార్ హాజరయ్యారు. బెంగళూరులోని తెలుగుసమాజం భారీ సంఖ్యలో హాజరయి, ఆర్యగిరి అరంగేట్ర కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రముఖ నాట్యకళాకారులు, ఆర్యగిరి నాట్య కౌశలాన్ని అభినందించారు. ఆమెకు ఉజ్వల భవిష్యత్తు ఉందని ఆశీర్వదించారు.







## డేటా సెంటర్ల రాజధానిగా హైదరాబాద్

**మొదటి పేజీ తరువాయి..**

త్వరలోనే హైదరాబాద్ డేటా సెంట ర్లకు రాజధానిగా అవతరిస్తుందని అన్నారు. రాష్ట్రంలో పెట్టుబడుల నిర్ణయం తీసుకున్నందుకు ఎస్టీటీ గ్లోబల్ కంపెనీ ప్రతినిధులను అభినం దించారు. తెలంగాణతో కలిసి పని చేయటం గౌరవంగా ఉందని ఎస్టీటీ మీడియా గ్లోబల్ డేటా సెంటర్స్ ప్రెసిడెంట్, గ్రూప్ సీఈవో బ్రూనో లోపెజ్ అన్నారు. మౌలిక సదుపాయాలతో పాటు తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రగతిశీల విధానాలు సాంకేతిక ఆవిష్కరణలను ప్రోత్సహకంగా ఉన్నాయ న్నారు. ప్రభుత్వం అందించే సహకారంతో ఆర్థిక వృద్ధితో పాటు ఉపాధి కల్పన, స్థిరమైన డిజిటల్ భవిష్యత్తు నిర్మించాలనే ఉమ్మడి లక్ష్యం నెరవేరు తుందని అన్నారు. ప్రపంచానికి హైదరాబాద్ డేట్ హబ్గా మారుతుందని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ధీమా వ్యక్తం చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఏఐ ఆధారిత రంగంలో వస్తున్న వినూత్న మార్పుల్లో హైదరాబాద్ ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని అన్నారు. ప్రస్తుతం ఈ కంపెనీ హైదరాబాద్‌లోని హైటెక్ సిటీలో డేటా సెంటర్‌ను నిర్వహిస్తోంది. కొత్త క్యాంపస్ ఏర్పాటుతో కంపెనీ కార్యకలాపాలను విస్తరించనుంది.

ఈ కంపెనీ పదేండ్లలో మన దేశంలో ఒక గిగావాట్ సామర్థ్యానికి



విస్తరించాలనే భవిష్యత్తు లక్ష్యంతో తెలంగాణలో పెట్టుబడులు పెడు తోంది. దశాబ్దంలో ఈ కంపెనీ దాదాపు 3.2 బిలియన్ డాలర్ల పెట్టు బడులు పెడుతుందని అంచనా.

## ఎన్టీఆర్ స్ఫూర్తితో పేదరికం లేని సమాజ నిర్మాణం




**మొదటి పేజీ తరువాయి..**

**రాజకీయాలకు కొత్త నిర్వచనం చెప్పిన ఎన్టీఆర్**

రాజకీయాలకు కొత్త నిర్వచనం తెచ్చింది ఎన్టీఆరే. రాజకీయం అంటే పెత్తందారీ విధానం కాదు.. పేదల జీవితాలను మార్చి చూపడమని ఆయన ఆచరణలో చూపించారు. కేవలం పార్టీ స్థాపించిన 9 నెలల్లోనే తెలుగుదేశాన్ని అధికారం లోకి తీసుకురావడం ప్రపంచంలో ఒక్క ఎన్టీఆర్ కే సాధ్యమైంది. ఒకప్పుడు మనల్ని మదరాసీ అనేవారు. ఢిల్లీని గడగడలాడించి, తెలుగువారికి ఒక గుర్తింపు తెచ్చింది ఎన్టీఆర్. సంక్షేమానికి కొత్త అర్థం చెప్పారు. అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపించారు. సంస్కరణలకు నాంది పలికారు. ప్రభుత్వం అంటే పాలకులు కాదు సేవకులని చాటి చెప్పిన వ్యక్తి ఎన్టీఆర్. దేశ చరిత్రల్లో రాజకీ యాలకు కొత్తరూపు ఇచ్చారు. ఇవాళ దేశమంతా ఆహార భద్రత గురించి మాట్లాడుతున్నారు కానీ ఆనాడే పేదలకు రూ. 2కే కేజీ బియ్యం ఎన్టీఆర్ ప్రవేశపెట్టారు. పేదలకు రూ.35 పింఛను ప్రవేశ పెట్టారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో నేడు రూ.4 వేలు పింఛను ఇస్తున్నాము. పేదలకు పక్కా ఇళ్లకు శ్రీకారం చుట్టింది ఎన్టీఆరే. రాజకీయాల్లోకి చదువు కున్న వారిని తీసుకొచ్చారు. బీసీలకు రాజకీయ అవకాశాలు కల్పించారు.

మైదుకూరులో పుట్టా సుధాకర్ యాదవ్ ఎమ్మెల్యేగా గెలిచాడంటే ఆనాడు ఎన్టీఆర్ వేసిన పునాదే కారణం. మనలానే ఎన్టీఆర్ కూడా సామాన్య రైతు కుటుంబంలో పుట్టి కష్టపడి పనిచేసి అంచెలంచెలుగా ఎదిగారు. క్రమశిక్షణతో జీవించారు. ఒక రైతు కుటుంబంలో పుట్టిన వ్యక్తి సినీ వినీలాకాశంలో వెలుగొందారు. రాముడు ఎలా ఉంటాడో మనకు తెలీదు. మనకు రాముడు, శ్రీకృష్ణుడు అంటే ఎన్టీఆరే అని చంద్రబాబు అన్నారు.

**సంక్షేమానికి నిర్వచనం ఎన్టీఆర్**

ఎన్టీఆర్ మగవారితో సమానంగా మహిళలకు ఆస్తిహక్కు కల్పించారు. రాజకీయాల్లో రాణించా లని మహిళలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు ప్రవేశపెట్టారు. దేశంలో మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లకు పునాది వేసింది ఎన్టీఆరే. ఆడబిడ్డలు చదువుకోవాలని మహిళా విశ్వవిద్యాలయం పెట్టారు. కర్షక, కార్మిక, మైనారిటీ సోదరులకు సంక్షేమం అందించారు. పేదరికం పూర్తిగా నిర్మూలించాలనేది ఎన్టీఆర్ కల. పేదరికం లేని సమాజం ఒక్క తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం. ఆనాడు ఎన్టీఆర్ రాయలసీమ ప్రజల దాహార్తిని తీర్చేందుకు, ఎండిపోయిన ప్రాంతానికి సాగు నీరందించేందుకు తెలుగు గంగ, హంద్రీనీవా, గాలేరు-నగరి వంటి ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారు. కడప జిల్లాలో గండికోట ఎన్టీఆర్ చలవేనని చంద్రబాబు గుర్తు చేశారు.

**వైసీపీ నేతలకు తెలిసింది కథలు చెప్పడమే**

కడప జిల్లా వైసీపీ నేతలు కథలు చెప్పారే కానీ చేసిందేమీ లేదు. టీడీపీ చేసిన అభివృద్ధి మినహా వారు ఏమీ పట్టించుకోలేదు. నీటి పారుదల ప్రాజెక్టులు కట్టింది టీడీపీనే. భవిష్యత్ లో కడప జిల్లా హార్టికల్చర్ హబ్ గా తయారవుతుంది. వరి కంటే పండ్ల తోటలు వేసుకుంటే నాలుగింతలు లాభం వస్తుంది. అరటి, కమలా తోటలకు ప్రాధాన్యత ఇచ్చాం. మైక్రో ఇరిగేషన్ కి 90 శాతం సబ్సిడీ ఇస్తే దాన్నీ తీసేశారు. మేము వచ్చాక మళ్లీ సబ్సిడీతో డ్రిప్ ఇరిగేషన్ చేపట్టాము. ఒకప్పుడు కడపలో ముఠా కక్షలు ఉండేవి. ముఠాలను పూర్తిగా అణిచివేసిన పార్టీ తెలుగుదేశం. కడప ఎయిర్ పోర్టుకు రూ. 250 కోట్లతో టన్నెల్ కడుతున్నాము. అప్పట్లో నేనే రన్ వే, నైట్ ల్యాండింగ్ సౌకర్యం కల్పించాను.

గత ఐదేళ్లో ఒక్క ఫ్లైట్ రాలేదు. ఇకపై కడప ఎయిర్ పోర్టు నుంచి ఎక్కడికైనా వెళ్లిరావచ్చు. ప్రపంచంలోనే అందమైన ప్రదేశాల్లో గండికోట ఒకటి. ఈ ప్రాంతాన్ని టూరిజం కోణంలో అభివృద్ధి చేస్తే ఉపాధి అవకాశాలు వస్తాయి. ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నాం. గండికోటకు కేంద్రం ఇప్పటికే రూ. 80 కోట్లు మంజూరు చేసింది. ఈ ప్రాంతంలో మౌలిక సదుపాయాలు కల్పించి అభివృద్ధి చేస్తాము. ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు విషయంపై ఆలోచన చేస్తాను. గత పాలకులు ఐదేళ్లు మాటలు చెప్పారు. రాజోలు ఆనకట్టకు ఒక తట్ట మట్టి వేయలేదు. రాజోలిబండ ఆనకట్ట అభివృద్ధి చేసి 90 వేల ఎకరాలకు నీరు అందిస్తామని ముఖ్యమంత్రి అన్నారు.

**సీమ రైతాంగం మీసం తిప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి**

ఏపీ జీవనాడి పోలవరం. 4 వేల టీఎంసీల గోదావరి నీరు సముద్రంలోకి వృథాగా పోతోంది. నేను ముందస్తు జాగ్రత్తలు తీసుకొని రాయలసీమలో ప్రాజెక్టులను నీటితో నింపాను . పోలవరం నుంచి 300 టీఎంసీల నీరు సీమకు వస్తే ఇక్కడ ప్రగతి పరుగులు పెడుతుంది. గత ప్రభుత్వం పోలవరాన్ని గోదావరిలో ముంచేసింది. రూ. 12,157 కోట్లు కేంద్రం ఫేజ్ వన్ కింద ఇవ్వడంతో డయాఫ్రం వాల్ ప్రారంభించాం. రెండేళ్లలో పోలవరం పూర్తిచేస్తాం. ఇప్పటికే పోలవరం కృష్ణా అనుసంధానం చేశాం. కృష్ణా డెల్టాలో వాడే నీరు శ్రీశైలం ద్వారా సీమకు అందించాం. రాబోయే రోజుల్లో పోలవరం-బనకచర్ల అనుసంధానం చేయగలిగితే గేమ్ ఛేంజర్ అవుతుంది. బనకచర్ల వరకూ నీరు తీసుకురావడం నా జీవితాశయమని చంద్రబాబు చెప్పారు.

**రాష్ట్రాభివృద్ధికి కేంద్రం చేయూత**

కేంద్ర సాయంతో ఏపీ అభివృద్ధి పట్టాలెక్కింది. ఏపీ ప్రజలు 21 పార్లమెంటు సీట్లు గెలిపించారు. వెంటిలేటర్ పై ఉన్న ఏపీకి కేంద్రం ఆక్సిజన్ అందించింది. అమరావతి పనులు జరుగుతున్నాయి. పోలవరం పనులు వేగవంతయ్యాయి. విశాఖ స్టీల్ ప్లాంట్ కు ప్యాకేజీ వచ్చింది. రూ. 50 వేల కోట్ల వ్యయంతో జాతీయ రహదారులను మూడేళ్లలో పూర్తిచేస్తాం. రూ. 70 వేల కోట్లతో రైల్వే లైన్లు వేస్తున్నారు. 12.94 శాతం వృద్ధి రేటు సాధించాము. దీన్ని 15 శాతానికి పెంచడమే లక్ష్యంగా పనిచేస్తున్నాము. టీడీపీకి ఒక చరిత్ర ఉంది. నేషనల్ ఫ్రంట్ ను ఎన్టీఆర్ ను అధికారంలోకి తెచ్చారు. ఎన్డీఏ కన్వీనర్ గా నేను ఇద్దరు ప్రధానుల నియామకంలో ముఖ్యపాత్ర పోషించాను.

ఎన్డీఏ వన్ లో వాజ్ పేయి గారికి సహకరించి సమైక్యాంధ్రను అభివృద్ధి చేశాము. ఎన్డీఏ 2 లో ప్రధాని మోదీ నాయకత్వంలో పనిచేశాము. ఇప్పుడూ పనిచేస్తున్నాము. నరేంద్రమోదీ నాయకత్వంలో భారత్ అభివృద్ధి చెందిన దేశంగా నిలుస్తుంది. తెలుగుజాతి నెంబర్ వన్ గా ఉండాలనేది నా సంకల్పం.

**కార్యకర్తల సంక్షేమానికి నారా లోకేష్ పెద్ద పీట**

కోటి సభ్యత్వాలతో టీడీపీ రికార్డు సృష్టించింది. నారా లోకేష్ టీడీపీ జాతీయ కార్యదర్శి అయ్యాక కార్యకర్తల సంక్షేమానికి పెద్దపీట వేశారు. రూ.130 కోట్లతో కార్యకర్తల బీమా, సంక్షేమానికి వెచ్చిస్తున్నారు. మిమ్మల్ని ఆర్థికంగా పైకి తీసుకొస్తాము. తెలుగుదేశం కార్యకర్తలు నాకు ప్రాణ సమానం. అవినీతిపై ప్రశ్నించిన ప్రొద్దుటూరులో నందం సుబ్బయ్యను బలితీసుకున్నారు. ఆ కార్యకర్తల స్ఫూర్తి తెలుగుదేశానికి శ్రీరామ రక్ష. నేను ఏ పనిచేసినా ముందుగా కార్యకర్తల గురించి ఆలోచన చేస్తాను. ఎన్టీఆర్ స్ఫూర్తితో కార్యకర్తలు ఇంకా వేగం పెంచాలి. మొన్నటి ఎన్నికల్లో ఒక చరిత్ర సృష్టించాం. కడప జిల్లాలోనూ 10కి ఏడు గెలిచాం. కడప పార్లమెంటులో 7కి ఐదు గెలిచాం. ఇంకొంచెం కష్టపడితే కడప పార్లమెంటు స్థానం కూడా మనకే దక్కేది. ఈసారి ఎన్నికల్లో కడప జిల్లాలో 10కి 10 సీట్లు గెలవాలి. గడిచిన ఐదేళ్లు ప్రజలకు స్వేచ్ఛ లేదు. విర్రవీగిన నియంతలు కాలగర్భంలో కలిసిపోయారు. ఎన్టీఆర్ మరణించి 29 ఏళ్లయినా ఆయనపై ప్రజల్లో అభిమానం అలాగే ఉందంటే ఆయన చేసిన మంచి పనులు కారణం. ఎన్టీఆర్ గారి 29వ వర్ధంతి సందర్భంగా కార్యకర్తలు... పేదరికం లేని సమాజం కోసం నిరంతరం పనిచేస్తామని సంకల్పం చేయాలి. శ్రీనివాస రెడ్డి నాయకత్వంలో కడపలో 6 నెలల్లో పార్టీ కార్యాలయం పూర్తిచేస్తాం. ఆగస్టు 15 నాటికి కడపలో పార్టీ ఆఫీస్ ప్రారంభిస్తాము. స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని మైదుకూరులో ప్రారంభిస్తున్నాము. ప్రతి నెలా 3వ శనివారం రాష్ట్రమంతటా ఈ కార్యక్రమం జరుగుతుంది. మన ఇల్లు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే మన ఆలోచనలు బాగుంటాయి. అందరం కలిసికట్టుగా స్వచ్ఛాంధ్ర సాధిద్దామని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

03

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 19, జనవరి 2025




## పరమాన్నం అని చెప్పి పంగనామాలు పెడుతున్నడు

- పేదలను రేషన్ కార్డులకు దూరం చేసే కుట్ర
- మొదటి హామీ మహాలక్ష్మి అమలు కాలేదు
- చివరి హామీ చేయూతకు దిక్కు లేదు
- పాపం రేవంత్ రెడ్డిది, శాపం అధికారులకు
- చెత్తబుట్టలో 11 లక్షల ప్రజాపాలన దరఖాస్తులు
- తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి హరీశ్ రావు

హైదరాబాద్: రాష్ట్రంలో 26 జనవరి నుంచి కొత్తగా పలు సంక్షేమ పథకాలు ప్రారంభిస్తామని చెబుతున్న ప్రభుత్వ తీరు చూస్తే పేదలకు సంక్షేమ పథకాలు ఎలా అందించాలనే దాని కంటే కోతలు ఎలా పెట్టాలి అనే చూస్తున్నట్లుంది. అందరికీ పరమాన్నం అని చెప్పి, అధికారంలోకి రాగానే పంగ నామాలు పెడుతున్నడు రేవంత్ రెడ్డి. ఆరు గ్యారెంటీల్లో మొదటి హామీ మహాలక్ష్మి అమలు కాలేదు, చివరి హామీ చేయూతకు దిక్కు లేదు. మధ్యలో ఉన్న అన్ని హామీలదీ దాదాపు అదే పరిస్థితి. అన్నింట్లో కోతల విధింపే.

దేవుళ్ల మీద ఒట్లు పెట్టి మోసం చేసింది చాలదన్నట్లు, జనవరి 26 రాజ్యాంగం అమలు లోకి వచ్చిన రోజున ప్రారంభించే కార్యక్రమాల్లోనూ ప్రజలను మోసం చేస్తున్నారు. ఇది చాలా దుర్మార్గం. రేషన్ కార్డుల విషయంలో రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాస్తున్నాం. ప్రజలు తీవ్ర ఆగ్రహ ఆవేశాలతో ఉన్నరు. పాపం రేవంత్ రెడ్డిది, శాపం అధికారులకు. రేషన్ కార్డుల ఎంపిక గ్రామాల్లో జరగాలి.

కుల గణన సర్వేను బేస్ చేసుకొని, ఆ లిస్టును మాత్రమే ప్రింట్ తీసి గ్రామాలకు పంపారు. ఆన్‌లైన్‌లో మీ సేవలో కొన్ని లక్షల మంది దరఖాస్తులు చేసుకున్నరు. ప్రజా పాలన సమయంలో దరఖాస్తులు చేశారు. ఆ దరఖాస్తులు అన్నీ చెత్తబుట్టలో వేశారు. 11 లక్షల దరఖాస్తులు ప్రజాపాలనలో వస్తే ఎందుకు పరిశీలించడం లేదు? మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులను ఎందుకు పరిశీలించడం లేదు? కుల గణన సర్వే చేసేటప్పుడు ఇది ఆప్షనల్, బలవంతం లేదు. ఇష్టం ఉన్న వారు మాత్రమే పాల్గొనవచ్చు అన్నరు. ఇప్పుడు మాత్రం దాన్ని బేస్ చేసుకొని అర్హులకు రేషన్ కార్డులు రాకుండా కోతలు పెడుతున్నరు.

నా నియోజకవర్గం నంగునూరులో, గట్ల మల్యాల గ్రామంలో 110 మంది ప్రజాపాలనలో దరఖాస్తు పెట్టారు. లిస్టులో 40 మంది పేరు మాత్రమే ఉంది. అధికారులను అడిగితే హైదరాబాద్ నుంచి పేర్లు వచ్చాయి. మాకేం తెల్వదు అంటున్నారు. దాన్ని గ్రామ వ్యవస్థగా ప్రజలు ఆందోళనలో ఉన్నరు. కాంగ్రెస్ పార్టీ రేషన్ కార్డుల విషయంలో మా ప్రభుత్వం పై బురద జల్లే ప్రయత్నం చేశారు. పదేళ్ల మా పాలనలో 6,47,479 రేషన్ కార్డులను ఇచ్చాం. 20,69,033 మంది లబ్దిదారులు అదనంగా రేషన్ ఇచ్చినం.

కేసీఆర్ మానవతా దృక్పథంతో ఆలోచించారు. నిరుపేదలకు రేషన్ కార్డులు రావాలనే ఆలోచనతో ఆదాయ పరిమితి సడలించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఆదాయ పరిమితి గ్రామీణంలో 60వేలు, పట్టణంలో 75వేలు ఉంటే, దాన్ని గ్రామీణంలో లక్షా 50వేలకు, పట్టణంలో 2.50 లక్షలకు పెంచారు. అంగన్ వాడీలు, ఆశాలు, ప్రైవేటు, ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు, పేద వర్గాలకు లాభం జరగాలని నిర్ణయం తీసుకున్నరు.

ఎక్కువ మందికి ఇవ్వాలనే ఆలోచన మాది. ఎక్కువ మందికి కోత పెట్టే ఆలోచన మీది. గడిచిన పదేండ్లలో ద్రవ్యోల్బణం ప్రతి సంవత్సరానికి సగటున 5.42శాతం ఉందని, పది సంవత్సరాలకు గాను సుమారు 69.60శాతం ద్రవ్యోల్బణం రికార్డు అయినట్లుగా OECD & World Bank స్పష్టం చేసింది. దీని ప్రకారం, 1.7 రెట్లు ధరలు పెరుగుదల నమోదైనట్లు. గ్రామీణ ప్రాంతాల్లో లక్షా 50వేల ఆదాయ పరిమితిని, ద్రవ్యోల్బణం ప్రకారం గుణిస్తే 2.55లక్షలు అని తేలుతుంది. అంటే ఆనాటి లక్షా 50వేలు, ఈ నాటి 2.55లక్షలతో సమానం.

అదే విధంగా పట్టణ ప్రాంత 2లక్షల ఆదాయ పరిమితిని, ద్రవ్యోల్బణం ప్రకారం గుణిస్తే 3.40లక్షలు అని తేలుతుంది. అంటే ఆనాటి లక్షల ఆదాయం, నేటి 3.40లక్షలకు సమానం. పెరిగిన ద్రవ్యోల్బణాన్ని అనుసరించి రేషన్ కార్డుల కోసం కుటుంబ ఆదాయ పరిమితిని గ్రామీణ ప్రాంతాల్లో 2.55లక్షలుగా, పట్టణ ప్రాంతాల్లో 3.40లక్షలుగా సవరించి పెంచాలని, తద్వారా పేదలందరికీ లబ్ది చేకూరే విధంగా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.

ద్రవ్యోల్బణం లెక్కల ఆధారంగా పరిగణించి రేషన్ కార్డులు ఇస్తే ఎంతో మంది నిరుపేదలు రేషన్ కార్డులు పొందుతారు. మా ప్రభుత్వ నిర్ణయం వల్ల జర్నలిస్టులు, ప్రైవేటు ఉద్యోగులు, చిరు ఉద్యోగులు ఇలా ఎంతో మంది తెల్ల రేషన్ కార్డులు పొందారు.

అభయహస్తం మేనిఫెస్టోలో రేషన్ కార్డులపై సన్నబియ్యం సరఫరా చేస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చి 400 రోజులు గడుస్తున్నా అతీగతీ లేదు. మేనిఫెస్టోలో మేము పెట్టక పోయినప్పటికీ రేషన్ కార్డు ద్వారా కుటుంబంలోని ఒక్కో వ్యక్తికి ఇచ్చే బియ్యంను 4కేజీల నుంచి 6కేజీలకు పెంచడం జరిగింది. కుటుంబానికి 20కేజీలే ఉన్న పరిమితిని ఎత్తివేసి, ఎంతమంది ఉంటే అంత మందికి ఒక్కొక్కరికి 6కేజీలు ఇచ్చినం.

ఉదాహరణకు 2014లో అంగన్ వాడీల వేతనం రూ.4200 ఉండేది. కేసీఆర్ ప్రభుత్వం మూడు దఫాలుగా పెంచి వారి వేతనాన్ని రూ. 13,650కి చేర్చింది. 2014లో వీరి వార్షికాదాయం 50,400 ఉండగా, పెరిగిన వేతనం ప్రకారం ఇప్పుడు వారి వార్షికాదాయం రూ. 1,63,800. రేషన్ కార్డుల జారీలో 2014 నిబంధనలను అనుసరిస్తే గ్రామీణ ప్రాంతాల్లో ఉండే ప్రతీ అంగన్ వాడీకి రేషన్ కార్డులు రానట్లే.

అదే విధంగా ఆశాలు, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, చిరు ఉద్యోగులకు మీ ప్రభుత్వ అశాస్త్రీయ నిబంధనల వల్ల రేషన్ కార్డులు రాని దుస్థితి నెలకొంది. పేదలను రేషన్ కార్డులకు దూరం చేసే కుట్ర కాంగ్రెస్ చేస్తున్నది. పెరిగిన ధరలకు అనుగుణంగా అర్హత పరిమితిని పెంచి రేషన్ కార్డులు ఇవ్వాలి. 28వ తేదీ నుంచి గ్రామ సభల్లో రేషన్ కార్డుల గురించి ప్రశ్నించాలి. ప్రభుత్వాన్ని నిలదీయాలి.

అర్హులకు వచ్చే దాకా బీఆర్ఎస్ పోరాటం చేస్తుంది. మళ్లీ దరఖాస్తులు పెట్టాలి అంటున్నరు. యాదాది కింద పెట్టిన దరఖాస్తుల పరిస్థితి ఏమిటి రేవంత్ రెడ్డి? షరతులు లేకుండా మీసేవ, ప్రజాపాలన, కుటుంబ సర్వే దరఖాస్తులను పరిగణలోకి తీసుకొని అందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని బీఆర్ఎస్ పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నాం.

ధరణిలో పెట్టి ఆ 25లక్షల్లో గుంట భూమి ఉన్నా ఇచ్చేది లేదని అర్హుల సంఖ్యను ఆరు లక్షలకు కుదించారు. కోటి మంది వ్యవసాయ కూలీలు ఉంటే, ఆరు లక్షల మందికి మాత్రమే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇస్తరట.

ఇదేం న్యాయం. వ్యవసాయ కూలీలను నిర్ణయించాల్సింది గ్రామాల్లో. ఎవరు కూలీ పోతున్నరో అడగాలి. అంతేగాని కంప్యూటర్ డేటా ఆధారంగా కోతలు విధించడం దుర్మార్గం. ఇప్పుడు రేషన్ కార్డులు ఇవ్వకుండా పేదల ఉసురు పోసుకుంటున్నారు. ఆత్మహత్య చేసుకున్న రైతుకు 10లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. మా పార్టీ తరుపున ఆ రైతు కుటుంబాన్ని పరామర్శిస్తాం, ఆర్థికంగా ఆదుకుంటాం.

వాయిదా వేసుకొనైనా అర్హులందరికి రేషన్ కార్డులు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలి. లేదంటే గ్రామ గ్రామాన నిరసనలు తప్పవు. ప్రభుత్వాన్ని ఎక్కడిక్కడ నిలదీయాలని బీఆర్ఎస్ పక్షాన పిలుపునిస్తున్నాం.

## ఛత్తీస్‌గఢ్‌లో బయటపడ్డ మావోయిస్టుల సొరంగం

ఛత్తీస్‌గఢ్: మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా భద్రతా బలగాలు సెర్చ్ ఆపరేషన్ కొనసాగిస్తున్నాయి. ఇప్పటికే దాదాపు 20 మంది మావోలను బలగాలు హతమార్చేశాయి. ఈ క్రమంలోనే మావోయిస్టుల సొరంగం ఒకటి బయట పడింది. తాలిపేరు నది సమీపంలో భారీబంకర్‌ను గుర్తించాయి భద్రతా బలగాలు. సొరంగంలో సకల వసతులు ఏర్పాటు చేసుకున్నారు మావోయిస్టులు. దేశవాళి రాకెట్ లాంచర్లు తయారుచేసే ఫౌండ్రీమిషన్, పెద్ద ఎత్తున మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నాయి. విద్యుత్ లైన్ నిర్మించే సిల్వర్ వైర్, ఇతర ఆయుధాలను సైతం గుర్తించారు. విధ్వంసం కోసం వాడే బాంబులను మావోయిస్టులు ఈ సొరంగంలోనే తయారు చేసుకుంటున్నట్టు భద్రతా దళాలు గుర్తించాయి. తుమిరెల్లి ప్రాంతంలో కూంబింగ్ నిర్వహిస్తున్న సమయంలో ఈ భారీ సొరంగాన్ని గుర్తించాయి. ఈ చర్యతో మావోయిస్టులకు కోలుకోలేని ఎదురు దెబ్బ తగిలినట్లైంది. ఇదిలాఉండగా, ఇటీవల ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులే టార్గెట్‌గా భద్రతా బలగాలు దాడులు చేస్తున్న విషయం తెలిసిందే. ఒక్క జనవరి నెలలోనే దాదాపు 35 మంది వరకు నక్సలైట్లను భద్రతా బలగాలు మట్టుబెట్టాయి.













కేంద్ర హెూమ్ శాఖామాత్యులు అమిత్ షాతో ముగిసిన సమావేశం. అనంతరం అమిత్ షాని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సత్కరించారు.

## 26 నుంచి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ

- వ్యవసాయ యోగ్యమైన భూములు అన్నింటికీ రైతు భరోసా
- సన్న ధాన్యానికి క్వింటాకు 500 రూపాయలు చొప్పున బోనస్
- 200% కాస్మోటిక్ ఛార్జీలు పెంచాం
- విద్యుత్ శాఖ ఉద్యోగులకు సంబంధించి పెండింగ్లో ఉన్న డి.ఏ విడుదల చేస్తూ వేదిక నుంచి ఉత్తర్వులు జారీ చేసిన డిప్యూటీ సీఎం
- రాష్ట్ర సచివాలయం ఎదురుగా రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద తెలంగాణ ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ లో 92 మంది అభ్యర్థులకు జూనియర్ అసిస్టెంట్, కంప్యూటర్ ఆపరేటర్ గా, తెలంగాణ విద్యుత్ సరఫరా సంస్థలో 20 మంది అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేసిన కార్యక్రమంలో మాట్లాడిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

హైదరాబాద్: అబద్ధాల మీద పుట్టిన రాజకీయ పార్టీ గత పది సంవత్సరాలు అధికారంలో ఉండి ఉన్నది లేనట్టు, లేనిది ఉన్నట్టు ప్రజలకు భ్రమలు కల్పించి బతికిండ్రు. ఇప్పుడు మళ్లీ అవే అబద్ధాలతో ప్రజా ప్రభుత్వం పై బురదజల్లే ప్రయత్నం చేస్తుండ్రు

గత ప్రభుత్వం అప్పులు చేసి ఆర్థిక విధ్వంసం చేసి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతినెల 15వ తేదీ తర్వాత జీతాలు ఇచ్చే స్థితిలోకి నెట్టివేస్తే.... ఒకటవ తేదీన జీతాలు ఇచ్చే స్థితికి ఈ రాష్ట్రాన్ని ప్రజా ప్రభుత్వం తీసుకువచ్చింది.

నిరుద్యోగుల ఆశలను అడియాసలు చేసి ఉద్యోగాలు ఇవ్వకుండా గాలికి వదిలేస్తే ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఏడాది లోపు 56 వేల మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేశాం.

పేదలకు కార్పొరేట్ వైద్యం అందించడానికి ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తీసుకువచ్చిన ఆరోగ్యశ్రీ ని గత బిఆర్ఎస్ ప్రభుత్వం గాలికి వదిలేయగా, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆరోగ్యశ్రీ 5 లక్షల రూపాయల నుంచి పది లక్షలకు పెంచి చిత్తశుద్ధితో అమలు చేస్తున్నాం కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలో భాగంగా అధికారంలోకి రాగానే రాష్ట్ర మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం కల్పిస్తున్నాం. ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం అమలవుతుందో లేదో తెలుసుకోవడానికి మీ మహిళలను ఎక్కించండి. టికెట్ అడిగితే మమ్మల్ని అడగండి. లేకుంటే మీరు బస్సు ఎక్కి చూడండి కాంగ్రెస్ అమలు చేసిన ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం కనిపిస్తుంది. 2 లక్షల రూపాయల రైతుల రుణమాఫీ కొరకు 22 వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో జమ చేసిన చరిత్ర ప్రజా ప్రభుత్వానిది

ఎన్నికల ముందు రైతు బంధు డబ్బులు ఇవ్వకుండా గత పాలకులు ఎగ్గొడితే, అధికారంలోకి రాగానే కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ఖాతాల్లో ఒకే రోజు 7624 కోట్ల రూపాయలను జమ చేసింది. వ్యవసాయ యోగ్యమైన భూములు అన్నింటికీ రైతు భరోసా ఇస్తున్నాం. 8400 కోట్ల రూపాయలు రైతు భరోసా కోసం వెచ్చించడానికి ప్రాథమిక అంచనా వేసి ఈనెల 26 నుంచి రైతుల ఖాతాల్లో ఈ డబ్బులను జమ చేయబోతున్నాం.

భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా ఈనెల 26 తర్వాత మొదటి విడత ఇన్స్టాల్మెంట్ డబ్బులు వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నాం. రైతులు పండించిన సన్న ధాన్యానికి క్వింటాకు 500 రూపాయలు చొప్పున బోనస్ ఇస్తున్నాం.

పది సంవత్సరాల్లో డైట్ ఛార్జీలు పెంచకుండా గాలికి వదిలేస్తే.., విద్యార్థుల భవిష్యత్తు రాష్ట్ర భవిష్యత్తుగా ఆలోచించి 40 శాతం డైట్ ఛార్జీలు పెంచడంతో పాటు 200% కాస్మోటిక్ ఛార్జీలు పెంచాం. రాష్ట్రంలో ప్రభుత్వ విద్యాసంస్థలకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తున్నాం.



ఈ రాష్ట్రానికి లక్ష కోట్లు పెట్టుబడులు తీసుకురావడానికి ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు దావోస్ వెళ్లారు. గత పర్యటనలు దావోస్ వెళ్లి 46 వేల కోట్ల రూపాయలు పెట్టుబడులు ఈ రాష్ట్రానికి తెచ్చారు. విలాసాలకు అనవసర ఖర్చులకు ప్రజాధనాన్ని ఒక్క పైసా కూడా ఖర్చు పెట్టం. సంపద సృష్టించి, సృష్టించిన సంపదను ప్రతి ఒక్కరికి పంచడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యం


విద్యుత్ శాఖ ముందు ఉన్న సవాళ్ళను అధిగమించి నిరంతరం నాణ్యత విద్యుత్తును సరఫరా చేస్తున్నాం. మార్చి 8న 15,623 మెగావాట్ల డిమాండ్‌ను తట్టుకొని విద్యుత్ సరఫరా చేసిన శక్తి తెలంగాణ విద్యుత్ శాఖకు ఉందని చాటి చెప్పాం. హైదరాబాద్ నగర అభివృద్ధి, ఫ్యూచర్ సిటీ ఏర్పాటు, కొత్తగా రానున్న పరిశ్రమల ఏర్పాటుకు పెరుగనున్న విద్యుత్ డిమాండ్ ను పరిగణలోకి తీసుకొని, 2029 30 నాటికి 22,448 మెగావాట్లు, 2034 -35 నాటికి 31,809 మెగావాట్ల డిమాండ్ విద్యుత్ సరఫరా చేయడానికి కసరత్తు చేపట్టాము.

గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం న్యూ ఎనర్జీ పాలసీని తీసుకురాకుండా గాలికి వదిలేసింది. న్యూ ఎనర్జీ పాలసీని తీసుకువచ్చి 2035 సంవత్సరం నాటికి రాష్ట్రంలో 40 వేల మెగావాట్ల క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తికి ప్రజా ప్రభుత్వం ప్రణాళికలు తయారు చేసుకుని ముందుకు పోతున్నది. రాష్ట్రంలో 28 లక్షల వ్యవసాయ పంప్ సెట్లకు ఉచితంగా విద్యుత్తును అందజేస్తున్నాం. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 2004లో ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని ప్రజా ప్రభుత్వం ముందుకు తీసుకుపోతున్నది

వ్యవసాయ పంపుసెట్ల ద్వారా రైతులకు అందిస్తున్న ఉచిత కరెంటుకు సంబంధించి 8729 కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక శాఖ నుంచి రైతుల పక్షాన డిస్కములకు చెల్లిస్తున్నది. గత మార్చి ఒకటి నుంచి అమలు చేస్తున్న గృహ జ్యోతి పథకానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల 148.5 కోట్లు, ఇప్పటివరకు విద్యుత్ శాఖకు 1485 కోట్ల రూపాయలను చెల్లించింది. రాష్ట్రంలో 25 గ్రామాలను పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి సోలార్ గ్రామాలుగా మార్చబోతున్నాం. వ్యవసాయ పంపు సెట్లకు, గృహాలకు రూఫ్ టాప్ సోలార్ ఏర్పాటు చేయబోతున్నాం.

## రేవంత్.. డబ్బా ప్రచారం మానేసి పాలనపై దృష్టి సారించాలి

- మీ పాలనలో వేతనాలు అందక ఉద్యోగులు రోడ్డెక్కుతున్న దుస్థితి
- ఉద్యోగులందరికీ సకాలంలో వేతనాలు చెల్లించాలి
- నెలలు గడుస్తున్నా వేతనాలు చెల్లించక పోవడటం పట్ల ప్రభుత్వం పై మాజీ మంత్రి హరీష్ రావు ఆగ్రహం



హైదరాబాద్: ఇచ్చిన హామీలు అమలు చేసామని ఢిల్లీకి వెళ్లి అబద్ధాలు ప్రచారం చేస్తున్న ముఖ్యమంత్రి మీ పాలనలో వేతనాలు అందక ఉద్యో గులు రోడ్డెక్కుతున్న దుస్థితి. ఒకటో తేదీనే వేతనాలు చెల్లిస్తామని అధికారంలోకి వచ్చిన మీకు చిరు ఉద్యోగుల కష్టాలు కనిపించకపోవడం దురదృష్టకరం. నాలుగు నెలలుగా పంచాయతీ కార్మికులు, మూడు నెలలుగా MGNREGS ఉద్యోగులు, నెల గడిచినా మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులు వేతనాలు అందక వెతలు పడుతున్నారు. MGNREGSలో ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్, ఏపీఓలు ఇలా వేల మంది చిరు ఉద్యోగులు జీతాలు ఇవ్వాలని ప్రభుత్వానికి దరఖాస్తులు పెట్టుకున్న దయనీయ పరిస్థితి. దాదాపు అన్ని జిల్లాల్లో ఇదే పరిస్థితి ఉన్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గం.

నెలలు గడిచినా వేతనాలు రాకపోవడంతో కుటుంబ పోషణ భారమై, అప్పుల పాలవుతున్నారు. కండ్లు కాయలు కేసులా జీతాల కోసం ఎదురు చూస్తున్నారు. కుర్చీ కాపాడుకోవడం కోసం ఢిల్లీకి చక్కర్లు కొట్టడం, విదేశాలకు వెళ్లి వేల కోట్ల పెట్టుబడులు తెస్తున్నామనే డబ్బా ప్రచారం చేసుకోవడం మానేసి పాలనపై దృష్టి సారించాలని సూచిస్తున్నాం. ఇప్పటికైనా చిరు ఉద్యోగులందరికీ సకాలంలో వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.





## ఎన్టీఆర్ అంటేే 3 అక్షరాలు కాదు.. ప్రభంజనం!

- భారతరత్న కోసం ప్రయత్నిస్తున్నాం... వస్తుంది
- ఎన్టీఆర్ స్ఫూర్తితో ఏపీలో సంక్షేమ పథకాల అమలు
- తెలంగాణాలో పార్టీ పునరుజ్జీవనానికి త్వరలోనే భవిష్యత్ కార్యాచరణ
- ఎన్టీఆర్ ఘాట్‌లో మంత్రి నారా లోకేష్ ఘన నివాళి

హైదరాబాద్: ఎన్టీఆర్ అంటే కేవలం మూడు అక్షరాలు కాదు... తెలుగు జాతి చరిత్రలో ఓ ప్రభంజనం. సినిమాల్లో, రాజకీయాల్లో నెం.1గా నిలచిన వ్యక్తి. అన్నిరకాల సినిమాలు చేసి తనదైన ముద్రవేశారు. రాజకీయాల్లోకి వచ్చిన తొమ్మిది నెలల్లో ప్రభంజనం సృష్టించి తెలుగుదేశం పార్టీ(టీడీపీ)ని అధికారంలోకి తీసుకొచ్చిన మహనీయుడు ఎన్టీఆర్ అని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఏపీ విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు.

ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్ ఎన్టీఆర్ ఘాట్ లో తల్లి భువనేశ్వరితో కలిసి మంత్రి నారా లోకేష్ నివాళులర్పించారు. ఎన్టీఆర్ అమర్ రహే, జోహార్ ఎన్టీఆర్ నినాదాలతో ఎన్టీఆర్ ఘాట్ మారుమోగింది. అనంతరం ఘాట్ వద్ద సర్వమత ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... ఎన్టీఆర్ ప్రపంచవ్యాప్తంగా తెలుగువారు తలెత్తుకు తిరిగేలా చేశారు. ఆనాడు తెలుగువారంటే మదరాసీలు అనే వారు. తెలుగుజాతి గర్వించే విధంగా మనగళాన్ని ఢిల్లీలో విన్పించారు. ఆయనను అన్యాయంగా బర్త్ రఫ్ చేస్తే తెలుగుజాతి యావత్తు ఏకతాటిపైకి వచ్చి పోరాడి తిరిగి ముఖ్యమంత్రిని చేశారు. ఎన్టీఆర్ భారతరత్న డిమాండ్ ఉంది, కేంద్రంతో మాట్లాడుతున్నాం, తప్పనిసరిగా ఇస్తారని ఆశిస్తున్నాం.

### ఏపీలో అభివృద్ధి గాడిన పడుతోంది

ఒక వ్యక్తితో ప్రారంభమైన తెలుగుదేశం పార్టీ... ఈనాడు కోటిమంది సభ్యులుగల కుటుంబంగా మారడం గర్వంగా ఉంది. ఏ ఆశయాలతో అన్న ఎన్టీఆర్ టీడీపీని స్థాపించారో ఆ ఆశయాల కోసం అందరం కలిసికట్టుగా కృషిచేస్తాం. తెలుగువారు ఎక్కడున్నా వారిని ఉన్నతస్థానంలో ఉండాలనే లక్ష్యంతో పనిచేస్తాం. మేం కొన్నిసార్లు పొరపాటు నిర్ణయాలు తీసుకున్నా కార్యకర్తలే మమ్మల్ని దారిలో పెడతారు. గత ఏడునెలలుగా చంద్రబాబు నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి తిరిగి గాడిలో పడింది, నిర్మాణాత్మకంగా, అర్థవంతంగా అభివృద్ధిని ముందుకు తీసుకెళతాం. అటు ఏపీ, ఇటు తెలంగాణ రాష్ట్రాలు తెలుగుజాతి కోసం కలిసికట్టుగా పనిచేయాలని కోరుకుంటున్నాం. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని ఉమ్మడి రాష్ట్రంలో అందరూ కలిసికట్టుగా పోరాడి సాధించుకున్నాం.

వాజ్ పేయి ప్రధానిగా ఉన్నపుడు నిర్వహణ కష్టంగా మారితే నాడు చంద్రబాబు, ఎర్రన్నాయుడు విశాఖ ఉక్కును కాపాడుకున్నారు. నేడు విశాఖ ఉక్కును కాపాడుకోవడానికి చంద్రబాబు, ప్రధాని నరేంద్ర మోడీ, నిర్మలా సీతారామన్, కుమారస్వామి ఉమ్మడిగా చర్చించి రివైవల్ ప్యాకేజి ప్రకటించారు. రాష్ట్రప్రభుత్వం పవర్, వాటర్ సబ్సిడీ ఇచ్చి విశాఖ ఉక్కును కాపాడుకునేందుకు అన్నివిధాలా సహాయ, సహకారాలను అందిస్తోంది. విశాఖ ఉక్కు ఏపీకి వ్యూహాత్మకమైన ఆస్తి, దానిని కాపాడుకునేందుకు అన్నివిధాలా ప్రయత్నించి ఏడునెలల్లో నిధులు సాధించుకున్నాం.

### తెలంగాణాలో పార్టీని పునర్నిర్మిస్తాం

ఎన్టీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక విశ్రమించకుండా పేదల కోసం రెండు రూపాయల బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టారు. పరిపాలనలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుడుతూ పటేల్, పట్వారీ వ్యవస్థను రద్దు, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు వంటి సంస్కరణలు తీసుకువచ్చారు. ఎన్టీఆర్ తీసుకువచ్చిన సంస్కరణలు కేవలం ఆకలి తీర్చడానికే కాదు, పక్కాగృహ నిర్మాణం, జనతా వస్త్రాల పథకాలను తెచ్చారు. వాటిని మేం ముందుకు తీసుకెళ్తున్నాం. ఇప్పుడు కాలం మారింది, మారిన అవసరాలను పరిగణనలోకి తీసుకొని కొత్త పథకాలను ఏపీలో అమలు చేస్తున్నాం. అన్ కండిషనల్ గా మేం ఎన్డీఎలో చేరాం. తెలుగుప్రజల సంక్షేమం కోసం ఎన్టీఆర్ స్ఫూర్తితో మేం అహర్నిశలు పనిచేస్తున్నాం. తెలంగాణా పార్టీలో పునర్నిర్మాణం చేయాల్సి ఉంది. స్వచ్ఛందంగా ప్రజలేవచ్చి 1.60 లక్షల మంది సభ్యత్వం తీసుకున్నారు. గతంలో తెలంగాణాలో అత్యధిక సభ్యత్వం ఉండేది. తెలుగుదేశం పార్టీపై తెలంగాణా ప్రజల్లో ప్రేమ, అభిమానాలు ఉన్నాయి. తెలంగాణాలో పార్టీ పునరుజ్జీవనానికి త్వరలోనే భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తాం. ఈ కార్యక్రమంలో తెలంగాణ టీడీపీ సీనియర్ నేతలు బక్కని నరసింహులు, అరవిందకుమార్ గౌడ్, టీటీడీ బోర్డు సభ్యులు నర్సిరెడ్డి, టీటీడీ బోర్డు సభ్యులు నర్సిరెడ్డి, మీడియా కన్వీనర్ ప్రకాష్‌రెడ్డి, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు పిన్నమనేని సాయిబాబా, వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల కిశోర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### ఘాట్ వద్ద నేతల రాజు, తీగల, మోత్కుపల్లి సందడి

కాగా ఎన్టీఆర్ ఘాట్ వద్ద ఎన్టీఆర్‌కు నివాళులర్పించేందుకు వచ్చిన వారితో సందడి వాతావరణం నెలకొంది. ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు తొలిసారి ఎన్టీఆర్ ఘాట్‌కు వచ్చారు. అక్కడ ఆయనను చూసిన పార్టీ అభిమానులు, రాజుతో సెల్ఫీలు దిగారు. అక్కడికి వచ్చిన లోకేష్‌తో రాజు కాసేపు ముచ్చటించారు.

ఇటీవల సీఎం చంద్రబాబునాయుడుతో భేటీ అయి, తాను త్వరలో టీడీపీలో చేరుతున్నట్లు ప్రకటించిన మాజీ మేయర్ తీగల కృష్ణారెడ్డి, టీడీపీలో సుదీర్ఘకాలం పనిచేసిన మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు ఎన్టీఆర్ ఘాట్‌లోని ఎన్టీఆర్ సమాధికి నివాళులర్పించారు.



జనం గుండె చప్పుడు

# మహానాడు

4

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 19, జనవరి 2025 ||

చిలకలూరిపేటలో విశ్వ విఖ్యాత నట సార్వభౌమ దివంగత నందమూరి తారకరామారావు 29వ వర్ధంతి సందర్భంగా "చిలకలూరిపేట కళాతోరణం" ఆధ్వర్యంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు శనివారం వైభవంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సినీ కళారంగ ప్రముఖులు, యూనివర్సల్ బిల్డర్స్ అధినేత హరిదాసు శ్రీనివాసరావు, సినీ దర్శకుడు శివాజీతో పాటు ప్రముఖ రంగస్థల నటులు, రచయిత, సీనియర్ జర్నలిస్ట్ పొగర్తి నాగేశ్వరరావు జ్యోతి ప్రజ్వలన చేసి, ప్రారంభించారు. చిలకలూరిపేట ప్రత్తిపాటి గార్డెన్స్ కళావేదికలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సంగీత విభావరితో పాటు కళాకారులకు సత్కారాలు జరిగాయి.





## ఎన్టీఆర్ ఆశయ సాధనాలే
# నేటి తరానికి స్ఫూర్తి

- ప్రజలే దేవుళ్ళు..సమాజమే దేవాలయం ఇదే మా నినాదం
- ఎన్టీఆర్‌కు ఘన నివాళులు అర్పించిన మంత్రి సుభాష్

**రామచంద్రపురం:** ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయం అనే నిదానంతో తెలుగుదేశం పార్టీను స్థాపించి రాష్ట్ర రాజకీయాల్లో పెను మార్పులు తీసుకొచ్చి, తెలుగువాడి కీర్తిని, గౌరవాన్ని ప్రపంచానికి సాటి చెప్పిన ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, విశ్వ విఖ్యాత నట సార్వభౌమ, పద్మశ్రీ నందమూరి తారక రామారావు ఆశయ సాధనలో నేటితరం ముందుకు సాగాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పిలుపునిచ్చారు.

స్వర్గీయ ఎన్టీఆర్ 29వ వర్ధంతిని పురస్కరించుకొని రామచంద్రపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కార్మిక శాఖా మంత్రి వాసంశెట్టి సుభాష్ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ పేదల పెన్నిధిగా, అందరి అన్నగా స్వర్గీయ ఎన్టీఆర్ తీసుకొచ్చిన సంస్కరణలు చిరస్మరణీయ మని అన్నారు. పేదలకు కిలో 2 రూపాయలకే బియ్యం, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించిన గొప్ప నేత ఎన్టీఆర్ అన్నారు. ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తూ సీఎం చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో జనరంజక పాలన అందిస్తున్నారని కొనియాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రూ.4 వేలు పింఛన్, మంచానికే పరిమితమైన దివ్యాంగులకు రూ.15 వేలు పింఛన్ ఇస్తూ వారిని దత్త పుత్రులుగా ప్రభుత్వం చూసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం, కూటమి నాయకులు, మహిళా నాయకులు,కార్యకర్తలు, యువకులు, ప్రజలు పాల్గొన్నారు.

### మానవత్వానికి ప్రతీక రక్తదానం

మానవత్వానికి సరికొత్త నిర్వచనం రక్తదానమని, రక్తదానం చేసి ప్రాణ దాతలు కావాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పిలుపు నిచ్చారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి 29 వ వర్ధంతి సందర్భంగా రామచంద్రపురం లయన్స్ క్లబ్ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని మంత్రి సుభాష్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్నదానం చేస్తే ఆకలి తీరుతుందని, రక్తదానం చేస్తే నిండు ప్రాణాలను కాపాడతామని అన్నారు. సేవాదక్షతకు మారుపేరుగా, పేదల పక్షపాతిగా స్వర్గీయ ఎన్టీఆర్ సేవలు, ఆశయాలు ఆదర్శంగా తీసుకుని పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.

## పవన్ కృషి ఫలితమే
# 'ఉక్కు'కు కేంద్రం ప్యాకేజీ

ఉత్తరాంధ్ర జనసేన ఆఫీసులో మిన్నంటిన సంబరాలు

మోదీ, చంద్రబాబు, పవన్ కల్యాణ్ చిత్రపటాలకు క్షీరాభిషేకం

**విశాఖ:** విశాఖ ఉక్కు పరిశ్రమ పరిరక్షణ దిశగా ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చేసిన కృషి ఫలితంగానే కేంద్రం నుంచి అంత భారీ ప్యాకేజీ వచ్చిందని ఉమ్మడి విశాఖ జిల్లాకు చెందిన జనసేన పార్టీ శాసన సభ్యుడు కొణతాల రామకృష్ణ, పంచకర్ల రమేష్ బాబు, సుందరపు విజయ్ కుమార్, వంశీ కృష్ణ శ్రీనివాస్ యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. నష్టాల్లో ఉన్న ఉక్కు



కర్మాగారం పునరుద్ధరణ దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందని స్పష్టం చేశారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం త్వరలోనే స్టీల్ ప్లాంట్ కి సొంత గనులు సాధిస్తుందని తెలిపారు.

విశాఖ ఉక్కుకు కేంద్రం భారీ ప్యాకేజీ ప్రకటించిన క్రమంలో విశాఖ నగరంలోని శనివారం ఉత్తరాంధ్ర జనసేన పార్టీ కార్యాలయంలో సంబరాలు నిర్వహించారు. పార్టీ శ్రేణులతో కలిసి బాణసంచా పేల్చి కూటమి ప్రభుత్వ విజయోత్సవ నినాదాలతో హోరెత్తించారు.

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేసి జేజేలు పలికారు. మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు.

కార్యక్రమంలో ఎంఎస్ఎంఈ కార్పొరేషన్ ఛైర్మన్ తమ్మిరెడ్డి శివశంకర్, పార్టీ పీఏసీ సభ్యుడు కోన తాతారావు, వివిధ నియోజకవర్గాల ఇంఛార్జులు, రాష్ట్ర, జిల్లా స్థాయి కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## పెళ్ళి ఇంట్లో
# మంత్రి బీసీ అనుచరుల వీరంగం!

పోలీసులకు బాధితుడు అబ్దుల్ ఫైజ్ ఫిర్యాదు

**బనగానపల్లె, మహానాడు:** పట్టణంలో ఓ పెళ్లి ఇంట్లో తెలుగుదేశం పార్టీ(టీడీపీ) మంత్రి బీసీ జనార్దన్ అనుచరులు శనివారం వీరంగం సృష్టించారు. పెళ్ళికి సంబంధించి, ఇంటిని డ్రోన్ షూట్ తో షూట్ చేస్తుండగా మంత్రి బీసీ ఇంటిని షూట్ చేస్తున్నారు అంటూ అనుచరులు దౌర్జన్యానికి దిగారు. అంతేకాకుండా ఆ ఇంటిలో దూరి డ్రోన్, కెమేరాలను ధ్వంసం చేశారు. తెల్లవారితే పెళ్లి ఉందని చెప్పినా వారు పట్టించుకోలేదు. దీంతో బాధితుడు అబ్దుల్ ఫైజ్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. విషయం తెలుసుకున్న బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. ఇదిలావుండగా, శుభకార్యం సమయంలో ఇలా ఇంటిపై దాడి చేయడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనతో టీడీపీకి చెడ్డ పేరు వస్తుందని వారు వ్యాఖ్యానించారు.

# త్వరలో హౌసింగ్ పాలసీ తీసుకొస్తాం

- మధ్య తరగతి ప్రజలకు గృహ నిర్మాణం
- మంత్రి పొంగులేటితో హిమాచల్ ప్రదేశ్ హౌసింగ్ శాఖ మంత్రి రాజేష్ ధర్మాని భేటి

**హైద్రాబాద్:** రాష్ట్రంలో కొత్తగా తెలంగాణ అఫర్డబుల్ హౌసింగ్ పాలసీని తీసుకురావడానికి చర్యలు తీసుకుంటున్నామని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు, రీజనల్ రింగ్ రోడ్డు మధ్యలో మధ్య తరగతి ప్రజానీకం కోసం కూకట్ పల్లి హౌసింగ్ బోర్డు తరహాలో ఇండ్ల నిర్మాణాలను చేపట్టబోతున్నామని, కనీసం వంద ఎకరాలలో ఈ టౌన్ షిప్ లను నిర్మించి మధ్య తరగతి ప్రజానీకానికి అందుబాటులోకి తేవాలన్నదే ఈ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.

శనివారం హైదరాబాద్‌లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాల యంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో హిమాచల్ ప్రదేశ్ రాష్ట్ర హౌసింగ్ , టెక్నికల్ ఎడ్యుకేషన్ మంత్రి ఎస్. హెచ్. రాజేష్ ధర్మాని సమావేశమయ్యారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం చేపడుతున్న గృహనిర్మాణ పథకాల గురించి మంత్రిని అడిగి తెలుసుకున్నారు.

గృహనిర్మాణానికి సంబంధించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వివరించారు. హౌసింగ్ నియమ నిబంధనల మేరకు, అందుబాటులో వున్న బోర్డు స్థలాలలో కొత్తగా గృహనిర్మాణానికి సంబంధించిన స్కీములను అమలు చేయాలని ఆలోచన చేస్తున్నాం. ప్రవేట్, ప్రభుత్వరంగ భాగస్వామ్యంతో అఫర్డబుల్ గృహ పథకాల అమలుకు చర్యలు తీసుకుంటున్నాం.



హౌసింగ్ బోర్డు కు సంబంధించిన భూముల పరిరక్షణకు ఒకవైపు చర్యలు తీసుకుంటూనే మరోవైపు వివిధ కోర్టులలో పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. రాష్ట్ర పునర్వ్యవస్తీకరణ చట్టం 2014 ననుసరించి ఆస్తుల మరియు అప్పులుపరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నాం.

తెలంగాణ రాష్ట్రంలో పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వడమే తమ ప్రభుత్వ ప్రధాన కర్తవ్యమని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా నిరుపేదలకు శాశ్వత గృహాలు నిర్మించాలన్న సంకల్పంతో వచ్చే నాలుగు సంవత్సరాలలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లను నిర్మించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు.

వచ్చే నాలుగు సంవత్సరాలలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లను నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇప్పటికే మొదటి దశలో లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ కొలిక్కి వచ్చింది. వీలైనంత త్వరలో ఇండ్ల నిర్మాణాలను చేపట్టబోతున్నాం. లబ్దిదారులే స్వయంగా ఇళ్లు నిర్మించుకునే సౌలభ్యం కల్పించాం. 400 చదరపు అడుగుల విస్తీర్ణం, వంటగది, టాయిలెట్ సౌకర్యం కలిగిఉంటాయి. ఒక్కో ఇంటి నిర్మాణానికి ప్రభుత్వమే రూ. 5 లక్షల ఆర్థిక సాయం అందిస్తుందని వివరించారు.

# తారకరామం ఆధునిక భగవద్గీత

- పరుచూరి గోపాలకృష్ణ

**హైదరాబాద్:** భగీరథ సంపాదకత్వంలో ఎన్.టి.ఆర్. కమిటీ వెలువరించిన తారకరామం గ్రంథం ఆధునిక భగవద్గీతని, ప్రతి తెలుగు వారి ఇంట్లో తప్పకుండా ఉండవలసిన అపురూప గ్రంథమని రచయిత పరుచూరి గోపాలకృష్ణ చెప్పారు.

ఎన్.టి. రామారావు వివిధ పత్రికలకు ఇచ్చిన ఇంటర్వ్యూలతో రూపొందించిన తారకరామం పుస్తక సమీక్ష సమాలోచన శనివారం నాడు ఫిలింనగర్ కల్చరల్ సెంటర్ లో జరిగింది. ఈ సందర్భంగా రచయితల సంఘం అధ్యక్షులు డా. పరుచూరి గోపాలకృష్ణ మాట్లాడుతూ అన్న ఎన్.టి. రామారావు స్వయంగా చెప్పిన ఇంటర్వ్యూలతో భగీరథ చేసిన మంచి ప్రయత్నమని అన్నగారి అభిప్రాయాలు, ఈ తరతానికే కాదు, భవిష్యత్ తరాలకు కూడా మార్గదర్శకంగా ఉంటాయని అందుకే తారకరామం ప్రతిఇంటిలో తప్పనిసరిగా ఉండవలసినటువంటి మహాగ్రంథమని చెప్పారు.

జొన్నవిత్తుల మాట్లాడుతూ ఎన్.టి. రామారావుగారు చాలా స్పష్టమైన అభిప్రాయాలతో ఉంటారని, నటుడిగాను, వ్యక్తిగానూ, జీవితంలో రాజీపడలేదని తారకరామం పుస్తకం ఎన్.టి.ఆర్. వ్యక్తిత్వాన్ని ప్రతిభింబిస్తుందని, సినిమా రంగంలో ఉన్నవారు, రావాలనుకునేవారు తప్పనిసరిగా చదవ వలసిన గ్రంథమని చెప్పారు.

రచయిత బీరం సుందరరావు మాట్లాడుతూ ఎన్.టి.ఆర్. మహనీయ కళాకారుడని, ఆయన పోషించిన పాత్రలను ప్రపంచంలో మరే ఇతర కళాకారులూ తరించి మెప్పించలేరని చెప్పారు. తారకరామం అన్నగారి అంతరంగాన్ని ప్రతిభింబించే అరుదైన అపురూప గ్రంథమన్నారు.

నటుడు, దర్శకుడు కాశీ విశ్వనాథ్ మాట్లాడుతూ అన్నగారి ఇంటర్వ్యూలను తారకరామం రూపంలో తీసుకురావటం నిజంగా చాలా మంచి ప్రయత్నమని, ఇది భావితరాలకు పరిశోధనకు



ఉపయోగపడుతుందని చెప్పారు. ఈ సందర్భంగా రచయిత భగీరథను కమిటీ చైర్మన్ టి.డి.జనార్థన్‌ను ఆయన అభినందించారు.

రచయిత బిక్కి కృష్ణ మాట్లాడుతూ తారకరామం పరిశోధనాత్మక గ్రంథమని, రచయిత ఈ విషయంలో భగీరథ ప్రయత్నమే చేశాడని చెప్పారు. తారకరామంకు జ్ఞాన్ పీఠ్ అవార్డు ఇవ్వటానికి అన్ని రకాల అర్హతలు ఉన్నాయని ఆయన చెప్పారు.

కమిటీ చైర్మన్ టి.డి.జనార్థన్ మాట్లాడుతూ అన్నగారి అంతరంగాన్ని తెలిపే ఇంటర్వ్యూలతో మేము వెలువరించిన తారకరామంపై వస్తున స్పందన చూసి ఎంతో సంతృప్తి కలిగిందని, తారకరామం ఆలోచన, శ్రమ అంతా భగీరథ గారిదేనని అన్నారు.

రచయిత భగీరథ మాట్లాడుతూ తారకరామం పుస్తకంపై వస్తున్న స్పందన చూసిన తర్వాత తాము పడ్డ శ్రమంతా మరచి పోయామని అన్నగారిని భవిష్యత్ తరాలకు చూపించాలనే సంకల్పంతోనే తారకరామంను వెలువరించామని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో దర్శకుడు వీర శంకర్, ఆర్టిస్ట్ దాకోజు శివప్రసాద్ కూడా మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ సభను నిర్వహించారు. ఎన్.టి.ఆర్. కమిటీ సభ్యుడు దొప్పలపూడి రామ మోహన రావు వందన సమర్పణ చేశారు.



# రైతులకు నాణ్యమైన 9 గంటల ఉచిత విద్యుత్

- వ్యవసాయ మోటార్లకు స్మార్ట్ మీటర్లు ఉండవ్
- ఉచిత విద్యుత్ పై సాక్షి అసత్య ప్రచారం
- పథకాలకు... కార్యకర్తలే ప్రచారకులు
- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

**అద్దంకి:** రైతులకు నాణ్యమైన 9 గంటల ఉచిత విద్యుత్ అందించే విషయంలో ఎటువంటి రాజీ పడే ప్రసక్తే లేదని మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. బాపట్ల జిల్లా అద్దంకి మండలంలో ఎన్టీఆర్ 29వ వర్ధంతి కార్యక్రమం సందర్భంగా శనివారం ఆయన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అద్దంకి మండలం శింగరకొండ పాలెంలో ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లు అర్పించారు.

అనంతరం ఎన్టీఆర్ సుజల రక్షిత శుద్ధి కేంద్రంతో పాటు ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించిన సీసీ రోడ్లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వినతులు స్వీకరించి వాటిని త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం మంత్రి గొట్టిపాటి మాట్లాడతూ... రైతులకు ఉచిత విద్యుత్ అందిస్తామని, దానితో పాటు వ్యవసాయ మోటార్లకు ఎటువంటి స్మార్ట్ మీటర్లనూ బిగించమని స్పష్టం చేశారు.

ఉచిత విద్యుత్ విషయంలో సాక్షి దిన పత్రిక అసత్య ప్రచారాలు చేస్తుందని మండిపడ్డారు. గత ఆరు నెలలుగా ఎన్నో సంక్షేమ పథకాలను అమలులోకి తీసుకు వచ్చినా... సాక్షి పత్రికను అడ్డం పెట్టుకుని... వైసీపీ నేతలు దుష్ప్రచారాలు చేయడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. 9 గంటల విద్యుత్ సరఫరాలో ఎవైనా సాంకేతిక సమస్యలు ఎదురైతే... వెంటనే పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

### మనమే ప్రజల్లోకి తీసుకెళ్లాలి...

ముఖ్యమంత్రి చంద్రబాబు నేత్రుత్వంలోని కూటమి ప్రభుత్వం గత ఆరు నెలల్లో ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజలకు అందించిందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఎంతో సేవ చేస్తున్నా.. వైసీపీ నేతలు సాక్షి మీడియాను, సోషల్ మీడియాను అడ్డం పెట్టుకుని దుష్ప్రచారాలకు తెగబడుతున్నారని తెలిపారు. ఉచిత విద్యుత్ తో పాటు సంక్షేమ పథకాల అమలు విషయంలో ప్రజలను తప్పు దోవ పట్టించే విధంగా సాక్షిలో కథనాలు ప్రచురితం చేస్తున్నారని మంత్రి విమర్శించారు. గత జగన్ విధ్వంస పాలనకూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని నేటి కూటమి ప్రభుత్వ సంక్షేమ పాలనకూ తేడాను ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచి కార్యక్రమాలను కోటికిపైగా సభ్యత్వ బలం ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యకర్తలే ప్రజల్లోకి తీసుకెళ్లాలని మంత్రి గొట్టిపాటి పిలుపు నిచ్చారు. అదే విధంగా అసత్య వార్తలను ప్రచురించి ప్రజలను తప్పు దోవ పట్టించే వారిపై చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో పలువురు పార్టీ నేతలు, వివిధ శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# 'స్వచ్ఛ ఆంధ్రా'యే కూటమి ప్రభుత్వ లక్ష్యం

- సాలూరులో 'స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర'
- చీపురుతో రహదారులు శుభ్రపరిచిన మంత్రి గుమ్మిడి సంధ్యా రాణి

**పార్వతీపురం:** స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమానికి పార్వతీపురం మన్యం జిల్లాలో రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యా రాణి శనివారం శ్రీకారం చుట్టారు. ప్రతి మూడో శనివారం "స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమాన్ని నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపు మేరకు శనివారం సాలూరు మున్సిపాలిటీలో మంత్రి కార్యక్రమాన్ని ప్రారంభించారు. చేత చీపురు పట్టారు. రహదారులను శుభ్రం చేశారు. స్ఫూర్తి పొందిన ప్రజలు ఈ ఉద్యమంలో పాల్గొని చీపుర్లు పట్టి శుభ్రత కార్యక్రమానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. రహదారి పక్కనే ఉన్న బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో కలుపు మొక్కలు బాగా పెరిగి ఉండటంతో కొడవలి పట్టి వాటిని తొలగించారు.

ఈ సందర్భంగా మంత్రి సంధ్యారాణి మాట్లాడుతూ దేశంలోనే అత్యంత పరిశుభ్ర రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో నెలలో మూడో శనివారం "స్వచ్ఛత" కోసం అంకితం కావాలని చంద్రబాబు పిలుపు ఇచ్చారని చెప్పారు. పర్యావరణ పరిరక్షణ అంశంలో సామాజిక భాగస్వామ్యం (కమ్యూనిటీ ఎంగేజ్ మెంట్) ను ప్రోత్సహించడం, పరిశుభ్రమైన వాతావరణం ద్వారా ప్రజారోగ్య పరిరక్షణ, పర్యావరణంపై కాలుష్య ప్రభావాన్ని తగ్గించడం, పర్యాటకులు, యాత్రికులు, పెట్టుబడిదారులను మరింత ఆహ్వానించే విధంగా ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించడం, ఆర్థిక ప్రయోజనాలను మెరుగుపర్చడం, పిల్లలు, భవిష్యత్ తరాల వారికి పర్యావరణ పరిశుభ్రతపై అవగాహన కల్పించడం అనే లక్ష్యాలతో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె వివరించారు.

మార్గదర్శకాలకు అనుగుణంగా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ప్రజాప్రతినిధులు, అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున భాగస్వామ్యం కావాలని ఆమె కోరారు. కార్యక్రమంపై ప్రజల్లో పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని ఆమె అన్నారు. స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా పల్లెలు, పట్టణాలలో ఎక్కడా అపారిశుధ్యం ఉండకుండా మంచి ఆరోగ్యవంతమైన పరిసరాలు ఏర్పాటు చేసుకోవడం మన బాధ్యత అన్నారు.

చెత్త కుప్పల తొలగింపు, మంచినీటి వసతుల క్లోరినేషన్, మురుగు కాలువలు శుభ్రం చేయడం, చెరువుల వద్ద చెత్త లేకుండా చూడటం, సామాజిక మరుగుదొడ్లను గుర్తించడం - ఉపయోగంలోకి తీసుకురావడం, ఇంటింటా తడిచెత్త - పొడిచెత్త ప్రక్రియ కొనసాగించడం, కార్యాలయాలు పరిశుభ్రంగా ఉంచడం వంటి అంశాలను చేపట్టాలని ఆమె పేర్కొన్నారు. అన్ని గ్రామ పంచాయతీలు బహిరంగ మలవిసర్జన రహిత పంచాయతీలుగా మారాలని ఆమె విజ్ఞప్తి చేశారు.



ప్రతి నెల ఒక థీమ్‌తో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందని ఆమె వెల్లడించారు. జనవరి మాసంలో "న్యూ ఇయర్ - క్లీన్ స్టార్" థీమ్ తోను కార్యక్రమాన్ని చేపట్టినట్లు మంత్రి తెలిపారు. తొలుత ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా బోసు బొమ్మ కూడలి వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జేసీ ఎస్ఎస్ శోబిక, పార్వతీపురం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి, పార్వతీపురం సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి తమర్భ కొండలరావు, జిల్లా వ్యవసాయ అధికారి కె. రాబర్ట్ పాల్, మున్సిపల్ కమిషనర్ సి హెచ్ సత్యనారాయణ, తహసీల్దార్ ఎన్ వి రమణ, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీక ఎన్టీఆర్ - ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**గుంటూరు, మహానాడు:** తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీక ఎన్టీఆర్ అని, ఆయన దివంగతులై 29 ఏళ్లు అయినా కూడా వాడవాడలా ఆయనను అంతా స్మరించుకుంటున్నారని పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. శనివారం నియోజకవర్గంలో పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాలు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో పెద్దయెత్తున నిర్వహించారు. భారీగా అన్నదాన కార్యక్రమాలు, సేవాకార్యక్రమాలు, విగ్రహా ఆవిష్కరణలు జరిగాయి. ఆయా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొని, మాట్లాడారు. ఎమ్మెల్యే తొలుత తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ చిత్రపటానికి పార్టీ నేతలతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



జనం గుండె చప్పుడు

# మహానాడు

5

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 19, జనవరి 2025


## ఎన్టీఆర్ జీవితం ఒక చరిత్ర

- తూర్పులో 17,18 డివిజన్లల్లో ఎన్టీఆర్ విగ్రహాలను ఆవిష్కరించిన ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామమోహన్

విజయవాడ:తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు జీవితం ఒక చరిత్ర అని విజయవాడ పార్లమెంట్ సభ్యుడు కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామమోహన్ కొనియాడారు. తూర్పు నియోజకవర్గ పరిధిలోని 17, 18 డివిజన్లలో కొప్పుల శ్రీనివాస్ బ్రదర్స్ ఏర్పాటు చేసిన నందమూరి తారక రామారావు విగ్రహాల ఆవిష్కరణను ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామమోహన్ హాజరై ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యుడు కేశినేని శివనాథ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు చెందిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని తెలిపారు. పేదలకు అమలు చేస్తున్న ఏ సంక్షేమ పథకం చూసినా తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హాయంలోనే ప్రవేశపెట్టారని గుర్తుచేశారు. చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించిన పార్టీ తెలుగుదేశం పార్టీయే నన్నారు. అన్న క్యాంటీన్ల ద్వారా పేద ప్రజల ఆకలిని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తీరుస్తున్నారని చెప్పారు

ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసిన మహానీయుడు ఎన్టీఆర్ అన్నారు. రెండు రూపాయాలకు కిలో బియ్యం, ఆస్తిలో మహిళలకు హక్కు, బీసీలకు చట్టసభల్లో ప్రాతి నిధ్యం కల్పించారని చెప్పారు. రూ.35లతో ఎన్టీఆర్ ప్రారంభించిన ఫించను పథకాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రూ.4 వేలకు పెంచి అందచేస్తున్నారని చెప్పారు. సినిమా రంగంలో ఎన్టీఆర్ రారాజుగా వెలుగొందారని, ఏ పాత్రలో అయినా ఎన్టీఆర్ అందరి



మన్ననలు పొందారని అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అమలు చేస్తారని చెప్పారు. డివిజన్‌లో సబ్‌వే పనులను త్వరలో ప్రారంభిస్తామని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు.

పార్టీ నాయకుడు వేముల దుర్గారావు, రాయి రంగమ్మ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల సంక్షేమం ఒక్క తెలుగుదేశం ప్రభుత్వం వల్లనే సాధ్యమని చెప్పారు. అన్న నందమూరి తారక రామారావు విగ్రహాలను డివిజన్‌లో ఏర్పాటు చేసుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమములో బొప్పన భవకుమార్, చెన్నుపాటి ఉషారాణి, కొప్పుల శ్రీనివాస్ చౌదరి, మొకర ఆదిబాబు, గోగుల రమేష్, పోలిపల్లి ముని, మైలమూరి పీరుబాబు, బలగాని శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రత ఎక్కడ ఉంటే అక్కడే ఆరోగ్యం

- దేవిడ్‌పేటలో భారీ మానవహారం.. చీపురు పట్టి చెత్తను తొలగించిన ఎంపీ వేమిరెడ్డి
- స్థానిక మహిళలతో కలిసి ర్యాలీలో పాల్గొన్న ఎంపీ

ఇందుకూరుపేట: వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత కూడా చాలా ముఖ్యమని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ సందర్భంగా ఇందుకూరుపేట మండలం దేవిస్‌పేటలో అధికారులు, నాయకులు, కార్యకర్తలు




నిర్వహించిన భారీ ర్యాలీలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ముందుగా స్థానికంగా ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన ఎంపీ వేమిరెడ్డి.. ప్రజలతో కలిసి స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ ర్యాలీలో పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం భారీ మానవ హారంగా ఏర్పడి పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి నెల మూడవ శనివారాన్ని రాష్ట ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ రోజుగా ప్రకటించిందన్నారు. స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగస్వాములు అయి ప్రతి ఒక్కరు పరిశుభ్రత కోసం పాటుపడాల్సిన అవసరం ఉందన్నారు. దైనందిన జీవితంలో స్వచ్ఛతను ఒక అలవాటుగా మార్చుకోవాలని ఎంపి ప్రభాకర్ రెడ్డి సూచించారు.

గ్రామస్థులు బహిరంగ బహిర్భూమికి వెళ్లకుండా మరుగుదొడ్లను ఉపయోగించుకోవాలన్నారు. మరుగుదొడ్లు లేనివారికి అధికారులు త్వరితగతిన చర్యలు చేపట్టి నిర్మించుకునేలా చూడాలన్నారు. అనంతరం పాగావారిపాలెం గిరిజన కాలనీలో నిర్వహించిన ఎన్‌టీఆర్ వర్ధంతి కార్యక్రమంలో ఎంపీ వేమిరెడ్డి పాల్గొని ఎన్‌టీఆర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ ముఖ్య నాయకులు వీరేంద్ర నాయుడు, దువ్వూరు కల్యాణ్ రెడ్డి, కేతంరెడ్డి వినోద్‌రెడ్డి, కోడూరు కమలాకర్‌రెడ్డి, బెజవాడ వంశీ రెడ్డి, గుడి హరిరెడ్డి, ఇతర ముఖ్య నాయకులు, భారీ స్థాయిలో మహిళలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## పేదవాడికి అన్నం పెట్టిన మహనీయుడు ఎన్టీఆర్

- టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఘన నివాళులర్పించిన మంత్రులు, నాయకులు, కార్యకర్తలు
- రక్తదానం చేసిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు

మంగళగిరి: తెలుగుదేశం పార్టీ(టీడీపీ) వ్యవస్థాపక అధ్యక్షుడు, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, మాజీ ముఖ్యమంత్రి, పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారకరామారావు 29వ వర్ధంతి వేడుకలను ఇక్కడి టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి మంత్రులు, పార్టీ నాయకులు, కార్య కర్తలు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరాన్ని



ఏర్పాటు చేసి మంత్రులు, నాయకులు, కార్యకర్తలు రక్తదానం చేశారు.

ఈ సందర్భంగా టీడీపీ నేతలు మాట్లాడుతూ... "సమాజమే దేవాలయం-ప్రజలే దేవుళ్లు అని నమ్మి అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించిన వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. సంక్షేమం అనే పదం పుట్టింది ఎన్టీఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాతేనని తెలిపారు. రూ.2కే కిలోబియ్యం ఇచ్చి పేదవాడి ఆకలి తీర్చిన గొప్ప వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. ఇళ్లు లేని పేదవారికి పక్కా ఇళ్లు, పేద రైతులకు ఉచిత కరెంటు అందించిన ఘనత ఎన్టీఆర్ దే అన్నారు.

వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. ప్రపంచంలో ఏ మూలాన ఉన్న తెలుగువారికైనా 'అన్న' అనే పదం వినబడితే చాలు నందమూరి తారక రామారావు స్ఫురణకు వస్తారని. పేదవాడికి పట్టెడు అన్నం పెట్టిన మహనీయుడు ఎన్టీఆర్ అన్నారు. సామాన్యుడుకి సగం ధరకే జనతా వస్త్రాలు కట్టబెట్టిన అసమాన్యుడు.




అట్టడుగు వర్గాలవారికి పక్కా ఇళ్ళు కట్టించిన ప్రజా నాయకుడు. పేదవాడికి కూడు, గూడు, గుడ్డ.. నినాదంతో దేశానికి సంక్షేమ పథకాల మార్గదర్శనం చేసిన దార్శనీకుడు. తెలుగు సినీరంగంలో అగ్రశ్రేణి నటుడుగా.. దర్శకునిగా.. నిర్మాతగా ప్రజా హృదయాలను గెలుచుకున్న ఎన్టీఆర్ రాజకీయాలలోను రాజీలేని తనదైన ముద్ర వేశారని కొనియాడారు. భౌతికంగా మనకు దూరమైనా.. తెలుగుజాతి గుండెల్లో చిరంజీవిగా కొలువయ్యారని అన్నారు.

ఈ కార్యక్రమంలో హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత, పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య, ఎమ్మెల్సీలు అశోక్ బాబు, దువ్వారపు రామారావు, వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాసులురెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఎఎస్ రామకృష్ణ, మాజీ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి, మాజీ ఎమ్మెల్సీ రుద్రరాజు, బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ బుచ్చిరాంప్రసాద్, టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి జ్యోత్స్న, ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ డూండీ రాకేష్, బ్రహ్మం చౌదరి, టీడీపీ నాయకులు మన్నవ సుబ్బారావు, మహిళ నాయకురాలు వందనాదేవి, టీడీపీ సీనియర్ నాయకులు ఏవి రమణ, హసన్ బాష, రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్.పి.సాహెబ్, మీడియా కో ఆర్డినేటర్ దారపనేని నరేంద్ర తదితరులు పాల్గొని ఘన నివాళ్లు అర్పించారు.

## ఇది ముమ్మాటికి ప్రభుత్వం చేసిన హత్యనే

- బ్యాంకులోనే అప్పుల బాధ తాళలేక ఆత్మహత్య చేసుకున్న రైతన్న ఆత్మహత్యకు ప్రభుత్వానిదే బాధ్యత
- పంట ఉత్పత్తుల్లో అగ్రగామిగా ఉన్న తెలంగాణ ఈరోజు ఆత్మహత్యల్లో అగ్రస్థానంలో నిలుస్తున్నది
- పెరుగుతున్న రైతు ఆత్మహత్యలకి కాంగ్రెస్ రైతులకు చేసిన మోసమే కారణం
- ఆత్మహత్యలు వద్దంటూ తెలంగాణ రైతన్నలకు బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విజ్ఞప్తి



హైదరాబాద్: కాంగ్రెస్ సర్కారు రుణమాఫీ చేయకపోవడంతో ఆదిలాబాద్ జిల్లా బేల మండలం సైదుపూర్‌కు చెందిన జాదవ్ దేవరావ్ అనే రైతు ఆత్మహత్య చేసుకోవడం అత్యంత బాధాకరం అని బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. తన పేరిట రుణం ఉన్న బ్యాంకులోనే పురుగుల మందు తాగి ఆ రైతు బలన్మరణానికి పాల్పడ్డాడంటే, ఆ రుణభారం అతన్ని ఎంత మానసిక వేదనకు గురిచేసిందో అర్థమవుతోంది. ఆ అన్నదాత నిండు జీవితం బలికావడానికి రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ పేరిట చేసిన మహామోసంతోపాటు రైతు వ్యతిరేక విధానాలే ప్రధాన కారణమన్నారు. పదేళ్లపాటు రాజుగా బతికిన రైతన్న ఈరోజు ఇందిరమ్మ రాజ్యంలో అవస్థల పాలైతూ, ఆరిగోశ పడుతున్నా, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం అన్నదాతలను పట్టించుకోవడం లేదన్నారు. అప్పులు తీరక అన్నదాతలు బలవన్మరణాలకు పాల్పడుతున్నా కనికరం లేని కాంగ్రెస్ సర్కారులో ఏమాత్రం చలనం లేదు.

అధికారంలోకి రాగానే రైతులందరికీ 2 లక్షల రుణమాఫీ చేస్తానని ముఖ్యమంత్రి మాట తప్పడం, రైతు భరోసా ఎత్తకొట్టడం వల్లే దేవరావ్ అనే రైతు అన్యాయంగా బలయ్యారన్నారు.

ఇది ఆత్మహత్య కానే కాదు... ముమ్మాటికీ రేవంత్ సర్కారు చేసిన హత్యగానే తెలంగాణ రైతాంగం భావిస్తుందన్నారు. దేవరావ్ మరణానికి కారణమైన ఈ ప్రభుత్వంపై హత్యానేరం కింద కేసు నమోదు చేయాలన్నారు. రైతు కుటుంబానికి కనీసం 20 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించి, ఆ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

ఇప్పటికైనా రుణమాఫీ కాక దిక్కుతోచని స్థితిలో ఉన్న లక్షలాది మంది రైతుల అప్పులను వెంటనే మాఫీ చేసి, ప్రభుత్వం వారిని రుణవిముక్తులను చేయాలని, ఇలాంటి దురదృష్టకర సంఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అన్నారు. పదేళ్లపాటు తెలంగాణలో గుండెలపై చేయి వేసుకుని హాయిగా బతికిన రైతుల జీవితాల్లో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పూర్తిగా అధికారం అలుముకుందన్న కేటీఆర్, ఒకప్పుడు సాగులో, పంట దిగుబడిలో నెంబర్ వన్‌గా ఉన్న తెలంగాణ, ఇప్పుడు అన్నదాతల ఆత్మహత్యల్లో దేశంలోనే నంబర్ వన్‌గా ఉండటం కాంగ్రెస్ సర్కారు చేతకానితనానికి నిలువెత్తు నిదర్శనమన్నారు

అన్నదాతలారా, దయచేసి ఆత్మహత్యలు చేసుకోవద్దు అంటూ కేటీఆర్ రైతన్నలకు విజ్ఞప్తి చేశారు. నమ్మించి మోసం చేసిన ఈ నయవంచక కాంగ్రెస్ సర్కారును నిలదీద్దాం, హామీలు అమలయ్యే దాకా కొట్లాడి ముఖ్యమంత్రి మెడలు వంచుదాం తప్ప మీ ఆత్మహత్యలు సమస్యకు పరిష్కారం కాదన్నారు.

## ఉగాది నుంచి గద్దర్ అవార్డుల పంపిణీ

- సినిమా నిర్మాణంలో హైదరాబాదును ప్రపంచ గమ్యస్థానంగా మారుస్తాం
- గద్దర్ సినిమా అవార్డుల కమిటీ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

హైదరాబాద్: ఈ ఏడాది ఉగాది నుంచి గద్దర్ తెలంగాణ చలనచిత్ర అవార్డులను అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించింది, అందుకు తగిన విధంగా కమిటీ సభ్యులు, అధికారులు వేగంగా ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో జరిగిన గద్దర్ అవార్డుల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు.

తెలుగు భాషలో నిర్మించిన ఉత్తమ చిత్రాలను గుర్తించి, ప్రశంసిస్తూ అవార్డులు అందజేయనున్నట్టు తెలిపారు. జాతీయ సమైక్యత, ఐక్యతను పెంపొందించే సాంస్కృతిక, విద్యా, సామాజిక ఔచిత్యం కలిగిన అత్యున్నత సాంకేతిక నైపుణ్యం, మానవతా విలువలతో కూడిన చిత్రాల నిర్మాణాన్ని ప్రోత్సహించాలనే లక్ష్యంతో అవార్డులు అందజేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

అవార్డుల కోసం లోగోతో సహా విధివిధానాలు, నియమ, నిబంధ నలపై కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ అవార్డుల కార్యక్రమాన్ని



ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. అవార్డుల పంపిణీ కార్యక్రమాన్ని జాతీయస్థాయి కార్యక్రమాల తరహాలో నిర్వహించాలని డిప్యూటీ సీఎం సూచించారు. కల్చరల్ ఐకాన్ గద్దర్ ప్రతిదీ పెంచేలా అవార్డుల లోగోలు రూపొందించాలని డిప్యూటీ సీఎం తెలిపారు. సినిమా నిర్మాణంలో హైదరాబాద్‌ను ప్రపంచ గమ్యస్థానంగా మార్చేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. గత పది సంవత్సరాలపాటు రాష్ట్రాన్ని పరిపాలించిన వారు చిత్ర పరిశ్రమను నిర్లక్ష్యం చేశారు, అవార్డుల పంపిణీ జరగలేదని తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో



చిత్ర పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో సినిమాల నిర్మాణాన్ని ప్రోత్సహించే అవార్డులను ప్రతి ఏటా అందజేయాలని నిర్ణయించి గద్దర్ తెలంగాణ సినిమా అవార్డులు ఈ ఉగాది నుంచి ప్రతి సంవత్సరం ఇవన్నట్టు తెలిపారు. ఫీచర్ ఫిల్మ్‌లు, బాలల చిత్రాలు, తెలుగు సినిమాపై పుస్తకాలు వంటి వివిధ విభాగాల కింద అవార్డులు ఇవ్వాలని సమావేశంలో నిర్ణయించారు. అవార్డులలో నగదు పురస్కారంతో పాటు ప్రశంసా పత్రం కూడా అందచేస్తారు. గద్దర్ అవార్డుకు సంబంధించి లోగోను కూడా రూపొందించాలని సమావేశంలో నిర్ణయించారు.

ఈ సమావేశంలో టీఎఫ్‌డీసీ చైర్మన్ దిల్‌రాజు, ఎండీ డాక్టర్ హరీశ్, ఈడీ కిషోర్‌బాబు, కమిటీ చైర్మన్ బీ నర్సింగ్‌రావు, కమిటీ సభ్యులు జయసుధ, తమ్మారెడ్డి భరద్వాజ్, హరీశ్ శంకర్, వందేమాతరం శ్రీనివాస్, గుమ్మడి వెన్నెల, అల్లాణి శ్రీధర్, వేణు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణాలు, గ్రామాల పరిశుభ్రతే స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యం

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్

కాటూరు (ఉయ్యూరు): స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమం ద్వారా పట్టణాలు, గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ అన్నారు.

శనివారం ఆయన ఉయ్యూరు మండలం కాటూరు గ్రామంలో స్థానిక శాసనసభ్యులు బోడె ప్రసాద్, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి





స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా గ్రామంలో రహదారులను, డ్రైనేజ్, పరిసరాలను పరిశుభ్రం చేసి గ్రామస్తులకు స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమ ప్రాముఖ్యతను, పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. గ్రామ సచివాలయం వద్ద మొక్కలు నాటారు. తడి పొడి చెత్తను వేరు చేసే డస్ట్ బిన్ లను గ్రామస్తులకు పంపిణీ చేశారు.

అనంతరం నేను, నా పరిసరాల పరిశుభ్రత కొరకు ప్రతి రోజు కొంత సమయం కేటాయిస్తానని, నా వంతు కృషిగా స్వచ్ఛత కార్యక్రమాల కోసం శ్రమదానం చేసి పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ సాధించే సంకల్పానికి కట్టుబడి ఉంటానని, ఈ రోజు పరిశుభ్రత గురించి నేను వేసే ఈ ముందడుగు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని శుభ్రపరచడంలో సహాయం చేస్తుందని నమ్ముతూ... ఈరోజు నుండి నా తోటి వారికి కూడా స్వచ్ఛతపై అవగాహన కల్పించడానికి ప్రయత్నిస్తానని మన ఆంధ్రప్రదేశ్ ను స్వచ్ఛఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దేటట్లు నా వంతు కృషి చేస్తానని సిఎస్ అధికారులు, గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించారు.

అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ పట్టణాలు, గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంతో ప్రజలకు పిలుపునిచ్చారన్నారు. ఇది ఒకరోజు కార్యక్రమం కాదని నిరంతర ప్రక్రియ అని చెబుతూ, ప్రతి నెలలో మూడో శనివారం నాడు ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలందరూ భాగస్వామ్యం అయ్యి



వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాల వద్ద అధికారులు, సిబ్బంది పరిసరాలను శుభ్రం చేసుకుని ఆదర్శంగా ఉంటూ ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. ప్రజలందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొని స్వచ్ఛ్ ఆంధ్ర లక్ష్యానికి కృషి చేయాలన్నారు.

అలాగే చెత్త నుండి సంపద సృష్టిలో భాగంగా ప్లాస్టిక్ వ్యర్థాలను రీసైక్లింగ్ చేపట్టడంతో పాటు వ్యర్థాల నిర్వహణ సక్రమంగా చేపట్టడానికి పది రకాల కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు.

జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. గ్రామస్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు పరిసరాల పరిశుభ్రత చేపట్టేలా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.

పెనమలూరు శాసనసభ్యులు బోడె ప్రసాద్ మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలన్నారు. కలుషితంకాని పర్యావరణాన్ని భవిష్యత్తు తరాల వారికి అందించినప్పుడే నిజమైన సంపదని పేర్కొన్నారు. తడి పొడి చెత్త నిర్వహణకు స్వచ్ఛ ఆంధ్ర మిషన్ కార్యక్రమం ద్వారా అవసరమైన సామాగ్రిని అందిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో కన్నమనాయుడు, డిపిఓ జె అరుణ, డ్వామా పీడీ కేవీ శివప్రసాద్, ఎంపీడీవో శేషగిరిరావు, తహసిల్దార్ సురేష్ కుమార్, గ్రామ సర్పంచ్ కొడాలి ఆశాజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 19, జనవరి 2025 ||




## 'తెలుగు' అభివృద్ధికి కృషి చేసిన ఎన్టీఆర్

- ఎమ్మెల్యే అరవింద బాబు

నరసరావుపేట, మహానాడు: ఇక్కడి తెలుగుదేశం కార్యాలయంలో నరసరావుపేట శ్యాసన సభ్యుడు డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఆధ్వర్యంలో పార్టీ వ్యవస్థాపకుడు అన్న నందమూరి తారకరామారావు 29వ వర్ధంతి కార్యక్రమన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహనికి, కోడెల శివప్రసాద్ రావు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన బ్లడ్ డొనేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అరవింద బాబు మాట్లాడుతూ ఎన్టీఆర్ నిరుపేదలకు ఆహార భద్రత పక్కా ఆవాసం కల్పించడమే లక్ష్యంగా ఎన్నో సంక్షేమ పథకాలను అమలుచేసి పేదల గుండెల్లో స్థిరనివాసం ఏర్పరచుకున్నారని తెలిపారు. ఎన్టీఆర్ తెలుగు భాషకు ఎనలేని సేవలందించారన్నారు. కార్యక్రమంలో టీడీపీ, జనసేన,



బీజేపీ కూటమి నేతలు పాల్గొని ఎన్టీఆర్‌కు నివాళులర్పించారు. రక్తదాతలకు సర్టిఫికేట్లు పంపిణీ చేశారు.



ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళి అర్పిస్తున్న విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య



## 'స్వచ్ఛత' జీవన విధానం కావాలి

- మంత్రి పార్థసారథి

నూజివీడు, మహానాడు: పరిశుభ్రత అనేది జీవితంలో భాగం కావాలని రాష్ట్ర గృహనిర్మాణ శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పిలుపునిచ్చారు. నూజివీడు పట్టణంలో శనివారం నిర్వహించిన స్వచ్ఛఆంధ్ర-స్వచ్ఛదివాస్ లో మంత్రి పాల్గొని, మాట్లాడారు. తొలుత రాజీవ్ సర్కిల్లో స్వచ్ఛ భారత్ లో పాల్గొని, రహదారులను, మురుగు కాలువ గట్లను శుభ్రపర్చారు. మంత్రి మాట్లాడుతూ స్వచ్ఛత శుభ్రత ప్రజల జీవన విధానం కావాలని, రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రగా, స్వచ్ఛ ఆంధ్రాగా తీర్చిదిద్దుకుందామని దీనిపై అందరిలో చైతన్యం రావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమానికి అందరి సహకారం, ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతోపాటు రోడ్లపై, ముఖ్యకూడళ్లలో చెత్తవేయకుండా నియంత్రించడంలోకూడా ప్రజల భాగస్వామ్యం ఎంతైనా అవసరమన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు , మున్సిపల్ కమిషనర్ రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సిఎచ్, దుర్గాప్రసాద్. స్థానిక నాయకులు పి,నాగరాజు శానిటరీ ఇన్స్పెక్టర్లు, పారిశుధ్యకార్మికులు, పలువురు అధికారులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.



## టీడీపీలో సేవకులు కావడం గర్వకారణం

- ఎంపీ వేమిరెడ్డి, వక్ఫ్‌బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్

నెల్లూరు, మహానాడు: నగరంలోని జిల్లా తెలుగుదేశం పార్టీ(టీడీపీ) కార్యాలయంలో ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ ఆధ్వర్యంలో పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ సహకారంతో దివంగత నందమూరి తారకరామారావు 29వ వర్ధంతి జరిగింది. రామారావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం రక్తదాన శిబిరాన్ని వారు ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా ఎన్టీఆర్ అనే మూడు అక్షరాలు తెలుగుజాతికి గర్వకారణం. ఎన్టీఆర్ ప్రారంభించిన తెలుగు గంగ ప్రాజెక్టు కొన్ని లక్షల ఎకరాలకు నీరు అందిస్తుందన్నారు. పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల్లో అధికారంలోకి వచ్చిన వ్యక్తి ఎన్టీఆర్ అని ఎంపీ తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగలేకున్నా చంద్రబాబు సంక్షేమం- అభివృద్ధి రెండిటిని సమంగా చేస్తూ రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నారన్నారు.

అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ తెలుగుజాతికి కీర్తిని తెచ్చి తెలుగు వారందరికీ ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన మహనీయుడు నందమూరి తారక రామారావు. సినీ రంగంలోనే కాక నిజ జీవితంలో కూడా నిజమైన నాయకుడిలా నిలబడ్డ వ్యక్తి ఆయన అని అన్నారు. ఈ కార్యక్రమంలో కోటంరెడ్డి శ్రీనివాసులు, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్ళపాక అనురాధ, రాష్ట్ర వైద్య విభాగం అధ్యక్షుడు డాక్టర్ జడ్ శివప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి జెన్ని రమణయ్య, మామిడాల మధు, మైనుద్దిన్, ఎల్సి రమణారెడ్డి, కొండూరు పాల్శెట్టి, భూలక్ష్మి, రేవతి, కేతం రెడ్డి వినోద్ రెడ్డి, బ్రహ్మం గుప్తా, తదితరులు పాల్గొన్నారు.



రాప్తాడు మండలం, భోగినేపల్లి గ్రామంలోని ఎస్సీలకు శ్మశానవాటిక కోసం ప్రభుత్వ భూమిలోనుంచి 01.08 ఎకరాలను ఎమ్మెల్యే పరిటాల సునీత మంజూరు చేశారు. ఈ సందర్భంగా భోగినేపల్లి గ్రామ ఎస్సీ కులస్థులు, స్థానిక పంచాయతీ సర్పంచ్, గ్రామస్థులతో వెంకటాపురం క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యేకు కృత్ఞతలు తెలిపారు.

# స్వచ్ఛత-శుభ్రత ప్రజల జీవన విధానం కావాలి

- పత్రి ఒక్కరిలో స్వచ్ఛతపై అవగాహన కలిగించాలి
- నూజివీడు మండలం తుక్కులూరులోసామూహిక ప్రతిజ్ఞ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి పార్థసారథి..

ఏలూరు/నూజివీడు: పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ సాధించే సంకల్పానికి ప్రతిఒక్కరూ కట్టుబడి ఉండాలని రాష్ట్ర గృహనిర్మాణ శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి స్పష్టం చేశారు. శనివారం నూజివీడు మండలం తుక్కులూరులో నిర్వహించిన స్వచ్ఛఆంధ్ర-స్వచ్ఛదివాస్ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తుక్కులూరు కూడల్లో మానవ హారంగా ఏర్పాడి అధికారులు, సిబ్బంది, ప్రజలతో కలిసి స్వచ్ఛఆంధ్ర-స్వచ్ఛ దివాస్ ప్రతిజ్ఞ ను రాష్ట్ర మంత్రి పార్థసారధి చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛత శుభ్రత ప్రజల జీవన విధానం కావాలన్నారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛఆంధ్ర-స్వచ్ఛ దివాస్ ప్రతినెలా 3వ శనివారం క్రమం తప్పకుండా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించు కోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అందరి సహ కారం, ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమన్నారు. గతంలో గ్రామాల్లో చాలా పరిశుభ్రమైన గాలి, వాతావరణం ఉండేవని, క్రమేపి జనాభా పెరుగదల కారణంగా చెత్తపెరిగి ప్రజల ఆరో గ్యానికి విఘాతం కలిగిస్తున్న విషయం అందరికి తెలిసిందే




నన్నారు. మన ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడంతోపాటు రోడ్లపై,ముఖ్యకూడళ్లలో చెత్తవేయకుండా నియంత్రిం చడంలో కూడా ప్రజల భాగ స్వామ్యం ఎంతైనా అవసర మన్నారు. ఇందుకు ప్రతి ఒక్కరూ స్వచ్ఛసేవ కులు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

అదేవిధంగా పారిశుధ్య నిర్వ హణపై మున్సిపాలిటీ, పంచాయితీల్లో ప్రజలు తెలియజేసే సమస్యలను అధికారులు సత్వరమే పరిష్కరించాలని మంత్రి ఆదేశించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచే తొమ్మంద్రు బుజ్జి, జెడ్పి సిఇఓ కె. సుబ్బారావు, డిఎల్ పివో ఎంపిఎల్ సుందరి, డిఎల్ డివో వెంకట్రావు, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# ఏపీ పర్యాటకానికి జాతీయస్థాయి గుర్తింపు

- అట్టహాసంగా ఫ్లెమింగో ఫెస్టివల్ - 2025 ప్రారంభం
- ముఖ్య అతిథి మంత్రి కందుల దుర్గేష్

సూళ్ళురుపేట, మహానాడు: సూళ్ళురుపేటలో ఈ నెల 18 నుండి 20 వరకు జరుగుతున్న ఫ్లెమింగో ఫెస్టివల్ 2025 వేడుకలు శనివారం ఉదయం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్య క్రమాన్ని స్థానిక శాసన సభ్యురాలు నెలవల విజయ శ్రీ, కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ , జేసి శుభం బన్సల్, మున్సిపల్ చైర్మన్ శ్రీ మంత్ రెడ్డిలతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర సంస్కృతిక పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్.. స్థానిక సూళ్ళూరుపేట హోలీ క్రాస్ సర్కిల్ నుండి జూనియర్ కళాశాల వరకు శోభయాత్రగా ర్యాలీ ప్రారంభించి జూనియర్ కళాశాల గ్రౌండ్ లో కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా స్థానిక శాసన సభ్యురాలు మాట్లాడుతూ.... ఫ్లెమింగో ఫెస్టివల్‌ను ఐదేళ్ళ తరువాత మళ్ళీ ఇక్కడ జరుపు కోవడం చాలా అదృష్టంగా భావిస్తున్నామని, ఈ నెల 18 నుండి 20 వరకు ఈ ఫ్లెమింగో కార్యక్రమాలను నిర్వహించుకోనున్నామని తెలిపారు. పులికాట్ సరస్సు, అటకాని తిప్ప, బి వి పాలెం బోటింగ్ తదితర టూరిస్ట్ ప్రదేశాలను జిల్లా ప్రజలే కాకుండా పక్క



రాష్ట్రాల ప్రజలు కూడా వచ్చి తిలకించి ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం అయి విజయవంతం చేయవలసినదిగా తెలిపారు.

కలెక్టర్ వెంకటేశ్వర్ మాట్లాడుతూ పర్యాటక శాఖ నోడల్ శాఖగా, అటవీ శాఖ సపోర్టింగ్ శాఖగా రెండు శాఖల ఆధ్వర్యంలో ఫ్లెమింగో ఫెస్టివల్ నిర్వహించుకుంటున్నామని అన్నారు. వన్య సంపదను, పులికాట్ సరస్సును, నేలపట్టు పక్షుల అభయార ణ్యాన్నీ ప్రమోట్ చేస్తూ, ఇక్కడ పులికాట్ సరస్సు మీద ఆధారపడి ఉన్న మత్స్యకారులకు అన్ని విధాలుగా అండగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. టూరిజం వల్ల ఎంతో ఆదాయం వస్తుందని, ఇప్పుడు ప్రపంచ దేశాలు అన్నిటిలో కూడా టూరిజం మీద వచ్చే సంపద చాలా ఎక్కువ ఉంటుందని తెలిపారు.

రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి మాట్లాడుతూ... ఈ ప్రాంతంలో ఫ్లెమింగో ఫెస్టివల్ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగానే కాకుండా జాతీయ స్థాయిలో సైతం సందర్శకులను, పర్యాటకుల్ని, ప్రకృతి ప్రేమికులను, పక్షుల ప్రేమికులను అందర్నీ ఆకర్షించే విధంగా ఇంత పెద్ద ఎత్తున ఈ కార్యక్రమం నిర్వహించినందుకు తిరుపతి జిల్లా యంత్రాగం, ప్రజా ప్రతినిధులకు ప్రత్యేకంగా అభినం దించారు. పులికాట్ సరస్సు అటకాని తిప్ప, నేలపట్టు ఎంతో అద్భుతంగా పక్షులకి ఆలవాలం అని అన్నారు. పర్యావరణాన్ని కాపాడుకునే విధంగా అందరీ బాధ్యత అన్నారు. ఈ ప్రాంతంలో పర్యాటక అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రెడ్డి, మాజీ పార్లమెంటు సభ్యుడు నెలవల సుబ్రమణ్యం, మాజీ మంత్రి పరసా రత్నం, మాజీ ఏం.ఎల్.సి. వాకాటి నారాయణ రెడ్డి, ఆర్. డి. వో కిరణ్మయి, ఆర్డి టూరిజం రమణ ప్రసాద్, జిల్లా టూరిజం అధికారి జనార్ధన్ రెడ్డి, అటవీ శాఖ అధికారి సూళ్లూరుపేట హారిక, సంబంధిత అధికారులు, ప్రజలు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# క్యాన్సర్‌పై యుద్ధం!

- ఏపీ వైద్య ఆరోగ్యశాఖ ప్రచార భేరి
- ప్రజలందరికీ స్క్రీనింగ్ కు సిద్ధమైన సర్కారు
- దాదాపు 50 వేలమందికిపైగా అనుమానిత బాధితుల గుర్తింపు
- రోగులకు ప్రభుత్వాస్పత్రులలో ఉచిత చికిత్సకు ఏర్పాట్లు
- క్యాన్సర్ నివారణే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం సన్నాహాలు

అమరావతి, మహానాడు: రాష్ట్రంలో ఏటా దాదాపు 40 వేల మందికిపైగా ప్రాణాలను బలి తీసుకుంటున్న క్యాన్సర్ మహ మ్మారిపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు విస్తృత ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ నిర్ణయించింది. గతేడాది నవంబర్ 14 నుండి ప్రారంభమైన స్క్రీనింగ్ పది నెలల పాటు కొనసాగుతుంది. డాక్టర్ ఎన్ టిఆర్ వైద్యసేవ ద్వారా క్యాన్సర్ చికిత్సలకు 2019-20లో రు.217 కోట్లు ఖర్చు పెట్టగా, 2023-24 నాటికి అది రూ.624 కోట్లకు పెరిగిందని వైద్యఆరోగ్యశాఖ ఒక ప్రకటనలో వెల్లడించింది.

ఈ వ్యాధిని కట్టడి చేసేందుకు వీలుగా రాష్ట్రవ్యాప్తంగా ప్రజ లందరికీ క్యాన్సర్ స్క్రీనింగ్ నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. 18 ఏళ్ళ పైబడిన వారికి నోటి, రొమ్ము క్యాన్సర్, 30 ఏళ్ళు పైబడిన మహిళలకు గర్భాశయ, ముఖద్వార క్యాన్సర్ స్క్రీనింగ్ జరుగుతోంది. విస్తృత స్థాయిలో చేపడుతున్న ఈ కార్యక్ర




మంలో 155 మంది స్పెషలిస్టు డాక్టర్లు, 238 జిల్లా ఆస్పత్రుల నిపుణులు, 3,944 మంది వైద్యాధికారులు, 10,032 మంది సామాజిక ఆరోగ్యాధికారు(సిహెచ్‌ఓ)లు, 3,944 మంది ఎఎన్ ఎంలు, 42 వేల మందికి పైగా సామాజిక ఆరోగ్య కార్యకర్తలు భాగస్వాములయ్యారు. ముందు సామాజిక స్థాయి స్క్రీనింగ్లో భాగంగా ఆశా కార్యకర్తలు క్యాన్సర్ వ్యాధి దుష్ప్రభావాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు వీలుగా ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేస్తారు.

ఎఎన్ఎం, సిహెచ్‌ఓలు అసాంక్రమిక వ్యాధుల (ఎన్సిడి) సర్వేలు నిర్వహించి మహిళలు సర్వైకల్ పరీక్షలు చేసుకునేలా ప్రోత్సహిస్తారు. ప్రాథమిక రోగ నిర్ధారణ కోసం బిపి, ఆర్ బిఎస్, హిమొగ్లోబిన్, నోటి, రొమ్ము క్యాన్సర్ పరీక్షలు నిర్వహిస్తారు. గ్రామీణ ఆరోగ్యకేంద్రం స్థాయిలో జరిపే స్క్రీనింగ్లో వైద్యాధికారులు అనుమానిత కేసులను పరిశీలించనున్నారు. అధిక రక్తపోటు, మధుమేహం వంటి వ్యాధులను నిర్ధారించి చికిత్స అందచేస్తారు.

అనుమానిత క్యాన్సర్ కేసులను ఉన్నత స్థాయి వైద్య కేంద్రాలకు రిఫర్ చేస్తారు. రోగ నిర్ధారణ కోసం బిపి, ఆర్ బిఎస్, సర్వైకల్ క్యాన్సర్ వంటి వ్యాధుల నిర్ధారణ కోసం వీఐఏ పరీక్షతో పాటు హెచ్‌ఐవి, హెచ్ సివి, హెచ్బిఎస్ఎజి వంటి వాటి కోసం వైరల్ మార్కర్ల పరీక్షలు నిర్వహించి నివారణ కోసం ప్రివెంటివ్ అంకాలజీ యూనిట్‌కు రిఫర్ చేస్తారు. అంకాలజీ యూనిట్ (పిఓయు) స్థాయిలో సూపర్ స్పెషలిస్ట్ సమక్షంలో రోగ నిర్ధారణ, చికిత్స అందిస్తారు. దీనికోసం రాష్ట్రంలో 17 పిఓయులను ఏర్పాటు చేశారు.

ఈ కేంద్రాల్లో బయాప్సీ, రేడియాలజీ పద్ధతుల ద్వారా పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కీమో థెరపీ, రేడియేషన్ శస్త్రచికిత్సల వంటి వాటిని ప్రభుత్వ, అనుబంధ ఆస్పత్రులలో ఉచితంగా అందజేస్తారు. ఇప్పటి వరకూ దాదాపు 53,07,448 మందికి పరీక్షలు నిర్వహించగా, అందులో 19,447 మంది నోటి క్యాన్సర్, 15,401 మంది రొమ్ము క్యాన్సర్, 17,373 మంది గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ అనుమానితులను గుర్తించారు. క్యాన్సర్ వ్యాధి సంపూర్ణ నివారణ లక్ష్యంగా ప్రభుత్వం ఈ కార్యక్ర మాన్ని నిర్వహిస్తోంది. ప్రజలందరూ దీనిని వినియోగించుకోవాలని వైద్య ఆరోగ్యశాఖ కోరుతోంది.

# పేదవాడికి అన్నం పెట్టిన మహనీయుడు ఎన్టీఆర్

- టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఘన నివాళులర్పించిన మంత్రులు, నాయకులు, కార్యకర్తలు
- రక్తదానం చేసిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు

మంగళగిరి, మహానాడు: తెలుగుదేశం పార్టీ(టీడీపీ) వ్యవస్థాపక అధ్యక్షుడు, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, మాజీ ముఖ్యమంత్రి, పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారకరామారావు 29వ వర్ధంతి వేడు కలను ఇక్కడి టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహిం చారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి మంత్రులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి మంత్రులు, నాయకులు, కార్యకర్తలు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా టీడీపీ నేతలు మాట్లాడుతూ...

"సమాజమే దేవాలయం-ప్రజలే దేవుళ్లు అని నమ్మి అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించిన వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. సంక్షేమం అనే పదం పుట్టింది ఎన్టీఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాతేనని తెలిపారు. రూ.2కే కిలోబియ్యం ఇచ్చి పేదవాడి ఆకలి తీర్చిన గొప్ప



వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. ఇళ్లు లేని పేదవారికి పక్కా ఇళ్లు, పేద రైతులకు ఉచిత కరెంటు అందించిన ఘనత ఎన్టీఆర్ దే అన్నారు.

వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. ప్రపంచంలో ఏ మూలాన ఉన్న తెలుగువారికైనా 'అన్న' అనే పదం వినబడితే చాలు నందమూరి తారక రామారావు స్ఫురణకు వస్తారని. పేదవాడికి పట్టెడు అన్నం పెట్టిన మహనీయుడు ఎన్టీఆర్ అన్నారు.

సామాన్యుడుకి సగం ధరకే జనతా వస్త్రాలు కట్టబెట్టిన అసమాన్యుడు. అట్టడుగు వర్గాల వారికి పక్కా ఇళ్ళు కట్టించిన ప్రజా నాయకుడు. పేదవాడికి కూడు, గూడు, గుడ్డ.. నినాదంతో దేశానికి సంక్షేమ పథకాల మార్గదర్శనం చేసిన దార్శనీకుడు. తెలుగు సినీరంగంలో అగ్రశ్రేణి నటుడుగా.. దర్శకునిగా.. నిర్మాతగా ప్రజా హృదయాలను గెలుచుకున్న ఎన్టీఆర్ రాజకీయాలలోను రాజీలేని తనద్కెన ముద్ర వేశారని కొనియాడారు. భౌతికంగా మనకు దూరమైనా.. తెలుగుజాతి గుండెల్లో చిరంజీవిగా కొలువయ్యారని అన్నారు.

ఈ కార్యక్రమంలో హెూంశాఖ మంత్రి వంగలపూడి అనిత, పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య, ఎమ్మెల్సీలు అశోక్ బాబు, దువ్వారపు రామారావు, వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాసులురెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఎఎస్ రామకృష్ణ, మాజీ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి, మాజీ ఎమ్మెల్సీ రుద్రరాజు, బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ బుచ్చిరాంప్రసాద్, టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి జ్యోత్స్న, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేష్, బ్రహ్మం చౌదరి, టీడీపీ నాయకులు మన్నవ సుబ్బారావు, మహిళ నాయకురాలు వందనాదేవి, టీడీపీ సీనియర్ నాయకులు ఏవి రమణ, హసన్ బాష, రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్.పి.సాహెబ్, మీడియా కో ఆర్టినేడర్ దారపనేని నరేంద్ర తదితరులు పాల్గొని ఘన నివాళ్లు అర్పించారు.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
07
డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 19, జనవరి 2025 ||

# 'స్వచ్ఛ' కార్మికులకు ఘన సత్కారం

- నంబూరులో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్, చెత్త రవాణా వాహనం ప్రారంభం
- స్వయంగా నడిపిన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

**నంబూరు, మహానాడు:** రాష్ట్రవ్యాప్తంగా స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ ప్రారంభం అయ్యింది. ప్రతి నెల మూడో శనివారం రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమం నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకున్నారు. గుంటూరు జిల్లా, పెదకాకాని మండలం నంబూరు గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. గ్రామంలోని సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్





కేంద్రాన్ని పరిశీలించారు. చెత్త సేకరణ, నిర్వహణ, సంపద సృష్టి తదితర అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.

నంబూరులోని చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రం వద్ద మొక్కను నాటి స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం గ్రామ స్థాయిలో సేకరించిన చెత్త వివిధ నిర్వహణను పరిశీలించారు. మొదట పళ్లు, కూరగాయల వ్యర్థాల నిర్వహణను పరిశీలించారు. ప్లాస్టిక్ వ్యర్థాల రీ సైక్లింగ్, శానిటరీ వేస్ట్ మేనేజ్ మెంట్ పరికరాల పనితీరును అడిగి తెలుసుకున్నారు. వ్యర్థాలతో వర్మి కంపోస్ట్ తయారీ విధానాన్ని



స్వయంగా పరిశీలించారు.

ఇళ్ల నుంచి చెత్త సేకరణకు ఉపయోగిస్తున్న మూడు రకాల బుట్టలను అధికారులు పవన్ కల్యాణ్‌కి చూపారు. తడి చెత్త, పొడి చెత్తతో పాటు విష పూరిత వ్యర్థాలను వేరు చేసేందుకు ఇంటికి మూడు చెత్త బుట్టలు ఇస్తున్నట్టు తెలిపారు. చెత్త నిర్వహణలో ఉపయోగించే వివిధ రకాల యంత్ర పరికరాల పనితీరుని పవన్ అడిగి తెలుసుకున్నారు. చెత్త నుంచి సంపద సృష్టించే కార్యక్రమం విజయవంతంగా నిర్వహిస్తున్న గ్రామాల వివరాలు, సంపద సృష్టి కేంద్రాల సహకారంతో పండించిన పళ్లు, కూరగాయల ప్రదర్శనను తిలకించారు.

ఇటీవల విజయవాడ వరదల్లో అహర్నిశలు పనిచేసి పారిశుద్ధ్య మెరుగుదలకు కృషి చేసిన 35 మంది స్వచ్ఛ కార్మికులను ఉప ముఖ్యమంత్రి పవన్ సత్కరించారు. ప్రతి ఒక్కరినీ పేరు పేరునా పలుకరిస్తూ, శాలువా కప్పి నూతన వస్త్రాలు, పళ్లు బహూకరించారు. గ్రామ స్థాయిలో చెత్త సేకరణకు ఏర్పాటు చేసిన వాహనాలను పవన్ ప్రారంభించి స్వయంగా నడిపారు. స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమ ప్రారంభోత్సవంలో భాగంగా మొదటి విడతగా గ్రామ స్థాయిలో ఏళ్ల తరబడి పేరుకుపోయిన చెత్తను తొలగించారు. రాష్ట్ర ఆహార పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, పొన్నూరు శాసన సభ్యుడు దూళిపాళ్ల నరేంద్ర పాలుపంచుకున్నారు.

# సినీ, రాజకీయ రంగాల్లో చరిత్ర సృష్టించిన ఎన్టీఆర్

- వర్ధంతి సభలో పురందేశ్వరి

**విజయవాడ, మహానాడు:** ఎన్టీఆర్‌ది మరణం లేని జననం. ఏ రంగంలో ఉన్నా ఆ రంగానికి వన్నె తెచ్చారు. చలన చిత్రంలో కేవలం రంగులు వేసే వారికే మాత్రమే గుర్తింపు వుండేది. కానీ ఎన్టీఆర్ సినీ రంగంలోకి అడుగు పెట్టిన తరువాత సినీ చరిత్రకి కొత్త గుర్తింపు తెచ్చారని భారతీయ జనతా పార్టీ(బీజేపీ) రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురదేశ్వరి అన్నారు. ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకుని ఆమె శనివారం ఇక్కడి ఎన్టీఆర్ సర్కిల్ లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి, ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పురందేశ్వరి మాట్లాడారు. సినీ రంగంలో మాదిరిగానే రాజకీయాల్లో కూడా తనకంటూ కొత్త చరిత్ర రాశారు.

మహిళల కోసం అనేక సంస్కరణలు తీసుకువచ్చారు. పేదల కోసం రెండు రూపాయలకి కిలో బియ్యం, జనతా వస్త్రాలు, మాండలిక వ్యవస్థను తీసుకువచ్చారని గుర్తు చేశారు. ఆంధ్రులకు ప్రత్యేక గుర్తింపు తెచ్చారు, ఆంధ్రుల ఆత్మ గౌరవం తీసుకువచ్చారు. జన్మ జన్మకి ఆయనకే కూతురిగా పుట్టాలి అని కోరుకుంటున్నాను అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర మీడియా ఇన్‌ఛార్జి పాతూరి నాగభూషణం,



కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు చిగురు పాటి కుమార స్వామి, పార్టీ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరాం, బీజేపీ నేతలు కిలారు దిలీప్, భోగవల్లి శ్రీధర్, కోలపల్లి గణేష్, మాదల రమేష్, పోతం శెట్టి నాగేశ్వరరావు, బుల్లబ్బాయ్, పట్నాయక్, సునీత, సుమతి తదితరులు పాల్గొన్నారు.

# కోన రఘుపతి అండతో ఇంటి గోడను కూలగొట్టి, వైసీపీ గుండాల దాడి!

- టీడీపీ గ్రీవెన్స్‌లో బాధితుడి ఫిర్యాదు
- సమస్యలు విని అర్జీలు స్వీకరించిన హెూంమంత్రి అనిత, ఎమ్మెల్సీ అశోక్ బాబు

**మంగళగిరి, మహానాడు:** గత పాలకులు, ఆ పార్టీ నేతలు ప్రజల సమస్యలను పూర్తిగా గాలికొదిలేయడమే కాకుండా వారే భూ బకాసురులై ప్రజల భూములను కబ్జా చేశారు. ప్రశ్నించిన పేదలపై దాడులు చేశారు. నాడు ఎవరికి చెప్పుకోవాలో తెలియక మూగబోయిన బాధితుల గొంతులకు కూటమి ప్రభుత్వం నేడు ఊపిరైంది. అందుకే తమ సమస్యలను వినిపించేందకు ప్రజా సమస్యల పరిష్కార వేదికకు క్యూ కడుతున్నారు. గత ప్రభుత్వంలో జరిగిన అరచకాలను అణిచి తమకు న్యాయం చేయాలని వేడుకుంటున్నారు. ఈ సందర్భంగా శనివారం ఇక్కడి తెలుగుదేశం పార్టీ(టీడీపీ) కేంద్ర కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ లో హెూంమంత్రి వంగలపూడి అనిత, ఎమ్మెల్సీ అశోక్ బాబులకు వారి





అర్జీలు ఇచ్చి తమ సమస్యలను పరిష్కరించాలని వేడుకున్నారు.

- బాపట్ల జిల్లా పిట్టలవాని పాలెం మండలం గోకరాజునల్లిబోయిన వారిపాలెంకు చెందిన వెంకట్రావు విజ్ఞప్తి చేస్తూ.. నాటి ఎమ్మెల్యే కోన రఘుపతి అండతో తమ స్థలంలోని ఇంటి గోడను కూలగొట్టి తనపై వైసీపీ గుండాలు దాడి చేశారని తెలిపారు. అంతే కాకుండా తన కులం పేరు పెట్టి తిట్టారని.. తనను కొట్టిన క్రోసూరు వెంకటరత్నం, సుందరయ్య, గ్రామ సర్పంచ్ మాదవరావులపై చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని అతను విజ్ఞప్తి చేశాడు.
- బాపట్ల జిల్లా మార్టూరు మండలం కోలల పూడి గ్రామానికి చెందిన కందిమళ్ల శ్రీనివాసరావు విజ్ఞప్తి చేస్తూ.. గత ప్రభుత్వం చేపట్టిన రీసర్వే లో అక్రమాలు జరిగాయని తన పొలానికి ఉన్న సర్వే నెంబర్ ను మార్చి తమకు ఉన్న పొలాన్ని ఆన్‌లైన్‌లో తగ్గించారని దయ చేసి తమకు జరిగిన అన్యాయాన్ని సరి చేసి తమ వాస్తవ భూమిని తమకు ఉండేలా ఆన్ చేయాలని విజ్ఞప్తి చేశారు.
- గుంటూరు జిల్లా గుంటూరుకు చెందిన తిప్పన బోయిన మాదవి విజ్ఞప్తి చేస్తూ.. తాను బతికి ఉండగానే చనిపోయినట్లు తన భర్త తప్పుడు మరణ ధ్రువీకరణ పత్రాన్ని సృష్టించి తనపేరున ఉన్న స్థలాన్ని వాళ్ల అక్క పేరుమీదకు మార్చుకున్నాడని తనకు, తన పిల్లలకు ఎటువంటి ఆధారం లేకుండా చేశారని తనకు న్యాయం చేసి ఆదుకోవాలని ఆమె విజ్ఞప్తి చేసింది.
- చెక్కా మురళీ మోహన్ రావు అనే వ్యక్తి వారికి సంబంధించిన ఆస్తి బ్యాంకులో ఉందని చెప్పి.. దాన్ని విడిపించి ఆ ఆస్తిని కొనుగోలు చేయమనగా కోటికిపైగా డబ్బులు కట్టామని.. తీరా డబ్బులు కట్టాకా బ్యాంకులో ఉన్న డాక్యుమెంట్లు బయటకు తీసుకు వచ్చి తమకు అప్పచెప్పకుండా మురళి మోహన్ రావు ఇబ్బంది పెడుతున్నారిని.. అతనిపై చర్యలు సుకొని తమకు న్యాయం చేయాలని విజయవాడకు చెందిన రావెళ్ల రాజ్ కుమార్ విజ్ఞప్తి చేశాడు.
- కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం మీదివేముల గ్రామానికి చెందిన వాల్మీకి ఆకుల రంగస్వామి నాయుడు విజ్ఞప్తి చేస్తూ.. 1970 నుండి తాము సాగు చేసుకుంటున్న భూమికి పట్టా పాస్ బుక్కులు ఇచ్చి ఆన్ లైన్ చేయాలని గత ప్రభుత్వంలో ఎన్నిసార్లు వేడుకున్నా పట్టించుకోలేదని దయ చేసి తమ ఆధీనంలో ఉన్న భూమిని తమ పేరుపై ఆన్ లైన్ చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.
- కృష్ణా జిల్లా తోట్లవల్లూరు మండలం వల్లూరు పాలెం గ్రామానికి చెందిన మంగాపతి విజ్ఞప్తి చేస్తూ.. 1947 లో తన అమ్మ పేరుమీద రిజిస్టర్ అయిన భూమిని కొలిచి సరిహద్దులు చూపించాలని అధికారులను కోరుతుంటే పట్టించుకోవడంలేదని.. తమ భూమిని కొలవకుండా దూపాటి శేషయ్య అనే వ్యక్తి అడుపడుతున్నాడని.. అతనిపై చర్యలు తీసుకొని తమ భూమిని సర్వే చేసి హద్దులు చూపాలని విజ్ఞప్తి చేశాడు.
- తిరుపతి జిల్లా నారాయణవనం మండలం పాల మంగళంకు చెందిన ఏ. ప్రమీలారాణి విజ్ఞప్తి చేస్తూ.. తమ భూమికి దొంగ పత్రాలు సృష్టించి వైసీపీ నాయకలు కబ్జా చేశారని తమను పొలంలోకి వెళ్ల కుండా ఇబ్బంది పెడుతున్నారని అధికారులు విచారించి కబ్జాదారు అనిత నుండి తమ భూమిని విడిపించాలని ఆమె వేడుకుంది.
- నెల్లూరు జిల్లా నెల్లూరు రూరల్ కు చెందిన చల్లా శ్రీనివాసులరెడ్డి విజ్ఞప్తి చేస్తూ.. తన కుమార్తెను ఆమె భర్త, వారి బంధువులు హత మార్చి ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నారని అనుమానంగా ఉందని.. పోలీసులను మ్యానేజ్ చేస్తూ.. కేసును తప్పుదోవ పట్టిస్తున్నారని తన కుమార్తె మృతిపై విచారించి అసలు నిజం బయటకు తీసి దోషులను శిక్షించాలని ఆయన హెూంమంత్రికి అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేశాడు.
- అన్నమయ్య జిల్లా గాలివీడు మండలం గోరం చెర్వు పంచాయతీకి చెందిన ఖాజా పీర్ తదితరులు విజ్ఞప్తి చేస్తూ.. 70 ఏళ్ళ నుండి నివాసం ఉంటున్న తమ ఇళ్లను కూల్చేందుకు అధికారులు యత్నించగా తాము కోర్టుకు వెళితే కోర్టు స్టే ఆర్డర్ ఇచ్చిందని.. అయినా ఎమ్మార్వో అధికారులతో వచ్చి తమను బలవంతంగా ఇళ్ల నుండి బయటకు లాగి ఇళ్లను కూల్చి తమకు నిలువ నీడ లేకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రూ.40 లక్షల వరకు నష్టపరిచారని దయ చేసి తమకు అన్యాయం చేసిన అధికారులపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.
- బాపట్ల జిల్లా చుండూరు మండలం కారుమూరి వారి పాలెంకు చెందిన కారుమూరి విజయలక్ష్మీ విజ్ఞప్తి చేస్తూ.. తన కుమారులు తనను పట్టించుకోవడంలేదని.. తనను పట్టించుకోని తన కుమారులకు తాను రాసి ఇచ్చిన గిఫ్ట్ డీడీలను రద్దు పరిచాలని ఆమె గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి వేడుకుంది.

# ఓర్వకల్లు దగ్గర ఎలక్ట్రిక్ వెహికిల్ పార్క్ శుభపరిణామం

- ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో పీపుల్ టెక్ ఎంటర్ ప్రైజెస్ సంస్థ ప్రతినిధులు భేటీ

**మంగళగిరి, మహానాడు:** పర్యావరణహితమైన వాహనాల వినియోగం పెరగాల్సిన అవసరం ఎంతైనా ఉందని, కాలుష్యాన్ని గణనీయంగా తగ్గించడంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రత్యేక దృష్టిపెట్టారని, ఇందులో భాగంగా ఎలక్ట్రిక్ వాహనాలు విరివిగా అందుబాటులోకి రావాలని ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. శుక్రవారం మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో పీపుల్ టెక్ ఎంటర్ ప్రైజెస్ సంస్థ ప్రతినిధులు ఉప ముఖ్యమంత్రితో భేటీ అయ్యారు. ఈ సంస్థ ఓర్వకల్లు దగ్గర 12వందల ఎకరాల్లో ఎలక్ట్రిక్ వెహికిల్ పార్కు నెలకొల్పేందుకు ప్రభుత్వంతో ఎం.ఓ.యూ. చేసుకొంది. ఈ వివరాలను ఆ గ్రూప్ సి.ఈ.ఓ. టి.జి.విశ్వప్రసాద్ పవన్‌కు తెలిపారు. 'వాహన తయారీ, ఆర్. అండ్ డి. కేంద్రాలు, టెస్టింగ్ ట్రాక్స్, ప్లగ్ అండ్ ప్లే ఇండస్ట్రియల్ ప్రాంతాలాంటివి ఇందులో ఉంటాయి. దేశంలో ఇదే తొలి ప్రైవేట్ ఈ.వి. పార్కు. దీని ద్వారా రూ.13 వేల కోట్ల పెట్టుబడులు వస్తాయని, 25 వేల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన చెప్పారు. పవన్ కల్యాణ్ స్పందిస్తూ కర్నూలు జిల్లా



ఓర్వకల్లు దగ్గర ఎలక్ట్రిక్ వెహికిల్ పార్క్ ఏర్పాటు కానుండటం ఆహ్వానించదగ్గ పరిణామం. రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధికి ఇదొక మైలు రాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకి అనువైన విధానాలు తీసుకొచ్చిందని అన్నారు. ఉప ముఖ్యమంత్రి సమావేశమైన వారిలో భాస్కర రెడ్డి, రవికిరణ్ ఆకెళ్ళ, బాబ్ డఫ్ఫీ, స్టీవ్ గెర్బర్, హెరాల్డ్ రక్రిజెల్ ఉన్నారు.

# ఉత్తమ నాయకులతోనే అభివృద్ధి సాధ్యం

- కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

**నందివెలుగు, మహానాడు:** 'జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపీ గరీయసి' అని సినిమాల ద్వారా చెప్పిన అన్న నందమూరి తారక రామారావు మాట ఈ కార్యక్రమానికి సరిగా సరిపోతుంది... అన్న రామారావు వర్ధంతి సందర్భంగా ఆయనను ఒకసారి స్మరించుకుందామని గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖల కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. తెనాలి మండలంలోని నందివెలుగులో జిల్లా పరిషత్ పాఠశాలలో నూతన భవనాలు, క్రీడా ప్రాంగణం, ఆధునిక వసతులను మంత్రి శనివారం ప్రారంభించి, మాట్లాడారు.

పేదవాడిని ప్రపంచానికి పరిచయం చేసేది చదువు.. విధి రాత ఎలా ఉన్నా విజ్ఞానవంతులుగా, వికాసవంతులుగా విద్యార్థులను తీర్చిదిద్దేది





విద్యాలయం... పరీక్షలు అంటే భయపడేవాడికి ప్రపంచమేధావులుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులు.. ఇలాంటి శక్తినంతటిని ఒకచోటకు చేర్చి నిలిచే పాఠశాలను అభివృద్ధి చేయాలనే ఆలోచనతో ముందుకు వెళ్లగలిగేది విద్యార్థి అని అన్నారు. "మేము సైతం" ద్వారా ఒక బృందంగా ఏర్పడి నూతన భవనాలను సౌకర్యాలను ఏర్పాటు చేసిన ధూళిపాళ్ల సుధాకర్ కి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు అని తెలిపారు. ఇంకా, ఆయన ఏమన్నారంటే... ఆలపాటి రాజేంద్రప్రసాద్ తొలిసారి ఈ స్కూల్ అభివృద్ధి నిమిత్తం నిధులు కేటాయింపజేసి, శంకుస్థాపన చేశారు. కర్మ సిద్ధాంతం ప్రకారమో ఏమో గానీ తిరిగి ఆయనే ఈ భవన ప్రారంభంలో పాల్గొన్నారు. విద్యార్థులు గాని, ఉపాధ్యాయులు గాని ఒకసారి ఆలోచించండి. ఇలాంటి భవనాలు, సౌకర్యాలు ఏర్పాటు చేయాలంటే ఎంత కష్టపడితే సాధ్యమవుతుందో ఆలోచించి మంచి నాయకులను ఎన్నుకోండి. నేడు విద్యావంతులు, మంచివాళ్లు, మేధావులు, వ్యాపారులు, రాజకీయాల్లో కొనసాగుతున్నారంటే అందుకు ప్రధాన కారణం చదువు.

ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కృష్ణ గంపా, డబుల్ హార్స్ సంస్థ అధినేత శ్యాంప్రసాద్, వి.యస్.ఆర్, ఎన్.వి.ఆర్ కాలేజీ చైర్మన్ నన్నపనేని సుధాకర్, గ్రామ సర్పంచ్ ధూళిపాళ్ల వెంకట నాగ పవన్ కుమార్, "మేము సైతం" ట్రస్ట్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ పథకాలకు గొప్ప ఆదరణ

- ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు

**చిలకలూరిపేట, మహానాడు:** దివంగత ఎన్టీఆర్ వ్యక్తి కాదని, ఒక మహాశక్తి అని, నమ్మకం.. విశ్వాసమనే పునాదులపైనే ఆయన రాజకీయ ప్రస్థానం కొనసాగిందని, ఆయనిచ్చిన స్ఫూర్తితోనే ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమం దిశగా వడివడిగా పరుగులు పెట్టిస్తున్నారని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. శనివారం నియోజకవర్గంలో ఎన్టీఆర్ సెంటర్, 9వ వార్డు నెహ్రూ నగర్, కళా మందిర్ సెంటర్, 34వ వార్డు సుగాలి కాలనీ, 7వ వార్డు ఎన్టీఆర్ కాలనీ తదితర చోట్ల జరిగిన ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాల్లో పాల్గొని, మాటాడారు. తొలుత ఆయన ఎన్టీఆర్ విగ్రహాలను పూలమాలలు వేసి నివాళులు అర్పించి, పలు సేవా కార్యక్రమాలు ప్రారంభించారు.

అనంతరం ప్రత్తిపాటి మీడియాతో మాట్లాడారు. బీసీలకు రాజ్యా





ధికారం మహిళలకు ఆస్తిలో సమానహక్కు... పటేల్ పట్వారీ వ్యవస్థ రద్దు.. రూపాయికే కిలోబియ్యం.. జనతావస్త్రాల పంపిణీ.. పక్కాఇళ్ల నిర్మాణం... వంటి ఎన్నో ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఎన్టీఆర్, వారి హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించారన్నారు. దేశంలో మరే రాజకీయపార్టీ సాధించని ఘనతను తెలుగుదేశం సాధించేలా చేశారన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, కౌన్సిలర్ లు, అభిమానులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో భాగస్వాములవ్వండి

- తెలుగువారు ఎక్కడున్నా సంఘటితం కావాలి
- ఆంధ్రప్రదేశ్ అమెరికన్ అసోసియేషన్ (ఏఏఏ) సేవలు అభినందనీయం
- ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్
- డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను కలిసిన ఏఏఏ వ్యవస్థాపకుడు హరి మోటుపల్లి, జాతీయ అధ్యక్షుడు బాలాజీ వీర్నాల
- ఏఏఏ తొలి జాతీయ కన్వెన్షన్‌కు ఆహ్వానం

**అమరావతి:** తెలుగువారు ఎక్కడున్నా సంఘటితమవ్వాలని, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ అమెరికన్ అసోసియేషన్ (ఏఏఏ) వ్యవస్థాపకుడు హరి మోటుపల్లి, జాతీయ అధ్యక్షుడు బాలాజీ వీర్నాలతో కలిసి, ఆ సంస్థ ప్రతినిధులు ఉప ముఖ్య మంత్రిని శనివారం ఆయన కార్యాలయంలో కలిశారు.

అసోసియేషన్ నిర్వహించిన కార్యక్రమాలు, సంస్థ లక్ష్యాల గురించి తెలుసుకున్న పవన్ కళ్యాణ్.. తెలుగు జాతి అభ్యున్నతికి ఏఏఏ అందిస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. తెలుగు వారి ఐక్యత, తెలుగు జాతి సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు విస్తృతంగా కృషి చేయాలని సూచించారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడం ద్వారా ఇక్కడి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రవాసాంధ్రులను కార్యోన్ముఖులను



చేయాలని కోరారు. సొంత ఊళ్లలో మౌలిక వసతుల కల్పనకు సహకారం అందించేలా ప్రవాసాంధ్రులను ఉత్తేజితులను చేయాలని పవన్ కళ్యాణ్ అన్నారు. మార్చి 28, 29 తేదీల్లో నిర్వహించనున్న తమ సంస్థ నేషనల్ కన్వెన్షన్‌కు హాజరు కావాల్సిందిగా డిప్యూటీ సీఎంను ఏఏఏ నేతలు ఆహ్వానించారు. వారి ఆహ్వానంపై సానుకూలంగా స్పందించిన పవన్ కళ్యాణ్.. ఏఏఏ నిర్వహించే కార్యక్రమాలకు తన సంపూర్ణ సహకారం ఉంటుందని పేర్కొన్నారు.

# స్టార్ హెూటల్స్‌కు అనుకూలమైన ఎక్సైజ్ పాలసీ అమలు చేయాలి

- సీఎంకు ఏపీ హెూటల్స్ అసోసియేషన్ విజ్ఞప్తి

**విజయవాడ, మహానాడు:** రాష్ట్రంలోని స్టార్ హెూటల్స్ కు అనుకూలమైన ఎక్సైజ్ పాలసీని అమలు చేయాలని ఏపీ హెూటల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్.వి.స్వామి కోరారు. ఏపీ హెూటల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అసోసియేషన్ అధ్యక్షుడు తాజ్ గేట్ వే అధినేత రాజయ్య, మురళీ ఫార్చ్యూనర్ అధినేత ముత్తవరపు మురళీ లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును శుక్రవారం రాత్రి సీఎం నివాసంలో మర్యాదపూర్వకంగా కలిచారు. ఈ సందర్భంగా ఆర్.వి.స్వామి సీఎం దృష్టికి పలు విషయాలను తీసుకువచ్చారు. పక్క రాష్ట్రాలైన తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్ణాటక, మహారాష్ట్ర లలో అమలవుతున్న ఎక్సైజ్ పాలసీ జీవో లను చూపించి, మన రాష్ట్రంలో ఏడాదికి ఎక్సైజ్ ఫీజు రూ. 68 లక్షలు ఉందని, కావున సవరించాలని కోరారు. అలాగే రన్నింగ్‌లో ఉన్న హెూటల్స్‌కు ఇండస్ట్రీ స్టేటస్ అమలు చేయాలని, విద్యుత్ రేట్లు తగ్గించాలని అలాగే మున్సిపల్ టాక్స్ లు తగ్గించాలని కోరారు. హెూటల్స్ అసోసియేషన్ వారి విజ్ఞాపనలను విన్న సీఎం శ్రీ. నారా చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించారు. హెూటల్స్ యాజమాన్యాలకు ఇబ్బంది లేకుండా ఎక్సైజ్ పాలసీని అమలు చేస్తామని హామీ ఇచ్చారు.



జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ॥ ఆదివారం 19, జనవరి 2025 ॥





మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ డాక్టర్ నందమూరి తారకరామారావు 29వ వర్ధంతి సందర్భంగా ప్రకాశం జిల్లా ఒంగోలు నగరంలో టీడీపీ కార్యాలయం నందు టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.



విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 45వ డివిజన్ అధ్యక్షులు పేరం. సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి షేక్. సుభాని ఆధ్వర్యంలో పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని), మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న , రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్. నాగులమీరాతో కలిసి స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి కార్యక్రమాలలో పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

# ఎమ్మెల్యే కొలికిపూడికి షోకాజ్

- సోమవారం హాజరుకావాలని పిలుపు
- షోకాజ్‌పై పార్టీలో భిన్నాభిప్రాయాలు
- కొలికపూడికి షోకాజ్‌కు సమంజసమేనంటున్న ఆయన ప్రత్యర్థులు
- డిప్యూటీ స్పీకర్ రాజును కొట్టిన తులసిబాబుకు మద్దతునిచ్చిన గుడివాడ ఎమ్మెల్యే రాముకు ఎందుకు షోకాజు ఇవ్వలేదంటున్న కొలికపూడి మద్దతుదారులు
- దళితుల్లో తప్పుడు సంకేతాలు వెళతాయంటున్న దళిత నేతలు
- వైసీపీకి అస్త్రం అందించడమేనంటున్న సీనియర్ నేతలు

(మార్తి సుబ్రహ్మణ్యం)

తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావుకు టీడీపీ నాయకత్వం షోకాజ్ నోటీసు జారీచేసింది. ఏ.కొండూరు మండలం గోపాలపురం గ్రామంలో జరిగిన ఘటనకు సంబంధించి ఒక పత్రిక-చానెల్‌లో వ్యతిరేకంగా వచ్చిన వార్తను పరిగణనలోకి తీసుకున్న నాయకత్వం, ఆయన వివరణ కోసం పిలిపించింది. సోమవారం ఉదయం సంజాయిషీ ఇచ్చేందుకు పార్టీ కార్యాలయానికి హాజరుకావాలని, మండలి మాజీ చైర్మన్ ఎం.ఏ షరీఫ్ ఆయనకు ఫోన్‌లో కోరినట్లు సమాచారం.

కాగా గోపాలపురం గ్రామంలో వైసీపీ వార్డు మెంబర్ భూక్యా చంటి అనే నేత.. ప్రభుత్వం నిర్మించిన రోడ్డును స్థానికులు వినియోగించుకోకుండా ఫెన్సింగ్ వేయడం వివాదానికి దారితీసింది. ఆ క్రమంలో ఆ గ్రామానికి చెందిన టీడీపీ మహిళా కార్యకర్త చనిపోతే, ఆ కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్లిన ఎమ్మెల్యే కొలికపూడికి స్థానిక మహిళలు.. తాము రోడ్డులేకుండా ఇబ్బంది పడుతుంటే, వేసిన రోడ్డుపైకి నడవనీయకుండా వైసీపీ నేత ఫెన్సింగ్ వేశారని ఫిర్యాదు చేశారు.

దానితో అక్కడికి వెళ్లిన కొలికపూడి, ఆ ఫెన్సింగ్‌ను స్వయంగా తొలగించారు. అది ప్రభుత్వ స్థలమని, ప్రైవేటు స్థలం కాదని మందలించారు. మీకోసం ప్రభుత్వం రోడ్డు నిర్మిస్తే, దానికి ఫెన్సింగ్ వేయడం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుకు ఆగ్రహించిన వైసీపీ నేత భార్య, ఎమ్మెల్యే తనపై దాడి చేశారంటూ పురుగులమందు తాగిన వైనం సంచలనం సృష్టించింది. దానితో ఆమెను ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా, ఆమె క్షేమంగానే ఉన్నారు. ప్రస్తుతం ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆమెకు భారీగా బిల్లు వేయడంతో, దానిపై పంచాయతీ నడుస్తున్నట్లు సమాచారం.

అయితే దీనిని కొలికపూడిని తొలినుంచి వ్యతిరేకిస్తున్న ఓ మీడియా విపరీతంగా ప్రచారం చేసింది. దానితో పార్టీ నాయకత్వం సీరియస్ అయి, కొలికపూడిని మందలించింది. సోమవారం సంజాయిషీ ఇచ్చేందుకు హాజరుకావాలని ఆదేశించింది.

దీనిపై పార్టీలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. స్థానికంగా కొలికపూడి దూకుడును సహించలేని ఒక వర్గం దీనిని స్వాగతిస్తోంది. గత ఎన్నికల ప్రచారంలో కొలికపూడి.. నియోజకవర్గంలో పెత్తనం చేస్తున్న స్థానిక నేతల సహాయం తీసుకోకుండానే, సొంత ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే అయిన తర్వాత కూడా ఆయన సొంత నిర్ణయాలు తీసుకోవడం వారికి రుచించడం లేదు. పార్టీని ఇన్నాళ్లు కాపాడుకుంటూ వస్తున్న తమను ఖాతరు చేయకుండా, ఎమ్మెల్యే సొంత నిర్ణయాలు తీసుకుంటున్నారన్నది వారి ప్రధాన ఆరోపణ. మరికొంత మంది అయితే ఆయన వైసీపీ నేతలను వెంటేసుకుని తిరుగుతున్నారని, ఇసుక, మద్యంలో అవినీతికి పాల్పడుతున్నారంటూ ఫిర్యాదు చేశారు. మరికొంతమందయితే ఏకంగా ప్రెస్‌మీట్ పెట్టి, పార్టీ అధినేత చంద్రబాబునాయుడు, యువనేత లోకేష్‌కు ఫిర్యాదు చేశారు. ఆ క్రమంలో చంద్రబాబు ఆయనను మందలించినట్లు కూడా ప్రచారం జరిగింది.

అయితే మరికొంత మాత్రం కొలికపూడి వ్యవహారశైలిని సమర్ధిస్తున్నారు. ప్రధానంగా పార్టీ దళితనేతలు, ఆయనకు షోకాజ్ నోటీసు ఇవ్వడాన్ని తప్పు పడుతున్నారు. నియోజకవర్గంలో దళిత ఎమ్మెల్యే స్వతంత్రంగా వ్యవహరించకూడదా? ఈ కట్టుబాట్లు, నిబంధనలు మిగిలిన నియోజకవర్గాల ఎమ్మెల్యేలకు వర్తించవా? అని ప్రశ్నిస్తున్నారు. 25 ఏళ్ల తర్వాత తిరువూరులో పార్టీ జెండా ఎగిరినందుకు సంతోషించాల్సింది పోయి, సొంతంగా పనిచేస్తున్న దళిత ఎమ్మెల్యేకు అడ్డంకులు సృష్టించడం వల్ల దళితుల్లో తప్పుడు సంకేతాలు వెళతాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొందరు మంత్రులు, పారిశ్రామికవేత్తలయిన ఎంపీలు పార్టీని ధిక్కరించి వ్యవహరిస్తున్న సందర్భంలో వారికి షోకాజు ఇవ్వకుండా, దళిత ఎమ్మెల్యేకు మాత్రమే ఇవ్వడం వైసీపీకి అస్త్రం అందించినట్లేనని స్పష్టం చేస్తున్నారు.

"కొలికపూడి పార్టీ ప్రయోజనాలకు నష్టం కలిగించే లా వ్యవహరిస్తే ఆయనపై కచ్చితంగా చర్యలు తీసుకోవలసిందే. ఎందుకంటే పార్టీ కంటే ఎవరూ గొప్పవారు కాదు. అయితే ఆయనపై ఫిర్యాదు చేసింది వైసీపీ పార్టీకి సంబంధించిన నాయకుడు. మరి దానిని ఎలా పరిగణనలోకి తీసుకుంటారు? పోనీ ఎమ్మెల్యే ఆ మహిళను కొట్టినట్లు ఏమైనా సాక్ష్యం ఉన్నాయా? ఇదంతా ఒక మీడియా సంస్థ కొద్దినెలల నుంచి పనిగట్టుకుని, ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా చేస్తున్న ప్రచారం మాత్రమే. దానికి కారణాలు చాలా ఉన్నాయి. బహుశా ఎమ్మెల్యేగారు విచారణలో పార్టీకి అన్నీ చెబుతారేమో. ఆయనయితే ఫెన్సింగ్ తీసింది ఆ ఊరివాళ్ల కోసమే. ఒక వైసీపీ నాయకుడి భార్య చేసిన ఆరోపణలను పరిగణనలోకి తీసుకుని, సొంత పార్టీ ఎమ్మెల్యేను ఎలా సంజాయిషీ అడుగుతారు? దీనివల్ల మనం వైసీపీ నేత ఆరోపణలను బలపరిచినట్లే కాదు. వాళ్లకు అస్త్రం ఇచ్చినట్టే అవుతుంది" అని తిరువూరులోని ఓ మండల పార్టీ అధ్యక్షుడు వ్యాఖ్యానించారు.

కాగా ఇదే వైసీపీ గ్రామ నేత భూక్యా.. గతంలో మాజీ ఎమ్మెల్యే స్వామిదాస్ ప్రచారానికి వెళితే ఆయన కారును ధ్వంసం చేశారని, 2019లో జవహర్ పోటీ చేసినప్పుడు కూడా గ్రామంలోకి రానీయకుండా దాడి చేసి, కారు అద్దాలు ధ్వంసం చేశారని పార్టీ నేతలు గుర్తు చేస్తున్నారు.

'అసలు మా దగ్గర ఎలాంటి వివాదం లేదు. ఎన్నికల సమయంలో ప్రకటనలు-ప్యాకేజీకి సంబంధించిన విషయంలో ఒక మీడియా సంస్థ



అహం దెబ్బతినడం వల్ల జరుగుతున్న సమస్య ఇదంతా. అసలు ఆయన అప్పుడు ఏ మీడియా సంస్థకూ ప్యాకేజీ ఇవ్వలేదనుకుంటా. సోషల్ మీడియా ద్వారా ఆయన పాట్లేవో ఆయన పడ్డారు. పైగా ఎమ్మెల్యేగా స్వతంత్రంగా వ్యవహరిస్తున్నారు. అది కొన్ని వర్గాలకు నచ్చడం లేదు. లోకల్‌గా ఉన్న మాకు చెప్పకుండా ఏదీ జరగకూడదని వారు కోరుకుంటున్నారు. బయట నుంచి వచ్చిన వ్యక్తి తమపై పెత్తనం చేయడం ఏమిటన్నది వారి అసలు ఆగ్రహం. ఎమ్మెల్యే అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారు. ఆయన దళితుడయినా బాగా చదువుకున్న వాడు. లోకజ్ఞానం ఉన్నవాడు. కాబట్టి స్వతంత్రంగా ఆలోచించి నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఆయనకు మేము సలహా ఇవ్వాల్సిన పనిలేదు. ఏదేమైనా ఒక గ్రామ వైసీపీ నాయకుడి భార్య చేసిన ఆరోపణలపై ఎమ్మెల్యేను పిలిపించడం మంచిదికాదు. ఇదే పద్ధతి మిగిలిన నియోజకవర్గాల్లోని ఇతర కులాల ఎమ్మెల్యేలకు ఎందుకు వర్తింపచేయరని, వైసీపీ ముసుగులోని దళిత సంఘాలు రేపు దానినే సమస్యగా మారిస్తే అప్పుడు నష్టం ఎవరికి?' అని తిరువూరు టీడీపీ సీనియర్ నేత ఒకరు ప్రశ్నించారు.

ముఖ్యంగా ఇటీవలి కాలంలో మీడియాకెక్కిన గుడివాడ తులసిబాబు వ్యవహారాన్ని ప్రస్తావిస్తున్నారు. ఉండి ఎమ్మెల్యే, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు.. గుడివాడకు చెందిన తులసిబాబు తన గుండెలపై కూర్చుని తనను చంపేందుకు ప్రయత్నించారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. దానితో ఆయనను విచారణకు పిలిపిచిన ఒంగోలు ఎస్పీ ఆఫీసు ఎదుట, గుడివాడ టీడీపీ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అనుచరులు భారీ సంఖ్యలో వచ్చి, ఆయనకు మద్దతుగా నినాదాలు చేశారు.

ఆ తర్వాత స్వయంగా ఎమ్మెల్యే రాము వచ్చి, తులసిబాబుకు సంఘీభావం తెలపడం సంచలనం సృష్టించింది. అసలు ఒకవేళ తులసిబాబు పార్టీ సభ్యుడైతే ఆయనను సస్పెండ్ చేసి, ఆయనకు మద్దతునిచ్చిన ఎమ్మెల్యే రాముకు షోకాజ్ నోటీసు ఇవ్వని వైనం, పార్టీ సోషల్ మీడయాలో చర్చనీయాంశమయింది. ఇప్పుడు కొలికపూడికి షోకాజ్ నోటీసు జారీ చేసిన నేపథ్యంలో.. గుడివాడ అంశం తెరపైకొచ్చింది. ఎమ్మెల్యే రాముకు షోకాజ్ నోటీసు ఇవ్వకుండా, దళిత ఎమ్మెల్యే అయిన కొలికపూడిని సంజాయిషీ ఇవ్వడం వల్ల.. దళితులకు పార్టీ నాయకత్వం ఏం సందేశం పంపిస్తుందని దళిత నేతలు ప్రశ్నిస్తున్నారు.

## ప్రపంచ ఆర్థిక సదస్సులో
# 'బ్రాండ్ ఏపికి ప్రమోషన్

మొదటి పేజీ తరువాయి..

అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో పెట్టుబడుల సాధనకు సిఎం చంద్రబాబు అనేక ప్రయత్నాలు చేస్తున్నారు.

దేశానికి సంబంధించి పలు దిగ్గజ సంస్థలతో పాటు గూగుల్ వంటి ప్రతిష్టాత్మక సంస్థలు కూడా ఇప్పటికే ఎపిలో పెట్టుబడులపై ఒప్పందాలు చేసుకున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు అనుభవం, పారిశ్రామిక దిగ్గజాలతో ఉన్న పరిచయాలు, గతంలో సాధించిన విజయాలు కారణంగా 7 నెలల కాలంలోనే పెద్ద సంఖ్యలో పెట్టుబడుల వచ్చాయి. ముఖ్యంగా పారిశ్రామిక వేత్తల్లో నమ్మకాన్ని కల్గించిన చంద్రబాబు... పెట్టుబడుల విషయంలో ఒక పాజిటివ్ వాతారణాన్ని తీసుకురాగలిగారు.

దీంతో దేశంలోని ప్రముఖ సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులపై ఆసక్తి చూపుతున్నాయి. ఈ క్రమంలో ఇప్పటి వరకు రూ. 4 లక్షల కోట్ల కు పైగా పెట్టుబడులపై ఒప్పందాలు జరిగాయి. వీటిలో కొన్ని ప్రాజెక్టులకు ఇప్పటికే శంకుస్థాపనలు కూడా జరిగాయి. రానున్న రోజుల్లో అర్సెల్లార్ మిత్తల్ స్టీల్ పరిశ్రమ, బిపిసిఎల్ వంటి ప్రాజెక్టుల పనులు కూడా ప్రారంభం కానున్నాయి.

### జాబ్ ఫస్ట్ విధానం

ఎన్నికల్లో ప్రకటించినట్లు 5 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాల సాధన లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. 20 లక్షల ఉద్యోగ, ఉపాధి కల్పన టాస్క్ ఫోర్స్‌కు మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో పెట్టు బడుల కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలో ఇతర రాష్ట్రాల పోటీని తట్టుకుని నిలబడేందుకు ప్రభుత్వం దాదాపు 15కు పైగా కొత్త పాలసీలను ప్రకటించింది. JOB FIRST విధానంతో తెచ్చిన ఈ కొత్త పాలసీలతో పెట్టుబడుదారులను ఆకర్షిస్తోంది. ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ పాలసీ, ఎంఎస్ఎంఈ పాలసీ, ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ, ఎలక్ట్రానిక్ పాలసీ, ప్రైవేటు పార్క్‌పాలసీ, క్లీన్‌ఎనర్జీ పాలసీ, సెమికండక్టర్‌పాలసీ, డ్రోన్ పాలసీ, డాటా సెంటర్ పాలసీ,స్పోర్ట్స్ పాలసీలు, టూరిజంకు పరిశ్రమ హోదా వంటి నిర్ణయాల ద్వారా పెట్టుబడుల కోసం ప్రయత్నాలు చేస్తోంది.

ఈ అంశాలను దావోస్‌లో జరిగే వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సులో ప్రముఖంగా ప్రస్తావించి పెట్టుబ బడుల కోసం నెట్వర్క్ చేయాలనేది ముఖ్యమంత్రి ఆలోచనగా ఉంది. రాష్ట్రంలో ఉన్న మానవ వనరులు, మౌలిక సదుపాయాలు, ప్రభుత్వ రాయితీలు, సమర్థవంతమైన నాయకత్వం, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలను వివరించడం ద్వారా జాతీయ అంతర్జాతీయ కంపెనీలను ఆకర్షించేందుకు సిఎం దావోస్ పర్యటనను వేదికగా చేసుకోబోతున్నారు.

### ఢిల్లీ నుంచి జ్యూరిచ్ కు సీఎం బృందం

ఇందులో భాగంగా ఆదివారం సాయంత్రం అమరావతి నుంచి దావోస్ ప్రర్యటనకు వెళ్లనున్నారు. సాయంత్రం 4 గంటలకు గన్నవరం ఎయిర్ పోర్టు నుంచి బయలు దేరి ముందుగా ఢిల్లీ చేరుకుంటారు. ఢిల్లీ నుంచి అర్ధరాత్రి 1.30 గంటల సమయంలో తన బృందంతో జ్యూరిచ్ కు చేరుకుంటారు. ముందుగా జ్యూరిచ్ లో ఉన్న ఇండియన్ అంబాసిడర్ తో భేటీ అవుతారు. అనంతరం హిల్టన్ హోటల్ లో 10 మంది పారిశ్రామిక వేత్తలతో సమావేశం అవుతారు. తరువాత అక్కడి నుంచి హోటల్ హయత్ లో తెలుగు పారిశ్రామిక వేత్తలతో సమావేశంలో పాల్గొంటారు.

మీట్ అండ్ గ్రీట్ విత్ తెలుగు డయాస్పోరా పేరుతో నిర్వహిస్తున్న ఈ సమావేశంలో రాష్ట్రంలో పెట్టుబడులపై వారితో చర్చిస్తారు. ఎపిని ప్రమోట్ చేయడం, పెట్టుబడులకు వారిని ఆహ్వానించడంపై సమావేశంలో చర్చిస్తారు. అక్కడ నుంచి 4 గంటల పాటు రోడ్డు మార్గంలో ప్రయాణించి దావోస్ చేరుకుంటారు. తొలి రోజు రాత్రి పలువురు పారిశ్రామిక వేత్తలతో డిన్నర్ మీటింగ్ లో సిఎం పాల్గొంటారు.

తరువాత అర్సెల్లార్ మిట్టల్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ లక్ష్మి మిట్టల్ తో ప్రత్యేక సమావేశంలో పాల్గొంటారు. తొలి రోజు సమావేశాలు ముగించుకుని హోటల్ కు చేరుకుంటారు. రెండవ రోజు సిఐఐ సెషన్ లో గ్రీన్ హైడ్రోజన్ అంశంపై చర్చలో పాల్గొంటారు. తరువాత సోలార్ ఇంపల్స్, కోకకోలా, వెల్ స్పన్, ఎల్ జి, కార్ల్స్ బర్గ్, సిస్కో, వాల్ మార్ట్ ఇంటర్ నేషనల్, కాగ్నిజెంట్ టెక్నాలజీస్ వంటి సంస్థల సీఈవోలతో, చైర్మన్ లతో రెండో రోజు ముఖ్యమంత్రి సమావేశం అవుతారు. యుఎఈ ఎకానిమీ మినిస్టర్ అబ్దుల్లా బిన్ తో సిఎం సమావేశం అవుతారు.

అనంతరం వరల్డ్ ఎకనమిక్ ఫోరం నిర్వహిస్తున్న ఎనర్జీ ట్రాన్సిషన్ : వేర్ పబ్లిక్ పాలసీ మీట్స్ ప్రైవేట్ గోల్స్ అనే అంశంపై జరిగే చర్చలో పాల్గొంటారు. అనంతరం ది నెక్ట్స్ వేవ్ పైనీరింగ్ ది బ్లూ ఎకానమీ ఆఫ్ టుమోరో అనే చర్చా కార్యక్రమంలో పాల్గొంటారు. రెండో రోజు ఈ భేటీలతో పాటు వివిధ జాతీయ అంతర్జాతీయ మీడియా సంస్థలు నిర్వహించే చర్చా కార్యక్రమాల్లో సిఎం పాల్గొంటారు. బ్లూమ్ బర్గ్ వంటి మీడియా సంస్థలకు ప్రత్యేక ఇంటర్వ్యూలు ఇవ్వడం ద్వారా ఎపి పాలసీల గురించి వివరిస్తారు. మూడవ రోజు కూడా పలు బిజినెస్ టైకూన్ లతో ముఖ్యమంత్రి సమావేశం కానున్నారు.

రోజుకు కనీసం పదికిపైగా భేటీలు, సమావేశాల్లో చంద్రబాబు పాల్గొనబోతున్నారు. నాలుగవ రోజు ఉదయం దావోస్ నుంచి జ్యూరిచ్ కు చేరుకుని అక్కడి నుంచి స్వదేశానికి రానున్నారు. షెడ్యూల్ మీటింగ్స్ తో పాటు... నాలుగు రోజుల సమయంలో పలువురు పారిశ్రామిక దిగ్గజాలతో ప్రత్యేక సమావేశాల్లో ముఖ్యమంత్రి బృందం పాల్గొంటుంది. సిఎం బృందంలో పరిశ్రమల శాఖా మంత్రి టీజీ భరత్, ఐటీ మంత్రి నారా లోకేష్ తో పాటు ఇండస్ట్రీ శాఖ అధికారులు, ఇడిబి అధికారులు ఉన్నారు.

4 రోజుల దావోస్ పర్యటనలో బ్రాండ్ ఎపి ప్రమోషన్‌తో పెద్దఎత్తున పెట్టుబడులకు మార్గం సుగమం చేసేందుకు సిఎం ఆలోచనలు చేస్తున్నారు. దెబ్బతిన్న బ్రాండ్ పునరుద్ధరణతో మళ్లీ రాష్ట్రానికి దేశ, విదేశీ పెట్టుబడులు తెచ్చి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని రాష్ట్రం ప్రభుత్వం గట్టి ప్రయత్నాలు చేస్తోంది. దీనికి ఈ పర్యటన దోహదం చేస్తుందని ప్రభుత్వం భావిస్తోంది.



సత్తెనపల్లి నియోజకవర్గం, నకరికల్లు గ్రామంలో నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి కార్యక్రమం జరిగింది. సత్తెనపల్లి నియోజకవర్గ శాసన సభ్యుడు కన్నా లక్ష్మీనారాయణ ఎన్టీఆర్‌కు ఘన నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ప్రభుత్వం అంటే పాలకులు కాదు, సేవకులు అని చాటి చెప్పిన ఏకైక నాయకుడు అన్న ఎన్టీఆర్ అని కన్నా పేర్కొన్నారు.



## జనసేన పార్టీ కార్యాలయంపై
# డ్రోన్ చక్కర్లు

మంగళగిరి: జనసేన పార్టీ కార్యాలయంపై గుర్తుతెలియని డ్రోన్ ఎగరడం తీవ్ర కలకలం రేపుతోంది. ఈరోజు మధ్యాహ్నం 1:30 నుంచి 1:50 గంటల వరకూ దాదాపు 20 నిమిషాల పాటు డ్రోన్ ఎగిరినట్లు జనసేన నేతలు గుర్తించారు. ఈ విషయాన్ని ఉప ముఖ్యమంత్రి కార్యాలయ సిబ్బందికి పార్టీ నేతలు తెలియజేశారు. దీంతో భద్రతాపరమైన కారణాల దృష్ట్యా, డీజీపీ కార్యాలయానికి డిప్యూటీ సీఎం కార్యాలయ సిబ్బంది సమాచారం అందించారు. గుంటూరు జిల్లా కలెక్టర్, ఎస్పీలకు సైతం విషయాన్ని తెలియజేశారు.

స్వర్గీయ నందమూరి తారకరామారావు 29వ వర్ధంతి సందర్భంగా నందమూరి మోహన్ కృష్ణ కుమార్తె నందమూరి మోహన రూప మెగా బ్లడ్ డొనేషన్ డ్రైవ్‌లో పాల్గొని రక్త దానం చేయడం జరిగింది.



# స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్రలో అందరూ భాగస్వాములు కావాలి

మొదటి పేజీ తరువాయి..

మన చుట్టుపక్కల ఇంకా పూర్తిస్థాయిలో పరిశుభ్రత లేదు. జపాన్ వంటి దేశాల్లో కాగితం ముక్క కూడా రోడ్డుపై వేయరు. మనం మాత్రం ఇంట్లో ఉండే చెత్త ఊడ్చి రోడ్డుపై వేస్తాము. ఇదో అలవాటుగా మారింది. ఒక రాజకీయ నాయకుడిగా నేను పాదయాత్ర సమయంలో ప్రత్యక్షంగా చూశాను. కొన్ని చోట్ల అపరిశుభ్రత తాండవించేది. ఊరి మొదట్లోనే మరుగుదొడ్లు, చెత్తా, చెదారం దర్శనమిచ్చేవి. మరుగుదొడ్లు లేక పల్లెల్లో ఆడవాళ్లు ఇబ్బందులు పడేవారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని సమైక్యాంధ్రలో ఆత్మగౌరవం పేరుతో ప్రతి ఆడబిడ్డకు మరుగుదొడ్లు కట్టించాము. కట్టెల పొయ్యితో వంట చేస్తూ నా తల్లి సహా ఎందరో ఆడబిడ్డలు పడుతున్న కష్టం కళ్లారా చూసి దీపం పథకం ప్రవేశపెట్టాను. దీపం 2 కింద ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాము. 2015, ఫిబ్రవరి 8న ముఖ్యమంత్రుల సమా వేశం నిర్వహించిన ప్రధాని మోదీ దేశాన్ని స్వచ్ఛ భారత దేశంగా తయారుచేయాలని కమిటీ వేశారు. ఆ కమిటీకి నన్ను కన్వీనర్‌గా నియమించారు. ప్రపంచమంతా తిరిగి కొత్త విషయాలు తెలుసుకుని సమగ్ర నివేదిక ఇచ్చాను. దాని ప్రకారం దేశమంతా స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహిస్తు న్నారు. వనరుల సమీకరణ, ప్రజల్లో స్ఫూర్తి నింపడం, సమర్థవంతంగా పనిచేసిన వ్యక్తులను గౌరవించడం వంటి వాటిపై దృష్టిపెట్టి మంచి ఫలితాలు సాధించాము.

### పారిశుద్ధ్య నిర్వహణలో రాజీపడం

కొన్ని తరాలుగా ఆచరించినవే మనకు అలవాటుగా వస్తాయి. ప్రతి ఒక్క వ్యక్తి మంచిగా ఆలోచన చేయాలి. మనసును స్వచ్ఛంగా ఉంచుకోవాలి. శరీరాన్ని శుభ్రంగా ఉంచుకోవాలి. లేకపోతే ఆరోగ్య సమస్యలు వస్తాయి. ఇంటిని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి. మనం పనిచేసే వాతావరణం ఆహ్లాదంగా ఉండేలా చూసుకోవాలి. రాష్ట్రంలో ఉండే ప్రతిఒక్కరూ ఈ అంశాలను పరిగణలోకి



తీసుకోవాలి. కొన్ని నిర్ధిష్ట లక్ష్యాలు పెట్టుకున్నాము. 12 నెలలూ..12 థీమ్ లు తీసుకున్నాము. మీలో చైతన్యం తీసుకొస్తాం. మనం పాటిస్తేనే ఎదుటివారు మన మాట వింటారు. పదిమందికి స్ఫూర్తినిచ్చేలా ఉండాలి

పరిశుభ్రత ఉంటేనే పర్యాటకులు రాష్ట్రానికి వస్తారు. పిల్లల్లు, పెద్దలు పర్యావరణం, పరిశుభ్రతపై అవగాహన పెంచుకోవాలి. నూటికి నూరు శాతం వ్యర్థాలు సేకరిస్తాము. తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి ఆ వ్యర్థాలను 100 శాతం శాస్త్రీయంగా ప్రాసెసింగ్ చేస్తాము.తిరిగి ఉపయోగించగల వ్యర్థాలను రీ సైక్లింగ్ చేస్తాము. ప్రతి ఇంటి దగ్గర చెత్త సేకరించారా, లేదా అనేదానిపై మానిటరింగ్ చేస్తాము. చెత్త నుంచి ఆదాయం వస్తుంది. రాష్ట్రంలో ఉన్న ఐదు కోట్ల మందిముందుకొస్తే మనం అనుకున్న పని విజయవంత మవుతుంది.

### మంచి ఆలోచనలు జీవితాన్నే మార్చేస్తాయి

చెడు ఆలోచనలు రాకుండా మన మైండ్ ని మనమే నియంత్రించుకోవాలి. 2025, అక్టోబర్ 2 నాటికి సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ సమర్థవంతంగా అమలు చేస్తాము. 2014-19 మధ్య స్వచ్ఛాంధ్ర ప్రదేశ్ పేరుతో పెద్దఎత్తున కార్యక్రమాలు నిర్వహించాము. చాలా ఫలితాలు వచ్చాయి. పట్టణ ప్రాంతాల్లో 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త పేరుకుపోయింది. నేను మచిలీపట్నంలో పర్యటించినప్పుడు నాలుగు రోడ్లు కలిసే సెంటర్ లో గుట్టలు గుట్టలుగా చెత్త వేయడాన్ని గమనించాను. దాని వల్ల అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉంది. పీల్చే గాలి, తాగే నీరు కలుషితమయ్యే






ప్రమాదం ఉంది.

అందుకే పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి. అక్టోబర్ 2 నాటికి నూటికి నూరు శాతం ఎక్కడా చెత్త కనపడకూడదని మున్సిపల్ శాఖకు ఆదేశాలిచ్చాను. రోడ్డుపై ఒక్క కాగితం కూడా కనపడకుండా శుభ్రం చేస్తాము. నేను సమైక్యాంధ్ర ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు హైదరాబాద్ లో చెత్తను సేకరించేందుకు సైకిళ్లు ఇచ్చి రెండు మూడు కిలోమీటర్లకు ఒక మనిషిని పెట్టాను. మైదుకూరు, పక్కనున్న పల్లెల్లో 12 కిలోమీటర్లలో రోడ్లు వేస్తాము. మైదుకూరును ఒక మోడల్ గా తీసుకుని నూటికి నూరు శాతం వాటర్ ప్లాంట్లు పెట్టేందుకు చర్యలు తీసుకుంటాము. ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా సురక్షిత నీరు అందిస్తాము. ఇందుకోసం రూ. 90 కోట్ల మంజూరు చేస్తున్నాము.

పేదలకు పట్టణాల్లో 2 సెంట్లు, పల్లెల్లో 3 సెంట్లు మంజూరు చేసి సొంతింటి కల నెరవేరుస్తాం. సూర్య ఘర్ లో భాగంగా ప్రతి ఇంటిపై సోలార్ ప్లాంట్ల ఏర్పాటుతో కరెంటు ఉత్పత్తి చేసుకోవచ్చు. నేను అవకాశాలు కల్పిస్తా.. మీరు సద్వినియోగం చేసుకోవాలి. ఇంటింటికీ ఇంటర్నెట్ ఉండాలి. సెల్ ఫోన్ ఉండాలి.

ఈ నెలాఖరున వాట్సాప్ గవర్నెన్స్ అందుబాటులోకి తెస్తున్నాను. కూటమి ప్రభుత్వ గెలుపుతో ఏపీకి మంచి రోజులు వచ్చాయి. కేంద్ర సహకారంతో ఏపీ అభివృద్ధి బాట పట్టింది. రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేసి యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు.



తెలుగు ప్రజల ఆత్మగౌరవ చిహ్నం, ప్రజా నాయకుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు వర్ధంతి సందర్భంగా వారికి పుష్పమాల సమర్పించి ఘనంగా నివాళులు అర్పించిన నందమూరి తారకరామారావుగారి కుమార్తె,బిజెపి ఆంధ్రప్రదేశ్ అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి

 జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 19, జనవరి 2025 ||






## 22న అనంతపురంలో 'డాకు మహారాజ్'

నందమూరి బాలకృష్ణ కథానాయకుడిగా నటించిన చిత్రం 'డాకు మహారాజ్'. బ్లాక్ బస్టర్ దర్శకుడు బాబీ కొల్లి ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య భారీ బడ్జెట్ తో 'డాకు మహారాజ్'ను నిర్మించారు. ఈ చిత్రంలో బాబీ డియోల్, ప్రగ్యా జైస్వాల్, శ్రద్ధా శ్రీనాథ్, ఊర్వశి రౌతేలా కీలక పాత్రలు పోషించారు. 'డాకు మహారాజ్' చిత్రం సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రపంచ వ్యాప్తంగా భారీస్థాయిలో విడుదలైంది. హైదరాబాద్ లోని ఐటీసీ కోహినూర్ లో విజయోత్సవ సభను నిర్వహించిన చిత్ర బృందం, డాకు మహారాజ్ సినిమాకి ఇంతటి విజయాన్ని అందించిన అభిమానులకు, ప్రేక్షకులను కృతజ్ఞతలు తెలిపింది. నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ, "నేను దైవాన్ని నమ్ముతాను. అలాగే నా తల్లిదండ్రుల ఆశీర్వాదం, కళామతల్లి ఆశీర్వాదం. ఇవన్నీ కలగలిపితే ఒక డాకు మహారాజ్. వరుసగా ఇది నాకు నాలుగో విజయం. కోవిడ్ సమయంలో సాహసించి అఖండ సినిమాను విడుదల చేశాము. ఆ సినిమా అఖండ విజయం సాధించడమే కాకుండా, ప్రేక్షకులు థియేటర్లకు వస్తారనే ధైర్యాన్ని ఇతర సినిమాలకు కలిగించింది. ఆ వీరసింహారెడ్డి, భగవంత్ కేసరి. ప్రతి సినిమాని ఒక ఛాలెంజ్ గా తీసుకొని చేస్తాను. ప్రేక్షకులకు ఎటువంటి సినిమా అందించాలనేది నటీనటులు, దర్శకనిర్మాతలు ఆలోచించుకోవాల్సిన విషయం. 'డాకు మహారాజ్' కథ అనేది నీటి గురించి. నీటి సమస్య గురించి ప్రజలకు అవగాహన కలిగించిన సినిమా డాకు మహారాజ్. ఒక తెలుగు ఇంజనీర్ రాజస్థాన్ వెళ్లి, అక్కడి ప్రజల కోసం డాకుగా మారడం ఈ సినిమాలో చూశారు. మా సినిమాని ఆదరించి, అఖండమైన విజయాన్ని అందించిన తెలుగు ప్రేక్షకులందరికీ నా హృదయపూర్వక కృత్జ్ఞతలు. ప్రతి నటుడు నుంచి అందమైన హావభావాలను రాబట్టుకోగలిగాడు దర్శకుడు బాబీ. నన్ను ఎంతగానో ప్రేమించి, నాలో ఉన్న నట విశ్వరూపాన్ని ఆవిష్కరించేలా చేశాడు. మంచి సన్నివేశాలతో, క్లుప్తంగా, అందంగా సినిమాని రూపొందించాడు. థమన్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అభిమానులు తన ఇంటిపేరు మార్చేశారు. ఎస్.ఎస్.థమన్ కాదు, నందమూరి థమన్ అంటున్నారు. నేనైతే ఇప్పటినుంచి ఎన్.బి.కె. థమన్ అని నామకరణం చేస్తున్నాను. అనంత శ్రీరామ్, కాసర్ల శ్యామ్ అద్భుతమైన సాహిత్యం అందించారు. అఖండ తర్వాత నా కాంబినేషన్ లో ప్రగ్యా జైస్వాల్ నటించిన ఈ సినిమా ఘన విజయాన్ని సాధించడం సంతోషంగా ఉంది. అందం, టాలెంట్ కలగలిపిన నటి శ్రద్ధా శ్రీనాథ్. ఈ సినిమాలో బరువైన పాత్రలో అద్భుతంగా నటించింది. మా నిర్మాత వంశీ నా అభిమాని.

ఈ సినిమాలో కొత్త బాలకృష్ణను ఆవిష్కరించాలని ఆయన కల కన్నారు. అన్ని క్రాఫ్ట్ మీద మంచి గ్రిప్ ఉన్న నిర్మాత వంశీ. అటువంటి నిర్మాత నా అభిమాని కావడం నాకు చాలా గర్వంగా ఉంది. ఎన్నో అద్భుతమైన సినిమా తీశారు. మునుముందు మరిన్ని అద్భుతమైన సినిమాలు తీయాలని ఆశీర్వదిస్తున్నాను. అలాగే వేద అద్భుతంగా తన పాత్రను పోషించింది. మంచి సినిమాకి మంచి రివ్యూలు ఇచ్చి ప్రజల్లోకి తీసుకెళ్లిన పాత్రికేయ మిత్రులకు కృత్జ్ఞతలు" అన్నారు.



## శివుని ఆజ్ఞతో 'కన్నప్ప'

విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా 'కన్నప్ప' చిత్రం భారీ ఎత్తున రూపొందుతోంది. అవా ఎంటర్‌టైన్మెంట్స్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్లపై మంచు మోహన్ బాబు నిర్మిస్తున్న ఈ చిత్రానికి ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఏప్రిల్ 25, 2025న ఈ సినిమా గ్రాండ్ గా విడుదల కానుంది. ఇప్పటికే ఈ చిత్రం నుంచి వచ్చిన ఫస్ట్ లుక్ పోస్టర్లు, టీజర్ అందరినీ ఆకట్టుకున్నాయి. ఇక ఈ మూవీ ప్రమోషన్స్‌ను బెంగళూరులో ప్రారంభించారు. అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో.. విష్ణు మంచు మాట్లాడుతూ.. 'కన్నప్ప ప్రమోషన్స్‌ను కన్నడ నేల నుంచి ప్రారంభించడం ఆనందంగా ఉంది. కన్నడ కంఠీరవ రాజ్ కుమార్ మొదటి సారిగా కన్నప్ప చిత్రాన్ని చేశారు. ఆ తరువాత శివ రాజ్ కుమార్ గారు కూడా చేశారు. తెలుగులో స్వర్గీయ శ్రీ కృష్ణంరాజు బాపు రమణ దర్శకత్వంలో కన్నప్ప చేశారు. మళ్లీ ఇప్పుడు మేం కన్నప్ప కథను చెప్పబోతోన్నాం. ఈ తరానికి కన్నప్ప ఎవరు? ఆయన కథ ఏంటి? ఆయన చేసిన గొప్ప కార్యాలు ఏంటి? అని క్లియర్‌గా చూపించాలనే ఈ కన్నప్ప సినిమాను చేస్తున్నాం. ముఖేష్ కుమార్ సింగ్ బుల్లితెరపై ఓ లెజెండ్. మహాభారతం సీరియల్‌ను అద్భుతంగా తెరకెక్కించారు. ఇండియా నుంచి టీంను న్యూజిలాండ్‌కు తీసుకెళ్లాం. ఇతర దేశాల నుంచి కూడా టెక్నీషియన్లను తీసుకొచ్చాం. శరత్ కుమార్ సెట్‌కి ఆన్ టైంకి వచ్చేవారు. ప్రభు దేవా అన్న అడిగిన వెంటనే మా ప్రాజెక్ట్ కోసం వచ్చారు. అసలు ఈ కథను అనుకున్నప్పుడు రాక్ లైన్ వెంకటేష్ కే ఫోన్ చేసి చెప్పాను. అద్భుతంగా ఉంటుంది చేయ్ అని ధైర్యాన్ని ఇచ్చారు. శివుని ఆజ్ఞతోనే ఈ చిత్రం ప్రారంభమైందని అనిపిస్తుంది అన్నారు.



## 'లైలా' ఇచిపాడ్ టీజర్

మాస్ కా దాస్ విశ్వక్సేన్ అప్ కమింగ్ యూత్‌ఫుల్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'లైలా'. రామ్ నారాయణ్ దర్శకత్వంలో షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి నిర్మించిన ఈ మూవీ ఫిబ్రవరి 14న వాలెంటైన్స్ డే రిలీజ్ కు సిద్ధమవుతోంది. ఈ సినిమా ప్రమోషన్స్ జోరుగా జరుగుతున్నాయి. సోను మోడల్, లైలాగా విశ్వక్‌సేన్ రెండు డిఫరెంట్ లుక్స్ బజ్ క్రియేట్ చేశాయి. మొదటి సింగిల్ కూడా అద్భుతమైన స్పందనను వచ్చింది. మేకర్స్ లైలా ఇచిపాడ్ టీజర్‌ను విడుదల చేశారు. ఈ టీజర్ విశ్వక్సేన్ పాత్ర ద్యుయాలిటీని ఎక్సయిటింగ్ గా ప్రజెంట్ చేస్తోంది. ఇందులో అతను సోను మోడల్, లైలా కనిపించారు, ఇద్దరు డిఫరెంట్ పర్సనాలిటీస్ గా ప్రేక్షకులను నవ్వించి ఆశ్చర్యపరుస్తారు. సోను మోడల్ క్యారెక్టర్ కు సిటీలో ఒక బ్యూటీ పార్లర్ వుంది, ఆ ప్రాంతంలోని మహిళలతో అతను మాట్లాడటం అక్కడ మగవాళ్ళకి నచ్చదు. సోను చరిస్మా అతన్ని మరిన్ని ఇబ్బందుల్లోకి నెట్టివేస్తుందనే సమయంలో విధి ఊహించని మలుపు తీసుకుంటుంది, ఇది అతను లైలాగా మారడానికి దారితీస్తుంది.

### ఉత్కంఠభరితంగా ఐడెంటిటీ థ్రిల్లర్

## త్రిష 'ఐడెంటిటీ'



అఖిల్ బాయ్, అనాస్ ఖాన్ రచన దర్శకత్వంలో రాజు మల్లియాత్, రాయ్ సిజె నిర్మాతలుగా టోవినో థామస్, త్రిష ప్రధాన పాత్రలు పోషిస్తూ వినయ్ రాయ్, మందిర బేడి తదితరులు కీలకపాత్ర పోషిస్తూ ప్రేక్షకుల ముందుకు వచ్చిన చిత్రం ఐడెంటిటీ. మలయాళంలో విడుదలైన ఈ చిత్రం రెండు వారాలలో 50 కోట్లకు పైగా వసూలు చేసి 2025 లో తొలి హిట్ సినిమాగా నిలిచింది. అయితే ఇప్పుడు తెలుగు ప్రేక్షకులకు అత్యంత చెరువుగా మూవీ మాక్స్ శ్రీనివాస్ మామిడాల సమర్పణలో శ్రీ వేదాక్షర మూవీస్ చింతపల్లి రామారావు కలిసి ఈ చిత్రం తెలుగు రాష్ట్రాలలో విడుదల కానుంది. జేక్స్ బెజోయ్ ఈ చిత్రానికి సంగీతాన్ని అందించగా అఖిల్ జార్జ్ సినిమాటోగ్రఫీ చేశారు. ఈ చిత్రానికి చామన్ చక్కో ఎడిటింగ్ చేశారు. ఆద్యంతం అనేక మలుపులు తిరుగుతూ ప్రేక్షకులకు ఉత్కంఠభరితంగా ప్రేక్షకులు కల్లప్పగించి చూసే విధంగా యాక్షన్ థ్రిల్లర్ చిత్రం ఐడెంటిటీ ఈ నెల 24వ తేదిన తెలుగు ప్రేక్షకుల ముందుకు రానుంది.



### "డ్యాన్స్ ఐకాన్ 2 - వైల్డ్ ఫైర్"

## ఏ ఓటీటీలోనో తెలుసా?

డ్యాన్స్ లవర్స్ ను మెస్మరైజ్ చేసిన డ్యాన్స్ ఐకాన్ సీజన్ 1 ఓహా ఓటీటీలో సూపర్ సక్సెస్ అయ్యింది. ఈ షో మీద ఉన్న క్రేజ్ తో ఇప్పుడు డ్యాన్స్ ఐకాన్ 2 వైల్డ్ ఫైర్ ను అనౌన్స్ చేసింది ఆహా ఓటీటీ. డ్యాన్స్ ఐకాన్ 2 వైల్డ్ ఫైర్ ఫిబ్రవరి 14వ తేదీ నుంచి ఆహా ఓటీటీలో ప్రీమియర్‌కు రెడీ అవుతోంది. ఈ షో కు ఓంకార్, హీరోయిన్ ఫరియా అబ్దుల్లా, శేఖర్ మాస్టర్ హెూస్ట్ లు గా వ్యవహరిస్తున్నారు. డ్యాన్స్ ఐకాన్ 2 వైల్డ్ ఫైర్ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా కంటెస్టెంట్స్ పాల్గొంటున్నారు. హిప్ హాప్, క్లాసికల్, కాంటెంపరరీ స్టైల్స్ లో డ్యాన్స్ పర్ ఫార్మెన్స్ ఆకట్టుకోనున్నాయి. డ్యాన్స్ ఐకాన్ 2 వైల్డ్ ఫైర్ గురించి లిఆహా కంటెంట్ హెడ్ వాసుదేవ్ కొప్పినేని మాట్లాడుతూలి - డ్యాన్స్ మీద ఉన్న ప్యాషన్ ను, డ్యాన్స్ చేయడంలో ఉన్న టాలెంట్ ను డ్యాన్స్ ఐకాన్ సెలబ్రేట్ చేసింది. ఇప్పుడు డ్యాన్స్ ఐకాన్ 2 వైల్డ్ ఫైర్‌తో మరింత వైడ్ రేంజ్‌లో ఆడియెన్స్ ను ఎంటర్ టైన్ చేయబోతున్నాం అన్నారు.



## మంచి చిత్రాలను ఆదరిస్తే మరిన్నిచిత్రాలు వస్తాయి: ముత్యాల సుబ్బయ్య

ముత్యాల మూవీ మేకర్స్ పతాకంపై ప్రముఖ దర్శకుడు ముత్యాల సుబ్బయ్య సమర్పణలో ఆయన తనయుడు ముత్యాల అనంత కిషోర్ తొలిసారి నిర్మాతగా మారి, నిర్మించిన చిత్రమిది. ఇటీవలనే సెన్సార్ కార్యక్రమాలు సైతం పూర్తి చేసుకున్న ఈ చిత్రాన్ని ఈ నెల 24న థియేటర్లలో విడుదల చేస్తున్నామని హైదరాబాద్ లోని ఫిలిం ఛాంబర్ లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో నిర్మాత ముత్యాల అనంత కిషోర్ తెలియజేశారు. చిత్ర సమర్పకులు ముత్యాల సుబ్బయ్య మాట్లాడుతూ, "దర్శకుడిగా 50 చిత్రాలు తీశాను. అయితే సొంత చిత్ర నిర్మాణం మునుపు ఎన్నడూ చేయలేదు. మా పెద్ద అబ్బాయి అనంత కిషోర్ నిర్మాతగా ఓ మంచి చిత్రం తీయాలన్న అభిరుచి మేరకు ఈ సినిమాను సొంతగా నిర్మించాం. తల్లికి ఎన్ని నిర్వచనాలు ఇచ్చినా సరిపోవు.

అలాంటి తల్లి సబ్జెక్టును తీసుకుని, పాత్రలకు తగ్గ నటీనటులనే ఎంచుకుని ఈ సినిమాను తీశాం. చూస్తున్న ప్రేక్షకులు కథలో, పాత్రలలో పూర్తిగా నిమగ్నమయ్యేవిధంగా సినిమా వచ్చింది. ఇలాంటి మంచి చిత్రాలను ఆదరిస్తే మరిన్ని మంచి చిత్రాలు వస్తాయి" అని అన్నారు.

## రాజా సాబ్", "హరి హర వీరమల్లు" షూటింగ్స్‌తో బిజీగా ఉన్న నిధి

యంగ్ టాలెంటెడ్ హీరోయిన్ నిధి అగర్వాల్ ప్రస్తుతం టాలీవుడ్ లో రెండు భారీ చిత్రాల్లో నటిస్తూ మోస్ట్ హ్యాపెనింగ్ హీరోయిన్ గా మారింది. ఆమె రెబెల్ స్టార్ ప్రభాస్ తో రాజా సాబ్, పవర్ స్టార్ పవన్ కల్యాణ్ సరసన హరి హర వీరమల్లు చిత్రాల్లో నటిస్తోంది. ఈ రెండు సినిమాల షూటింగ్ లతో బిజీగా ఉంది నిధి. హరి హర వీరమల్లు చిత్రీకరణ విజయవాడలో జరుగుతోంది. ఉదయం 6 గంటల నుంచే షూటింగ్ ప్రారంభమవుతోంది. ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు హరి హర వీరమల్లు షూటింగ్ లో పాల్గొంటున్న నిధి అగర్వాల్ విజయవాడ నుంచి హైదరాబాద్ కు తిరిగి వచ్చి ఇక్కడ సాయంత్రం రాజా సాబ్ చిత్రీకరణలో జాయిన్ అవుతోంది. ఇలా ఒక రోజులో ఈ రెండు సినిమాల షూటింగ్స్ చేస్తూ తీరిక లేకుండా ఉంది నిధి అగర్వాల్. హరి హర వీరమల్లు సినిమా ఒప్పందంలో భాగంగా తనకు ఈ మధ్యలో వచ్చిన మూవీస్ కు సైన్ చేయలేక వదిలేస్తోంది నిధి అగర్వాల్. అయితే హరి హర వీరమల్లు సినిమా తనకు కోల్పోయిన మూవీస్ కంటే ఎక్కువగా గుర్తింపు, విజయాన్ని తీసుకొస్తుందని ఆమె నమ్ముతోంది. నిధి అగర్వాల్ మరికొన్ని ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్స్‌కు డిస్కషన్స్ జరుపుతోంది.



Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144